


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 209, పేజీలు : 10+4 వెల : 8.00


నడ్డాతో నితిన్, మిథాలీ, కొత్తపల్లి గీత భేటీ 2లో

180 కి.మీ వేగంతో 'వందేభారత్' ట్రయల్‌రన్ 5లో



శనివారం న్యూఢిల్లీలో సుప్రీం కోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్‌తో పదవీ ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## 'సుప్రీం' చీఫ్ జస్టిస్‌గా లలిత్ ప్రమాణం



### 49వ సిజెఐగా నియామకం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** జస్టిస్ ఉమేష్ ఉదయ్ లలిత్ శనివారం 49వ భారతప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేసారు. రాష్ట్రపతిభవన్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనచేత ప్రమాణం చేయించారు. జస్టిస్ లలిత్‌ను తన తదుపరి న్యాయమూర్తిగా ఇప్పటి వరకూ పనిచేసిన చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ ≫2





శనివారం హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా. అసంఖ్యాకంగా హాజరైన అభిమానులు, కార్యకర్తలు

## అవినీతి పాలన ఇక చెల్లు

- తెలంగాణలో ఎగిరేది కాషాయ జెండానే..
- కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంగా మారిన కాళేశ్వరం
- గాలిలో కలిసిన కెసిఆర్ హామీలు
- కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్నారు..
- సామాజిక తెలంగాణ సాధిస్తాం
- హనుమకొండ భారీ బహిరంగసభలో జెపి నడ్డా
- సంజయ్ మూడోవిడత ప్రజా సంగ్రామ యాత్ర పూర్తి

**హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించి ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా తెలంగాణ ప్రజలపై నిజాం నిరంకుశ రాక్షస పాలనను కొనసాగిస్తూ అవినీతికి పాల్పడుతున్న కేసిఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమని బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ పాదయాత్ర ముగింపు సందర్భంగా శనివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసినభారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా జెపి నడ్డా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలను తెలుసుకొనుటకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మూడో విడత ప్రజాసంగ్రామ యాత్ర చేపడితే పాదయాత్రకు వస్తున్న బండిసంజయ్‌కు ప్రజలనుండి వస్తున్న స్పందనను ఓర్చుకోలేని సిఎం కెసిఆర్ కల్వకుంట్ల కుటుంబం ≫2

## కాంగ్రెస్‌కు ఎంఎ ఖాన్ రాజీనామా

**హైదరాబాద్, ఆగస్టు 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు, హైదరాబాద్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన మహ్మద్ అలీ ఖాన్(ఎంఎ ఖాన్) పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా లేఖను సోనియాగాంధీకి పంపించారు. హైదరాబాద్ రాజకీయాల్లో కాంగ్రెస్ పేరు చెబితే ఎంఎ ఖాన్ ప్రస్తావన లేకుండా ముగియని పరిస్థితి. ముస్లిం మైనార్టీల్లో పార్టీ తరుపు క్రియాశీలకంగా పనిచేసిన నేతలో ఖాన్ ఒకరు. ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పార్టీకి మంచి పట్టు సాధించడంతో పాటు నాలుగు దశాబ్దాలుగా పార్టీలోనే కొనసాగారు. పార్టీ కార్యకర్తలతో పూర్తి సంబంధాలు తెంచేసుకున్న కాంగ్రెస్ ప్రజలకు ≫2

# కేంద్రాన్ని గాడిన పెట్టాలి



శనివారం ప్రగతిభవన్‌లో వివిధరాష్ట్రాల రైతు సంఘ నేతల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

### దేశ ప్రజల సంక్షేమం కోరుకునే శక్తులన్నీ ఏకం కావాలి

### 70వేల టిఎంసీల నీటి వనరులున్నా, ఎందుకు నీటి కొరత?

### 2లక్షల మెగావాట్ల విద్యుత్‌ను వినియోగించలేకపోతున్నాం

### జాతీయ రైతు ఐక్యవేదిక ఏర్పాటుకు తీర్మానం

### 26 రాష్ట్రాల రైతు సంఘాల నాయకులతో సిఎం కెసిఆర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు27:** 'మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వ పాలన ఇంకా గాడిలోపడకుండా, ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేరకుండా పోవడానికి గల కారణాలను మనం అన్వేషించాలి' అని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆకాంక్షించారు. స్వాతంత్ర్య పోరాటం ముగిసిన దశాబ్దాల తర్వాత కూడా దేశంలో అనేక వర్గాలు తమ ఆకాంక్షలను, హక్కులను నెరవేర్చుకునేందుకు ఇంకా పోరాటాలకు సిద్ధపడుతుండటం ఎందుకో మనందరం ఆలోచించాల్సి ఉంది. ముఖ్యంగా దేశంలోని రైతు సమస్యలకు ఇంకా ఎందుకు పరిష్కారం దొరకడం లేదో, ఈ దేశ పాలకులకు ఎందుకు వైఫల్యం చెందుతున్నారో మనందరం చర్చించుకోవాల్సిన సందర్భం ఇది' అని సిఎం కెసిఆర్ అన్నారు.

దేశ సౌభాగ్యాన్ని గుణాత్మకంగా అభివృద్ధి పరిచే వ్యవసాయ సంక్షేమం దిశగా సాగే సుపరిపాలన కోసం అడుగులు వేయాల్సి ఉందని రైతు సంఘాల నేతలకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న వ్యవసాయం, సాగు నీరు, విద్యుత్ రంగాల అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు పలు రంగాల్లో ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు దేశంలోని 26 రాష్ట్రాల నుంచి వచ్చిన రైతు సంఘాల నాయకుల అధ్యయన కార్యక్రమం రెండో రోజు కూడా కొనసాగింది. ఇందులో భాగంగా శనివారం ఉదయం ప్రగతి భవన్‌కు చేరుకున్న రైతు సంఘాల నేతలకు అల్పాహారం ఏర్పాట్లు చేశారు.

అనంతరం వారంతావ్యవసాయం, సాగునీటి రంగం తదితర తెలంగాణ ప్రగతిపై రూపొందించిన డాక్యుమెంటరీని తిలకించారు. ఈ సందర్భంగా అన్ని రంగాల్లో తెలంగాణ ప్రగతిని చూస్తున్న వారంతా చప్పట్లతో హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. తమ క్షేత్ర స్థాయి పరిశీలనకు, డాక్యుమెంటరీలోని దృశ్యాలు, వివరణలు అద్దంపడుతున్నాయని రైతు సంఘాల నాయకులు తెలిపారు. తమ రాష్ట్రాల్లో కూడా ఇలాంటి రైతు సంక్షేమ పథకాలు ఉంటే తాముకూడా ఎంతో అభివృద్ధి చెందేవార ≫7

## మహిళా సంక్షేమంలో 181 ఉద్యోగాలకు నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు27:** రాష్ట్రంలో కొలువుల జాతర కొనసాగుతోంది. ఇప్పటికే గ్రూప్-1, ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలతో పాటు పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల కాగా, తాజాగా మరో నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖలో 181 గ్రేడ్-1 ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్(సూపర్‌వైజర్) పోస్టుల భర్తీ టిఎస్‌పిఎస్‌సీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఈ పోస్టులకు హోమ్ సైన్స్ లేదా సోషల్ వర్క్ లేదా సోషియాలజిలో డిగ్రీ లేదా బిఎస్‌సి హానర్స్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషియన్ లేదా బయోకెమిస్ట్రీ, బిఎస్‌సి అప్లయిడ్ న్యూట్రీషియన్, బోటనీ/జువాలజీ అండ్ కెమిస్ట్రీ తదితర కోర్సులు చదివిన మహిళా అభ్యర్థులు అర్హులు, అభ్యర్థులు 18 నుంచి 44 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి.

ఎస్‌సి, ఎస్టీలకు ఐదేళ్లు, వికలాంగులకు 10 ఏళ్లు, ఎన్‌సిసి, ఎక్స్ సర్వీస్‌మెన్ కేటగిరికి 3 ఏళ్లు, ప్రభుత్వ ఉద్యోగులకు వారి సర్వీసును బట్టి 5 ఏళ్ల వరకు వయోపరిమితి సడలింపు ఉంటుంది. అర్హులైన మహిళా అభ్యర్థులు సెప్టెంబర్ 8 నుంచి 29వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు టిఎస్‌పిఎస్‌సి వెబ్ సైట్ చూడాలని కమిషన్ తెలిపింది.






ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో 'వినాయక వ్రతకల్పం' అందుకోండి

- సర్క్యులేషన్ మేనేజర్


## కరోనా సమాచారం



| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 60.52 కోట్లు |
| మరణాలు-64.86 లక్షలు |
| దేశంలో |
| తాజా కేసులు - 9520 |
| మరణాలు - 36 |
| తెలంగాణలో |
| తాజా కేసులు- 255 |
| మృతులు -0 |

## నేడు రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుల్ అర్హత పరీక్ష

### 16 వేలు పైగా పోస్టులు

### 6.61 లక్షలు పైగా అభ్యర్థులు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మూడవసారి జరుగుతున్న పోలీసు సెలక్షన్లలో భాగంగా కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన అర్హత పరీక్ష ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా జరగనుంది. 16 వేల పైచిలుకు కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించిన అర్హత పరీక్ష కోసం ఆరు లక్షల 61 వేల 196 మంది పోటీపడుతున్నారు. ఇంతమంది అభ్యర్థుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1601 పరీక్షా కేంద్రాలను పోలీసు శాఖ ఏర్పాటు చేసింది. ఇందులో మెజారిటీ కేంద్రాలు జంట నగరాలు, శివార్లలోనే వుండడం గమనార్హం. ఇంతకు ముందే ఎస్ఐ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించిన అర్హత పరీక్షపూర్తవగా ఇప్పుడు కానిస్టేబుల్ పోస్టుల అర్హత పరీక్ష జరగనుంది. కాగా ఈ అర్హత పరీక్ష ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు జరగనుంది. ఈ పరీక్ష కోసం ఉదయం తొమ్మిది గంటలకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించనున్నారు. పది గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ≫2

## జార్ఖండ్‌లో ముదిరిన సంక్షోభం



### ఎమ్మెల్యేలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న సిఎం సోరెన్

### బిజెపియేతర రాష్ట్రాల్లో బస ఏర్పాట్లకు కసరత్తు

**రాంచీ, ఆగస్టు 27:** ఝార్ఖండ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఊగిసలాటలోఉంది. కుప్పకూలిపోకుండా తదుపరి ప్రభుత్వం ఏర్పాటుకోసం రిసార్టు రాజకీయాలు ఊపందుకున్నాయి. సిఎం శాసన సభ్యత్వంపై అనర్హత వేటుకు గవర్నర్ నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వం కూలకుండా ఉండేందుకు సోరెన్ వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యర్థుల బేరసారాల నుంచి ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు వారిని ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. ఎమ్మెల్యేలంతా బ్యాగులు సర్దుకుని సోరెన్ నివాసం చేరుకున్నారు. సంకీర్ణ ఎమ్మెల్యేలు మూడు బస్సుల్లో సోరెన్ ఇంటినుంచి బయల్దేరారు. వీరిని కుంతీ జిల్లాలోని రిసార్టుకు తరలిస్తున్నట్లు సమాచారం. అక్కడి నుంచి చత్తీస్‌గఢ్ లేదా బెంగాల్‌కు ఎమ్మెల్యేలను పంపించే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. 81 మంది సభ్యులున్న ఝార్ఖండ్ అసెంబ్లీలో సోరెన్ సర్కారుకు 49 మంది సంఖ్యాబలం ఉంది. సంకీర్ణ ప్రభుత్వంలో 30మంది ఎమ్మెల్యేలతో ఝార్ఖండ్ ముక్తి మోర్చా అతిపెద్ద పార్టీగా ఉండగా కాంగ్రెస్‌కు 18 మంది, ఆర్జేడికీ ఒక ఎమ్మెల్యే ఉన్నారు. బిజెపికి 26 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒకవేళ సోరెన్‌పై అనర్హత వేటు పడితే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. అయితే మధ్యంతర ఎన్నికలు పెట్టాలని బిజెపి నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలోనే సంకీర్ణ ప్రభుత్వం ఎమ్మెల్యేలను కాపాడుకునే పనిలో పడింది. సిఎంగా ఉంటూ గనుల లీజును సోరెన్ తనకు తానే కేటాయించుకోవడం, తన సన్నిహితులు, తన భార్యపేరిట గనుల లీజును కేటాయించిన విధానం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఇది ప్రజాప్రాతినిథ్య చట్టంలోని సెక్షన్ 9ఎకు విరుద్ధమంటూ ప్రతిపక్ష బిజెపి రాజ్‌భవన్‌కు ఫిర్యాదు చేసింది. దీనిపై గవర్నర్ రమేష్‌బైస్ ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని కోరారు. ఇసి కూడా తన అభిప్రాయాన్ని గవర్నర్‌కు పంపింది. దీనిపై గవర్నర్ శనివారం నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రస్తుతం వైద్యపరీక్షలనిమిత్తం ఎయిమ్స్‌లో ఉన్న బైస్ రాగానే పరిశీలనచేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎన్నికల సంఘం అభిప్రాయం సిఫారసులు కూడా రాజ్‌భవన్‌కు చేరడంతో ఇకసోరెన్ రాజీనామా అయినా చేయాలని లేదా అనర్హత వేటు ఎదుర్కొనాలని చెపుతున్నారు.

## బిజెపి పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం

-సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క 7లో



## రాజీనామాల నడుమ నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** పార్టీకి రాజీనామాచేసి భవిష్యత్తును నిర్దేశించుకుంటున్న నాయకుల సంఖ్య కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకూ పెరుగుతోంది. 50సంవత్సరాలపాటు పార్టీలో కొనసాగిన జమ్ముకాశ్మీర్ సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి గులామ్‌నబీ ఆజాద్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు అన్ని పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఓపక్క రాజీనామాల పర్వం కొనసాగుతున్నా అసమ్మతిగ్రూపు జి23 డిమాండ్‌చేసిన విధంగానే పార్టీ అధినేత్రిసోనియా గాంధీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిర్ణీత తేదీల్లోనే పార్టీ తదుపరి అధ్యక్షుడి నియామకం జరుగుతుందని ఎన్నికద్వారానే జరుగుతుందని సోనియా ప్రకటించారు. ఎన్నికల షెడ్యూలుకు ఆమోదం తెలపడంతోపాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు సోనియా, రాహుల్‌గాంధీలపై తమ పూర్తి విశ్వాసం ≫2


శనివారం బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాను కలుసుకున్న మహిళల మాజీ క్రికెట్ కెప్టెన్ మిథాలీరాజ్


శనివారం హైదరాబాద్‌లో నడ్డాతో భేటీ అయిన నటుడు నితిన్. చిత్రంలో లక్ష్మణ్ ఉన్నారు

# నడ్డాతో మిథాలి, నితిన్ భేటీ

## కొత్తపల్లి గీతకూడా నడ్డాతో భేటీ: ఎంపి లక్ష్మణ్

ప్రభతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు27: బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో టాలీవుడ్ యువ హీరో నితిన్ సమావేశమయ్యారు. శనివారంనాడు వరంగల్‌లో బిజెపి బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం హైదరాబాద్‌కు వచ్చిన జేపీ నడ్డా.... శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో బస చేయగా, బిజెపి ఆహ్వానంమేరకు హోటల్‌కువెళ్లిన నితిన్ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో సమావేశమ య్యారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో నడ్డా, నితిన్‌తో పాటు బిజెపి ఎంపీ లక్ష్మణ్,మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పాల్గొన్నారు. నడ్డాతో భేటీ ముగించుకుని నితిన్ వెళ్లిపోయిన తర్వాత లక్ష్మణ్ మీడియాతో మాట్లా డారు. నితిన్ కంటే ముందు ఇదే రోజు మధ్యాహ్నం నోవాటెల్ హోటల్‌లోనే జేపీ నడ్డాతో మాజీ క్రికెటర్ మిథాలీరాజ్ భేటీ అయ్యారు. ఆమె కూడా బిజెపి తరఫున ప్రచారం చేయడానికి సానుకూలత వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. ఈ దిశగా బిజెపి నడ్డా చేసిన ప్రతిపాదనను వారిద్దరూ అంగీకరించారన్నారు. ప్రధానిమోదీ కోసం అవసర మైతే బిజెపి తరఫున పని చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదనివారు చెప్పినట్లు తెలి పారు. అమిత్,జూనియర్ ఎన్టీఆర్ సమావేశంలో కూడా రాజకీయాలు చర్చకు వచ్చాయన్నారు. త్వరలో నితిన్,మిథాలీరాజ్ ఇరువురు కూడా ప్రధాని నరేంద్రమోదీని కలువనున్నట్లు చెప్పారు. కాగా, మోదీ సూచన మేరకే మొదట బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసినట్లు నితిన్,మిథాలీరాజ్ తెలిపారు. మోదీ పాలనపై ముగ్ధులయ్యామని వారు పేర్కొన్నారు. 2014 ఎన్నికల్లో వైఎస్సార్ తరఫున అరకు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచిన కొత్తపల్లి గీత శనివారం హైదరాబాద్‌లో ప్రత్యక్షమయ్యారు. నోవాటెల్ హోటల్‌కు వచ్చిన గీత తెలంగాణ పర్యటనకు వచ్చిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. భర్తతో కలిసి వచ్చినఆమెను ఎంపీ లక్ష్మణ్ స్వయంగా జేపీ నడ్డా వద్దకుతీసుకెళ్లారు. గ్రూప్-1 పోస్టుకు రాజీనామా చేసి మరీ రాజకీయాల్లోకి వచ్చిన గీత తొలిసారి ఎంపీగా గెలిచిన కొన్నాళ్లకే పార్టీ ఫిరాయించిన సంగతి తెలిసిందే.

## రాజీనామా

>> దూరంగా జరిగిపోయిందని సోనియాగాంధీకి పంపిన లేఖలో పేర్కొన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం సీనియర్లు ఇస్తున్న సలహాలను పార్టీ కీలక నేతలు అపహాస్యం చేస్తున్నారన్నారు. పార్టీ అధిష్ఠానం చుట్టూ చేరిన ఓ కోటరీ కీలక నేతలందరిని పార్టీకి దూరం చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తనకు మరో ప్రత్యామ్నాయం కనిపించడం లేదని ఖాన్ పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ వెంకటనారాయణతో నడ్డా భేటీ

ప్రభతవార్త ప్రతినిధి, హనుమకొండ: తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణను బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా శనివారం స్వయంగా కలిసి మాట్లాడడం చర్చనీయాంశమైంది. జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు భద్రకాళి అమ్మవారికి మొక్కులు సమర్పించిన అనంతరం వెంకటనారాయణ నివాసానికి చేరుకొని ప్రస్తుత తెలంగాణలో కొనసాగుతున్న కేసీఆర్ పాలనపై ఉద్యమ నేతతో చర్చించారు. ప్రజల ఆకాంక్షలు విద్యార్థి, ఉద్యమ నేతల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు ఫలించే విధంగా ప్రస్తుతం పరిపాలన కొనసాగడం లేదనే అభిప్రాయాన్ని ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటనారాయణ నడ్డా దృష్టికి తీసుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోరుకున్న ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం ఆ రీతిలో పాలన అందించలేక పోయిందని అన్నారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ.. తెలంగాణలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని ఉద్యమాన్ని ఉధృతంగాగించిన మేధావులను, కవులు కళాకారులను కేసీఆర్ విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ఉద్యమనేతలను, తెలంగాణ ప్రజలకు న్యాయం చేస్తామని తెలంగాణ ఉద్యమ మేధావులు విద్యార్థులకు బిజెపి అండగా నిలవాలని నడ్డా కోరారు. పలు విషయాలపై ప్రొఫెసర్ వెంకటనారాయణతో తెలంగాణ ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు.

# అవినీతి పాలన ఇక చెల్లు

>> బండి పాదయాత్రకు పోలీసులను ఉపయోగించి అడుగడుగున అడ్డంకులను సృష్టించారని జెపి నడ్డా మండిపడ్డారు. ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు, నిరుద్యోగులకు, రైతులకు, బడుగు బలహీన వర్గాలకు, గిరిజనులకు ఇచ్చిన హామీలను కేసీఆర్ విస్మరించారని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షలకోట్ల రూపాయలను దోచుకొని మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని కేసీఆర్ పాలనపై జెపి నడ్డా నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి మంజూరు చేసిన నిధులను తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం తమ నిధులుగా అబద్ధపుప్రచారాలు చేస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతూ తెలంగాణ రాష్ట్రానికి మోదీ ప్రభుత్వం ఏమి చేయలేదని మోసపూరిత మాటలతో తెలంగాణ ప్రజలను కేసీఆర్ మభ్య పెడుతున్నారని జెపి నడ్డా ధ్వజమెత్తారు. రైతులకు రుణమాఫీ ఏమైందని మూడు ఎకరాల భూమి హామీ ఏమైందని డబుల్ బెడ్ రూం ఇండ్లు అందరికి కట్టించారా అని పోడు రైతులకు ఆదివాసి గిరిజన రైతులకు పట్టాలు ఇచ్చారా అని ఇంటికో ఉద్యోగం ఇచ్చారా అని జెపి నడ్డా ప్రశ్నించారు. కేంద్రం నిధులు ఇస్తుంటే కాంట్రాక్టర్లకమీషన్ల పేరుతో కల్వకుంట్ల కుటుంబం జేబులు నింపుకుం టున్నారని కాళేశ్వరం ప్రాజెక్టుకాస్తా కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని అవినీతి కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు త్వరలోనే చరమ గీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజ ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తామని తెలంగాణ కోసం అమరులైన విద్యార్థి నేతల ఆశయాలకు అనుగుణంగా సామాజిక తెలంగాణ ధ్యేయంగా ప్రజలకు సుస్థిరమైన పరిపాలన ఇస్తామని జెపి నడ్డా అన్నారు.

**ఓరుగల్లు నగరానికి కేసీఆర్ ఏం చేశారో చెప్పాలి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

సభలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి, అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమానంగా ప్రధానమంత్రి మోదీ నిధుల కేటాయించడంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేంద్రం ఇస్తే అట్టి నిధులను దారి మళ్లిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి మోడి కేటాయించిన నిధులపై చర్చకు మేసిద్ధం మీరు సిద్ధమా అని సీఎం కేసీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాలు విసిరారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి యాదాద్రి నుండి వరంగల్‌కు వరంగల్ చుట్టు పక్కల రహదారులకు వరంగల్ ఉమ్మడి జిల్లాలు కలిపి జాతీయ రహదారులకు కేంద్రం 20వేల కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేసిందని కిషన్‌రెడ్డి వివరించారు. చారిత్రాత్మకమైన ఓరుగల్లు స్మార్ట్ సిటీగా ప్రకటించి నగరాభివృద్ధికి 196 కోట్ల రూపాయలు కేంద్రం కేటాయిస్తే అవి ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎరువులపై కేంద్రం సబ్సిడీ ఇవ్వడం నిజం కాదా రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటిని మంజూరి చేయడానికి కేంద్రం సిద్దంగాఉందని దాని స్థల సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫల మైందని, కాకతీయుల చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధికి టూరిజం అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించడే కాకుండా రామప్ప కట్టడాలను యునెస్కో గుర్తించడం కేంద్ర ప్రభుత్వం కృషి అన్నారు. హన్మకొండ నగరంలోని చారిత్రాత్మకమైన వెయ్యి స్థంబాల ఆలయ ప్రాంగణంలోని మండపం శిథిలం అయితే రాష్ట్రంలో పరిపాలించిన గత ప్రభుత్వాలు కాని నేడు ఎనిమిదేండ్లుగా పరిపాలిస్తున్న టిఆర్‌ఎస్ ప్రభుత్వం కాని పట్టించుకోలేదని మండప నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టిందని డిసెంబర్ లోపల మండపాన్ని పూర్తి చేసి ఓరుగల్లు ప్రజలకు కానుకగా ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. బిజెపి పార్టీ మత విద్వేశాలను రెచ్చగొడుతుందని కేసీఆర్ కుటుంబం టిఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలు అబద్ధపు ప్రచారాలు చేస్తూ తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని హిందు సమాజాన్ని కించపరిచే విధంగా ఎంఐఎంతో కేసీఆర్ దోస్తు చేస్తూ హైదరాబాద్ నగరంలో మత కలహాల కొట్లాటలకు కేసీఆర్ ప్రభుత్వం ఆజ్యం పోస్తుందని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. చారిత్రాత్మకమైన ఉద్యమాల ఖిల్లా పోరాటాల గడ్డ అయిన ఓరుగల్లు వేదిక నుండి పోరాటాల గడ్డ అయిన ఈ ఓరుగల్లు సభా వేదిక నుండి కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇస్తున్న నిధులపై చర్చకు మీ సిద్ధం మీ సిద్ధమా అని కేసీఆర్ ప్రభుత్వానికి సవాలు విసిరారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన తెలంగాణలో బిజెపి పార్టీ ఎదుగుదలను అడ్డుకోలేరని కేసీఆర్ కుటుంబం చేస్తున్న అవినీతి స్కాములను పక్కదారి పట్టించడానికే సీఎం కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు తెలంగాణ ప్రజలు తప్పక కొట్టాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

**లిక్కర్ స్కామ్‌లో భాగస్వామ్యం ఉందో లేదో చెప్పు**

తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ అవినీతిపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబ లిక్కర్ స్కామ్‌లో నీ కూతురు కవిత భాగస్వామ్యం ఉందో లేదో దమ్ముంటే చెప్పాలని, ఈడీ దాడులు చేసే ప్రతి కంపెనీలో నీ కుటుంబ హస్తం ఉందా లేదా అని కేసీఆర్‌కు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా మొదటగా వరంగల్ భద్రకాళి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాతో కలిసి భద్రకాళి అమ్మవారికి మూడో విడత యాత్రను బహిరంగ సభలో పాల్గొన్న బండి సంజయ్ ఆశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 21 రోజులుగా చేపట్టిన మూడో విడత ప్రజాసంగ్రామ పాదయాత్ర సజావుగా సాగిందని కాని ఐదేవలనే సీఎం కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవితపై ఈ లిక్కర్ స్కాం ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టించి తన కుటుంబ అవినీతి నుండి తమ కుటుంబాన్ని రక్షించుకోవడానికి తాను చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవాలనే అడ్డ ంకులు సృష్టించారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంగా చేస్తున్న పాదయాత్రను ధర్మయుద్ధంగా భావించే పాదయాత్రకు కోర్టు అనుమతి తీసుకోవాలా ఇదేనా ప్రజాస్వామ్యం అని బిజెపి కార్యకర్తలపై పోలీసులను ఉసిగొలిపి లాఠీ చార్జి చేయించడం బిజెపి శ్రేణులను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా చేసుకొని సీఎం కేసీఆర్ పోలీసు వ్యవస్థను తమ జేబు సంస్థగా వాడుకుంటున్నారని తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో రాబోయే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణపై కాషాయపు జెండా రెపరెపలాడుతుందని కేసీఆర్ కుటుంబం అవినీతి స్కాంలో జైలుకు వెళ్లడం కాయమని అనేక కుంభకోణాల కేసులు సిద్ధంగా ఉన్నాయని జైలు కూడా సిద్ధంగా ఉంది కాచుకో కేసీఆర్ అని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కరీంనగర్, సిద్దిపేట, బలింసా,నల్గొండ జిల్లాల్లో బిజెపి కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ అక్రమ కేసులతో నిర్బంధిస్తూ మైనర్‌లని చూడకుండా పీడీ యాక్టు సైతం అక్రమ కేసులు బనాయిస్తున్నారని అక్రమ కేసులకు బయపడేదే లేదని మీరు ఎన్ని నిర్బంధాలు పెట్టిన అంతకు రెట్టింపుగా బిజెపి శ్రేణులు సైనికుల్లా పనిచేసి ప్రధానమంత్రి మోడి అమీద్‌షా, జాతీయ అధ్యక్షులు నడ్డా నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించడానికి కాషాయపు దండు సిద్ధంగా ఉందని నిజాం నిరంకుశ పరిపాలనను గద్దె దించిన తెలంగాణ పౌరుషం ఉన్న ఉద్యమాల గడ్డ కాకతీయుల గడ్డ నుండి ప్రతి బిజెపి కార్యకర్త కేసీఆర్ అవినీతి పాలనను అంతమొదించడానికి కంకణ బద్దులు కావాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి కార్యకర్తలకు కేసిఆర్ తాటాకు చప్పుళ్లకు పోలీసు నిర్బంధాలకు లాఠీచార్జీలకు జైళ్లకు భయపడరని ఇందుకు నిదర్శనమే నేడు ఓరుగల్లు సభకు ఉవ్వెత్తును కదిలివచ్చిన జన సంద్రమే నిదర్శనమని బండి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర బిజెపి ఇన్‌చార్జి సునిల్ బన్సాలా, రాష్ట్ర బిజెపి నేతలు విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, గరికపాటి మోహన్‌రావు, జాతీయ నాయకులు మురళీధర్ రావు, ఎమ్మెల్యేలు రఘునందన్‌రావు, కోమటిరెడ్డి రాజుగోపాల్‌రెడ్డి, బాబుమోహన్, సినీనటి జీవిత, ఏనుగు రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గుండేటి శ్రీధర్, రాష్ట్ర బిజెపి నేతలు కళాకారులు, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:27/08/22

| DAY - SINGAM SERIES Dr No:149 | DAY - KUIL SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.100000/- 636478 | 1st Prize Rs.100000/- 245791 |
| 2nd Prize Rs.7000/- 93448 | 2nd Prize Rs.7000/- 07088 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01654 02026 11481 13995 21100 | 10854 22384 28382 38636 42820 |
| 26570 54371 70829 76215 90287 | 54308 54711 90354 91462 94918 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0226 2314 2410 2482 3517 5953 7889 | 1459 1599 2262 2525 3158 5012 7912 |
| 8296 8346 9020 | 8351 8576 9239 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1753 2948 4631 5478 7553 7663 7682 | 0425 2876 4343 4934 5718 5763 7291 |
| 8443 8843 8948 | 7331 8621 8926 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1787 3255 4821 6158 7106 8738 | 0142 1759 3300 4632 5784 7241 8746 |
| 0047 1863 3544 4830 6255 7117 8768 | 0184 1851 3340 4653 6003 7272 8915 |
| 0158 2247 3597 4874 6299 7185 9112 | 0185 1876 3342 4684 6167 7277 9100 |
| 0316 2274 3827 4969 6309 7413 9330 | 0233 1916 3432 4703 6268 7394 9211 |
| 0536 2447 3841 4974 6357 7439 9544 | 0235 1943 3475 4942 6310 7561 9221 |
| 0637 2496 3869 5131 6539 7547 9552 | 0406 2123 3476 4969 6366 7698 9362 |
| 0884 2599 4024 5133 6575 7662 9576 | 0471 2125 3600 4991 6414 7777 9423 |
| 0966 2604 4061 5227 6676 7923 9733 | 0766 2226 3734 5024 6422 7810 9424 |
| 1254 2632 4316 5558 6781 8040 9893 | 0841 2379 4003 5109 6453 7910 9598 |
| 1319 2749 4345 5591 6833 8249 9944 | 0872 2453 4014 5224 6706 8286 9885 |
| 1498 2870 4366 5620 6850 8299 | 0999 2593 4119 5326 6811 8323 |
| 1507 2927 4517 5647 6917 8320 | 1043 2676 4270 5358 6940 8509 |
| 1616 3078 4524 5681 6929 8453 | 1402 3043 4293 5446 7049 8534 |
| 1641 3134 4545 5785 7005 8676 | 1499 3146 4319 5456 7136 8602 |
| 1742 3163 4645 5939 7089 8723 | 1573 3169 4398 5616 7147 8612 |

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:27/08/22

| DAY - ROSA SERIES Dr No:149 | DAY - DEER SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.100000/- 351280 | 1st Prize Rs.100000/- 583269 |
| 2nd Prize Rs.7000/- 31640 | 2nd Prize Rs.7000/- 21088 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09588 14312 14792 20259 28415 | 14038 17798 18633 19445 37700 |
| 40827 41831 43970 83277 83373 | 40898 42105 46940 60461 73793 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0531 1100 1367 2903 3462 5087 5190 | 0278 0532 1097 2476 3709 5104 5686 |
| 5429 6593 8927 | 6228 8038 8837 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1375 1616 2747 2875 4987 5209 5231 | 0258 1162 1447 2379 2620 4201 4338 |
| 6824 7736 8286 | 6889 7685 9590 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 1817 3053 3715 4802 6485 8461 | 0119 1334 3286 4832 6356 7837 9008 |
| 0142 1942 3129 3800 4843 6608 8570 | 0196 1342 3385 4882 6461 7853 9245 |
| 0328 2028 3131 3900 4886 6617 8795 | 0373 1438 3494 5017 6554 7903 9284 |
| 0373 2049 3366 3998 4963 6645 8843 | 0377 1849 3676 5063 6663 8100 9644 |
| 0539 2171 3372 4022 5413 6746 8869 | 0405 1987 3721 5294 6768 8267 9672 |
| 0591 2270 3387 4121 5480 7065 9100 | 0413 1997 3764 5431 6839 8305 9722 |
| 0643 2394 3393 4174 5494 7104 9204 | 0525 2020 3792 5523 6852 8461 9805 |
| 0708 2513 3396 4406 5661 7226 9349 | 0794 2150 3817 5822 6865 8476 9877 |
| 0808 2583 3436 4447 5725 7486 9553 | 0839 2223 4028 5861 6874 8533 9937 |
| 1040 2769 3485 4518 5763 7685 9874 | 0855 2470 4053 5925 7266 8623 9954 |
| 1185 2770 3491 4552 5867 7993 | 0932 2966 4152 6047 7392 8677 |
| 1551 2832 3572 4590 6116 8172 | 1034 3006 4216 6123 7436 8679 |
| 1638 2925 3591 4751 6186 8260 | 1141 3083 4228 6220 7459 8784 |
| 1652 2962 3642 4776 6249 8266 | 1170 3118 4438 6325 7572 8901 |
| 1676 2972 3666 4789 6480 8349 | 1277 3250 4734 6345 7660 8971 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:27/08/22

| DAY - THANGAM SERIES Dr No:149 | DAY - VAIRAM SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.100000/- 123560 | 1st Prize Rs.50000/- 927353 |
| 2nd Prize Rs.7000/- 31137 | 2nd Prize Rs.7000/- 03801 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10756 26821 29302 31504 37575 | 04173 26551 42389 64586 73957 |
| 41405 47236 52911 99307 99963 | 75774 81485 92498 94597 96128 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3192 3669 4344 4849 6871 8546 8826 | 2179 3928 5292 5645 6068 6824 7066 |
| 8951 9275 9773 | 7086 7202 9709 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0525 0589 1465 1519 3736 4707 5242 | 0634 1333 3776 4172 4524 5873 5913 |
| 5698 6727 7721 | 7217 7657 8488 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0097 1337 3577 4610 5715 7525 8839 | 0018 1871 3417 5025 6911 8306 9076 |
| 0204 1416 3642 4640 5817 7551 9147 | 0232 1949 3610 5082 6990 8348 9222 |
| 0289 1655 3666 4730 5840 7566 9216 | 0349 2273 3693 5225 7015 8393 9268 |
| 0443 1728 3718 4759 5903 7946 9358 | 0451 2357 3749 5305 7062 8532 9313 |
| 0613 1889 3739 4796 5989 7970 9662 | 0834 2386 3884 5336 7109 8555 9450 |
| 0664 1977 3745 4901 6081 7991 9663 | 0902 2643 4044 5401 7179 8619 9598 |
| 0743 2003 3833 4968 6135 8065 9670 | 0931 2763 4075 5542 7360 8641 9612 |
| 0821 2061 3920 5011 6318 8133 9780 | 1014 3002 4423 5843 7495 8654 9688 |
| 0888 2417 4103 5046 6471 8335 9955 | 1087 3063 4509 5887 8038 8656 9773 |
| 0934 2607 4189 5224 6576 8458 9966 | 1260 3085 4568 5978 8089 8662 9823 |
| 1085 2646 4317 5246 6611 8493 | 1437 3112 4570 6061 8147 8773 |
| 1088 2652 4346 5481 6898 8533 | 1696 3266 4745 6189 8185 8920 |
| 1122 3037 4350 5553 7009 8690 | 1814 3268 4764 6277 8191 8987 |
| 1215 3280 4359 5683 7080 8773 | 1820 3346 4927 6420 8262 9012 |
| 1324 3290 4367 5699 7130 8808 | 1868 3390 4947 6827 8278 9039 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:27/08/22

| DAY - NALLANERAM SERIES Dr No:149 | DAY - MANI SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.50000/- 791448 | 1st Prize Rs.50000/- 613793 |
| 2nd Prize Rs.7000/- 80237 | 2nd Prize Rs.7000/- 96674 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07947 10100 15938 27707 35301 | 05459 10719 26590 27221 38916 |
| 36199 37367 57359 86105 98093 | 55100 66749 75276 89485 97971 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0975 2040 4293 4597 5763 6558 8480 | 1363 1809 2843 2980 5340 7679 8496 |
| 9283 9937 9961 | 9431 9763 9991 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2046 2400 3262 3391 3641 4821 5440 | 0907 1259 1774 3308 3613 6094 6373 |
| 6870 6890 8694 | 6706 6876 9372 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0347 1870 3481 4933 6418 8011 9607 | 0019 1532 3021 4251 6267 7420 8655 |
| 0463 1871 3549 5081 6544 8147 9637 | 0391 1593 3026 4337 6290 7520 8749 |
| 0497 2163 3579 5124 6666 8274 9679 | 0432 1622 3126 4550 6336 7525 8919 |
| 0498 2227 3635 5196 6834 8612 9745 | 0457 1855 3136 4661 6374 7647 8930 |
| 0655 2281 3787 5236 6840 8628 9760 | 0608 1875 3188 4689 6562 7649 9139 |
| 0697 2447 3941 5242 7021 8734 9861 | 0638 1897 3333 4771 6625 7672 9450 |
| 0788 2549 3983 5248 7043 8841 9871 | 0753 2049 3484 4824 6703 7682 9663 |
| 1014 2591 4151 5370 7112 8892 9966 | 0805 2322 3606 5128 6869 7700 9812 |
| 1024 2630 4168 5650 7238 8922 9986 | 0811 2460 3660 5243 6870 7840 9896 |
| 1272 2738 4316 5704 7432 8982 9996 | 0826 2647 3739 5478 6887 7900 9992 |
| 1276 2834 4484 5754 7619 9049 | 1017 2737 3806 5486 6932 7953 |
| 1490 2914 4515 5931 7681 9328 | 1226 2865 3974 5654 7064 8330 |
| 1497 2951 4536 5949 7696 9338 | 1269 2932 4086 5875 7150 8542 |
| 1684 3094 4580 6226 7807 9486 | 1431 2979 4154 6060 7219 8559 |
| 1852 3465 4585 6329 7962 9589 | 1480 3018 4171 6175 7300 8642 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:27/08/22

| DAY - KUMARAN SERIES Dr No:149 | DAY - VISHNU SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.50000/- 147297 | 1st Prize Rs.50000/- 838835 |
| 2nd Prize Rs.7000/- 33688 | 2nd Prize Rs.7000/- 56273 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04243 42654 50567 56573 59003 | 10990 17042 19959 39534 48697 |
| 60313 66867 67477 78804 93708 | 50773 56310 67760 90936 93090 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1893 2173 2949 3173 4842 5893 6530 | 0432 1921 2523 4243 5556 6126 6535 |
| 6554 6775 7029 | 6683 7185 8057 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1038 3282 3779 6473 7282 7545 7771 | 2050 3721 4920 4998 5358 6527 7426 |
| 7794 9349 9395 | 7608 9734 9819 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 0812 2416 3400 5481 7642 8740 | 0255 1447 2868 4074 5030 6896 8243 |
| 0063 0918 2446 3561 5491 7648 8755 | 0372 1799 2873 4159 5049 7078 8482 |
| 0121 0940 2574 3875 5546 7707 8814 | 0518 1853 2953 4288 5381 7133 8545 |
| 0170 1086 2742 4132 5616 7897 8843 | 0551 1886 3060 4309 5491 7268 8714 |
| 0196 1196 2828 4163 5718 7951 8887 | 0674 1914 3088 4325 5626 7286 8844 |
| 0236 1299 2895 4172 5912 7962 8989 | 0687 1967 3308 4333 5688 7360 8962 |
| 0326 1341 2915 4224 5995 8255 9282 | 0859 1994 3407 4437 5728 7471 9178 |
| 0348 1496 2942 4318 6086 8436 9541 | 0863 2035 3416 4485 5956 7718 9517 |
| 0467 1649 3010 4363 6180 8460 9685 | 0885 2178 3425 4763 6114 7779 9726 |
| 0502 1740 3029 4546 6702 8463 9806 | 0973 2258 3451 4772 6233 7854 9747 |
| 0542 1780 3055 4708 7092 8475 | 0987 2402 3502 4854 6412 7877 |
| 0625 1838 3189 4777 7215 8550 | 1097 2480 3665 4883 6597 7987 |
| 0713 1989 3237 4984 7300 8554 | 1308 2661 3774 4890 6624 8147 |
| 0785 2303 3351 5032 7542 8568 | 1368 2701 3838 4918 6637 8208 |
| 0802 2312 3392 5033 7581 8623 | 1416 2719 3936 4996 6814 8233 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:27/08/22

| SWARNALAXMI SERIES Dr No:149 | DAY - LION SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.50000/- 657224 | 1st Prize Rs.50000/- 256329 |
| 2nd Prize Rs.7000/- 35956 | 2nd Prize Rs.7000/- 67256 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13382 24686 35424 46662 57121 | 12603 23231 23960 34549 45735 |
| 68134 68895 79973 81806 92535 | 56515 67791 78486 89407 91552 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0028 0826 1130 2599 5068 5902 7063 | 0126 1135 1292 3386 4139 5409 5414 |
| 9559 9849 9931 | 6569 6891 8026 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0237 1689 2954 3575 5787 7189 7577 | 0835 2199 2996 3920 5734 5744 6258 |
| 8370 9642 9661 | 7242 7374 8374 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1939 3415 5101 6777 7822 9063 | 0038 0739 2388 3909 5661 7194 8637 |
| 0206 1952 3746 5315 6940 7849 9188 | 0069 0768 2522 3923 5807 7265 8662 |
| 0378 2007 3788 5521 7138 7858 9193 | 0071 1033 2540 4252 5883 7321 8720 |
| 0409 2227 4006 5586 7174 8133 9273 | 0288 1206 2617 4434 5944 7379 8934 |
| 1051 2324 4049 5783 7235 8155 9334 | 0296 1258 2776 4558 5952 7604 9047 |
| 1144 2347 4207 5908 7253 8242 9465 | 0324 1352 2924 4691 5962 7704 9436 |
| 1274 2388 4333 6005 7304 8295 9503 | 0369 1518 2931 4758 5988 7724 9558 |
| 1344 2415 4740 6012 7338 8338 9561 | 0376 1583 3004 4767 6464 7733 9681 |
| 1392 2520 4751 6203 7440 8390 9678 | 0404 1722 3482 4836 6544 8123 9686 |
| 1431 2582 4804 6206 7467 8580 9925 | 0410 1776 3523 4863 6550 8138 9696 |
| 1484 2808 4912 6394 7563 8680 | 0449 1837 3535 4945 6682 8150 |
| 1489 3062 4915 6563 7576 8689 | 0467 1933 3566 5029 6895 8239 |
| 1530 3147 4955 6644 7644 8741 | 0543 2110 3631 5276 6963 8477 |
| 1640 3386 4998 6727 7782 8841 | 0639 2221 3719 5545 7065 8577 |
| 1742 3398 5067 6770 7796 9001 | 0666 2261 3827 5550 7158 8621 |

# కానిస్టేబుల్ అర్హత పరీక్ష

>> అభ్యర్థులను అనుమతించబోమని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో బ్యాగులు, సెల్‌ఫోన్లు, స్కానర్లు, వాచ్‌లు, క్యాలిక్యులేటర్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించమని వారు తెలిపారు. అభ్యర్థులు తమ వెంట కేవలం హాల్ టికెట్‌తో పాటు పెన్ మాత్రమే తీసుకురావా లని అధికారులు కోరారు. హాల్ టికెట్‌పై అభ్య ర్థులు తమ పాస్‌పోర్టు సైజ్ ఫోటోను అంటించా లని, లేకుంటే పరీక్షా కేంద్రాలలో అనుమతించేది లేదని అధికారులు వెల్లడించారు. హాల్ టికెట్లపై అభ్యర్థులు తమకు సంబంధించిన అన్ని వివరాలు వుండేలా చూసుకోవాలని, దీంతో పాటు ఎటువంటి గుర్తింపు కార్డు తేనవసరం లేదని వారు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో బయో మెట్రిక్ వేలిముద్రలు తీసుకుంటారని అధి కారులు తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి టాటూలు వేసుకోరాదని వారు కోరారు. 200 మార్కుల ప్రశ్నలకు ఎబిసిడిలు వుంటాయని, నెగెటీవ్ మార్కులు వున్నందున స మాధానం తెలియని వాటిని వదిలివేయాలని అధికారులు కోరారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రాలకు చేరు కుని, పరీక్ష కోడ్‌ను ముందుగానే ఎంపిక చేసుకో వాలని, పరీక్షాకేంద్రాలలో తాగేందుకు నీరు అందు బాటులో వుంటుందని, పరీక్ష ముగిసే వరకు అభ్య ర్థులు అక్కడే వుండాలని, పరీక్ష ముగిసిన తరువాత అభ్యర్థులు తమ ఓఎంఆర్ షీట్లు ఇచ్చిన తరువాత అందరు ఒకేసారి బయటకు రావాల్సి వుంటుందని, కోవిడ్ నిబంధనల మేరకు అందరు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని అధికారులు కోరారు.

## వారం - వర్జ్యం

**28-8-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
పాడ్యమి మ.1-34; పుబ్బ రా.10-02
శేష వర్జ్యం ఉ.6-44;
తిరిగి వర్జ్యం తె.5-32 ల
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

# లలిత్ ప్రమాణం

>> కేంద్రానికి సిఫారసుచేసారు. సీనియారిటీ ప్రకారం ఆయనకే రావాలని రమణ అభిప్రాయప డ్డారు. అయితే జస్టిస్ లలిత్ అతికొద్దికాలం మాత్రమే పదవిలో ఉంటారు. కేవలం 74 రోజులు మాత్రమే ఆయన సర్వీస్‌కాలం మిగిలి ఉంది. నవంబరు 8వ తేదీ ఆయన రిటైర్ అవుతారు. ముందురోజు జస్టిస్ రమణ వీడ్కోలు సభలో లలిత్‌మాట్లాడుతూ తాను మూడు కీలక అంశాలకు ప్రాధాన్యతనిస్తానని, సరళీకృత కేసుల లిస్టింగ్, పారదర్శకతకు ఎక్కువప్రాధాన్యత ఉంటుంద న్నారు. అలాగే అత్యవసర విచారణ చేయాల్సి ఉన్న కేసులనుసుప్రీంకోర్టుల్లోని ఆయా బెంచ్‌లవద్ద స్పష్టంగా స్వేచ్ఛగా తెలియజెప్పేందుకు అనుమతి స్తామని చెప్పారు. అలాగే ఏడాదిపొడవునా ఒక రాజ్యాంగధర్మాసనం కొనసాగేటట్లు చూస్తామని జస్టిస్ లలిత్ హామీ ఇచ్చారు. 2014 ఆగస్టు 13వ తేదీ లలిత్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణం చేసారు. బార్ అసోసియేషన్‌నుంచి నేరుగా సుప్రీం కోర్టుకు పదోన్నతి పొందిన న్యాయమూర్తుల్లో జస్టిస్ లలిత్ రెండో ప్రముఖులు. అంతకుముందు జస్టిస్ ఎస్‌ఎం సిక్రీ 1971 జనవరిలో 13వ చీఫ్ జస్టిస్‌గా నేరుగా సుప్రీంన్యాయవాదినుంచి న్యాయ మూర్తి అయి ఆ తర్వాత చీఫ్‌జస్టిస్ కాగలిగారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో 1957 నవంబరు తొమ్మిదవ తేదీ జన్మించిన లలిత్ ఆయన తండ్రి యుఆర్ లలిత్‌కూడా బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌కు న్యాయమూర్తిగా పనిచేసారు. సుప్రీం కోర్టులో సీనియర్ న్యాయవాదిగా వ్యవహరించారు. 19783లోనే జస్టిస్ లలిత్ న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు.

1983 నుంచి 1985వరకూ ఆయన క్రిమినల్‌లాపై మంచి పట్టుసాధించారు. 1986లోనే తన ప్రాక్టీస్‌ను ఢిల్లీకి మార్చారు. 2004 ఏప్రిల్‌లో ఆయనకు సీనియర్ న్యాయవాదిగా సుప్రీం గుర్తింపునిచ్చింది. ఆ తర్వాత సిబిఐకి ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా పనిచేసారు. 2జిస్పెక్ట్రమ్ కేటాయింపుల కేసులో ఎస్‌పిపిగా వ్యవహరించారు. నవంబరు 8వ తేదీ జస్టిస్ లలిత్ రిటైర్మెంట్ కాగానే తర్వాత సీనియారిటీ ప్రకారం జస్టిస్ డివై చంద్రచూడ్ 50వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులు కావాల్సి ఉంటుంది.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వ హిస్తారు. నూతన వాహన యోగం.

**సింహం:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. ప్రముఖులతో పరిచయం.

**కన్య:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి. గృహ యోగం.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. చిరు వ్యాపారులకు లాభం.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. వృథా ఖర్చులుంటాయి.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచన. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొం టారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కమిటీ భేటీ

>> విధేయతను ప్రకటించారు. ఆజాద్ రాజీ నామా తర్వాత పార్టీపరంగా జరిగిన తొలి సమావేశంలోనే పార్టీ నేతలు గాంధీ కుటుంబానికి తమ విధేయతను ప్రకటించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవలికాలంలో ఉన్నతస్థాయి నాయకుల రాజీనామాలుపెరిగాయి. ఆజాద్ డిఎన్‌ఎ 'మోడీపై' అయిందని మరోపక్క రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ కూడా వ్యాఖ్యలుచేసారు. ఆదివారం మధ్యాహ్నం జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం పార్టీపరంగా ఇపుడు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇటీవలికాలంలో పార్టీపరంగాపెరిగిన రాజీనామా లను ఈ సమావేశంలో ప్రస్తావిస్తారని అంచనా. ప్రత్యేకించి ఎన్నికల షెడ్యూలు, పార్టీ తదుపరి అధ్యక్షుడి ఎన్నికపైనే దృష్టి ఉన్నప్పటికీ పార్టీ పరంగా కొనసాగుతున్న పరిణామాలపైనా చర్చించే అవకాశం ఉంది. గత ఏడాది అక్టోబరులోనే కొత్త పార్టీ అధ్యక్షుడి ఎన్నికను ప్రకటించింది. ఆగస్టు 21 లేదా సెప్టెంబరు 20వ తేదీ మధ్యలో ఎన్నిక జరుగుతుందని ప్రకటించింది. కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహించ తలపెట్టిన భారత్‌జోడో యాత్రదృష్ట్యా అధ్యక్ష ఎన్నిక వాయిదాపడే అవకాశాలు కూడా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో కొందరునేతలు చెపుతున్నారు.

కొన్ని రాష్ట్ర యూనిట్లు ఇప్పటికీ ఈ యాత్రపై ఏర్పాట్లుచేయాల్సి ఉన్నందున ఎన్నిక వాయిదా పడుతుందనే చెపుతున్నారు. అలాగే సోనియా గాంధీ విదేశాల్లో వైద్య చెకప్‌లు, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ఆమెతో వెళ్లాల్సి రావడంతో వారు సమావేశంలో వర్చువల్‌గా పాల్గొంటారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ అయితే రాహుల్‌గాంధీ తక్షణమే పార్టీ చీఫ్‌గా తిరిగి రావాలనికోరారు.

పార్టీలోకొనసాగుతున్న అనిశ్చితి పోవాలంటే రాహుల్ బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. అయితే పార్టీ వర్గాలు మాత్రం ఇప్పటికీ రాహుల్ అధ్యక్ష పదవిపై విముఖంగా ఉన్నారని చెపుతున్నారు. మరోపక్క పార్టీసీనియర్‌నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గే కూడా పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని రాహుల్‌పై ఒత్తిడి తెస్తామని ప్రకటించారు.

గాంధీ కుటుంబేతరుల పాలనలో పార్టీ మరింత అధ్వాన్నంఅవుతుందని, గాంధీ కుటుంబ ప్రతినిధు లకే అధ్యక్షపదవిని ఇవ్వాలని ఆయన అభిప్రాయ పడుతున్నట్లు పార్టీలోని సీనియర్లు చెపుతున్నారు.

## దేశంలో 22 నకిలీ యూనివర్సిటీలు

గుంటూరు, విశాఖలో ఒక్కో వర్సిటీ

పట్టాలిచ్చే అధికారం లేదని యుజిసి స్పష్టం

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 22 నకిలీ యూనివర్సిటీలు ఉన్నాయని యుజిసి ప్రకటించింది. ఈ 22 వర్సిటీల్లో ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఉన్నాయని పేర్కొంది. యుజిసి నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఆ యూనివర్సిటీలకు డిగ్రీ పట్టాలు ఇచ్చే అధికారం లేదని యుజిసి కార్యదర్శి ప్రొ.రజనీష్‌జైన్ పేర్కొన్నారు. యుజిసి ప్రకటించిన నకిలీ వర్సిటీలలో గుంటూరు కాకుమానువారితోటలోని క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ కాగా, రెండో విశాఖపట్టణంలోని ఎన్‌జిబి కాలేజ్ బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా ఉన్నాయి. దేశంలో అత్యధికంగా ఎనిమిది నకిలీ వర్సిటీలు ఢిల్లీలో ఉన్నట్లు యుజిసి పేర్కొంది. ఢిల్లీలోని ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అండ్ ఫిజికల్ సైన్సెస్, కమర్షియల్ యూనివర్సిటీ, యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ, ఒకేషనల్ యూనివర్సిటీ, ఎడిఆర్ సెంట్రిక్ జ్యుడిషియల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, విశ్వకర్మ ఓపెన్ యూనివర్సిటీ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఆధ్యాత్మిక్ యూనివర్సిటీలు, యుపిలో గాంధీ హిందీవిద్యాపీఠ్- అలహాబాద్, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎలక్ట్రో కాంప్లెక్స్ హోమియోపతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఓపెన్ యూనివర్సిటీ-అలీగఢ్, భారతీయశిక్ష పరిషత్-లక్నో, పశ్చిమబెంగాల్‌లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అండ్ రీసెర్చ్ -కోలకత్తా, ఒడిశాలోని నవభారత్ శిక్షా పరిషత్-రౌర్కెలా, నార్త్ ఒడిశా యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ-మయూర్‌భంజ్, కర్ణాటకలో బుగవన్వి సర్కార్ వరల్డ్ ఓపెన్ యూనివర్సిటీ-గోకాగ్ బెల్గాం, కేరళ కిషనపట్టంలోని సెయింట్ జాన్స్ యూనివర్సటీ, నాగపూర్‌లోని రాజాఅరబిక్ యూనివిర్సటీ, పుదుచ్చేరిలోని శ్రీభోధి అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీలుగా తేల్చింది. వీటికి డిగ్రీ పట్టాలు ఇచ్చే అధికారం లేదని యుజిసి స్పష్టం చేసింది.

# ధర్మమే గెలిచింది.. ప్రజలు లక్షల్లో వచ్చారు

- హనుమకొండ సభలో బండి సంజయ్
- ఉద్యమ నేత, ప్రొఫెసర్ వెంకటనారాయణతో నడ్డా భేటీ
- కదనోత్సాహంతో కదిలిన ‘కమలం’ దండు

**హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ పాదయాత్ర అనేక అడ్డంకులు అవరోధాలు పోలీసుల లాఠీ చార్జీ టిఆర్ఎస్ బిజెపి కార్యకర్తల పరస్పర దాడులు పాదయాత్ర మధ్యంతరంలో బండి సంజయ్ అరెస్టు సభకు సమావేశాలు, ప్రభుత్వం పోలీసుల నిషేధాజ్ఞల మధ్య సాగిన యాత్ర ఎట్టకేలకు హైకోర్టు అనుమతులతో శనివారం ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారి సన్నిధిలో విజయవంతంగా ముగిసింది. జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓరుగల్లు ఉమ్మడి జిల్లా బిజెపి నేతలు రాష్ట్ర నేతలతో కలిసి బండి సంజయ్ భద్రకాళి అమ్మవారికి మొక్కులు సమర్పించిన అనంతరం తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ నివాసానికి చేరుకొని ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న కేసిఆర్ పాలనపై ఉద్యమ నేత వెంకటనారాయణతో చర్చించారు. గత ఎనిమిదేళ్లుగా కేసిఆర్ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నారని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించారని సామాజిక తెలంగాణ కోరుకుంటున్నారని కేసిఆర్ కుటుంబ పాలన వల్ల తెలంగాణలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమస్ఫూర్తిని ఊరూరాలూగించిన మేధావులను, కవులు కళాకారులను కేసిఆర్ విస్మరించారని ఉద్యమనేతలకు తెలంగాణ ప్రజలకు తాము అండగా వస్తే న్యాయం చేస్తామని తెలంగాణ ఉద్యమ మేధావుల విద్యార్థుల బిజెపి అండగా నిలవాలని నడ్డా ఉద్యమనేతలను, మేధావులను కోరారు. పలు విషయాలపై ప్రొఫెసర్ వెంకటనారాయణతో తెలంగాణ ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. కాగా ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు విద్యార్థి ఉద్యమ నేతల త్యాగాలు ఫలించే విధంగా ప్రస్తుత పరిపాలన కొనసాగడం లేదనే అభిప్రాయాన్ని మేధావులు వ్యక్తం చేస్తున్నారని వెంకటనారాయణ నడ్డా దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన సభలో లక్షలాదిగా తరలివచ్చిన బిజెపి శ్రేణులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో తాను చేపట్టిన యాత్రకు కేసిఆర్ కుట్రలు చేసిన చివరికి ప్రజల పక్షాన ధర్మమే గెలిచిందని లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలే ఆదుకు నిదర్శనమని మన సభను జనసంద్రమాన్ని చూసిన సీఎం కేసిఆర్‌కు, టిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులకు ముచ్చెమటలు పడుతున్నాయని బండి సంజయ్ అన్నారు. నిజాం నిరంకుశ పాలనపై ఎదురొడ్డి నిలిచిన తెలంగాణ ప్రాంతంలోని పోరాటాల గడ్డ అయిన కాకతీయ నగరం గత ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకుని కేసిఆర్ కుటుంబ అవినీతిని అంతమొందించడానికి ప్రజలను చైతన్యవంతం చేయడానికి బిజెపి కార్యకర్తలు ప్రజాస్వామ్య యుతంగా ధర్మయుద్ధం చేయాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సీఎం కేసిఆర్ తన ఎనిమిదేళ్ల పాలనలో నెరవేర్చారా ఉద్యమ సమయంలో దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానన్నారు. చేశారా? దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్నారు ఇచ్చారా? ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? గిరిజన పోడు రైతులకు సాగుపై హక్కులు కల్పించి పట్టాలు ఇస్తానని చెప్పిన మాట ఏమైంది..? లక్ష రూపాయల రుణమాఫీ ఎక్కడ పోయింది, డబుల్ బెడ్రూం ఇండ్లు ఎక్కడ కట్టావో ఎందరికి ఇచ్చావో చెప్పాలని బండి సంజయ్ కేసిఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రతి కంపెనీలో కేంద్రబృందాలు ఈడి చేపట్టిన ప్రతి కంపెనీల్లో అక్రమాల్లో నీ కొడుకు కేటిఆర్‌కు బాగస్వామ్యం లేదా డిల్లీ లిక్కర్ స్కామ్‌కు నీ కూతురు కవితకు భాగస్వామ్యం ఉంది నిజం కాదా అని, బండి సీఎం కేసిఆర్‌ను ప్రశ్నించారు.



శనివారం వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రసంగిస్తున్న బండి సంజయ్

ఎందరో విద్యార్థుల ఉద్యమ నేతల ఆత్మబలిదానాలు చేసుకుంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మద్దతుతో సంబంధ వర్గాల పోరాటంతో సాధించిన తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం ఒక్కడికి సొత్తు కాదని సీఎం కేసిఆర్ గుర్తుంచుకోవాలన్నారు. నాడు పార్లమెంట్‌లో బిజెపి మద్దతు లేని తెలంగాణ వచ్చిందా అని కేసిఆర్‌ను బండి ప్రశ్నించారు. సాధించుకున్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మారుస్తూ కుటుంబ ఖజానా కోసం ప్రాజెక్టులపై కమీషన్‌పై కక్కుర్తి పడుతూ లక్షల కోట్ల రూపాయలను దండుకున్నది నిజం కాదా నాడు ఉద్యమ సమయంలో నీ కుటుంబ ఆస్తులెన్ని ఇప్పుడు మీ ఆస్తులెన్నో తెలంగాణ ప్రజలకు చెప్పాలని బండి సంజయ్‌కు చెప్పాలన్నారు. త్వరలోనే అవినీతి కుట్రలు బయటపెడుతామని కేసిఆర్ కుటుంబం జైలుకు పోవడానికి సిద్దంగా ఉండాలని బండి విరుచుకుపట్టాడు. ఊహించనంత ఓరుగల్లు భహిరంగ సభకు భారీగా ప్రజలు తరళి రావడంతో ఓరుగల్లు సభ సూపర్ హిట్ అయింది. దారులన్ని బిజెపి ఓరుగల్లు సభ వైపే ఓరుగల్లు నగరమంతా కాశాయమై వేలాదిగా కాశాయదండు కదిలిరావడంతో సభ సక్సెస్‌తో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్తేజం అలుముకుంది.

## రైతు సంఘాల నాయకులను పావులా వాడుకుంటున్న సిఎం

కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంఘాలను పావులా వడుకుంటున్నారని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో సిఎంపై మండి పడ్డారు. రాష్ట్రంలో శుక్రవారం నుంచి 26 రాష్ట్రాల రైతు సంఘాల నాయకులు, రైతులు తెలంగాణలో కెసిఆర్ గొప్పగా రైతుల కోసం చేస్తున్నాడని చెప్పడం చూస్తుంటే వారి మీద జాలి వేస్తుందన్నారు. కెసిఆర్ ఆడుతున్న స్వార్థపూరిత, కుట్రపూరిత ఆటలో వివిధ రాష్ట్రాల రైతు నాయకులు తమకు తెలియకుండానే అందులో పావులుగా మారారన్నారు. కెసిఆర్‌ను తనను తాను రైతుల దేవుడిగా చూపించుకునే ప్రయత్నంలో రైతు సంఘాలను వాడుకుంటున్నారన్నారు. కెసిఆర్ నిజ స్వరూపం తెలియక మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులను చూస్తుంటే జాలేస్తుందన్నారు. రైతు బంధు గురించి గొప్ప పథకంగా చెప్తున్న రైతు సంఘ నాయకులు తెలుసుకోవాల్సింది చాలా ఉందన్నారు. రైతు బంధు మొదలు పెట్టినప్పటి నుంచి రైతులకు వడ్డీ రాయితీలు బంద్ చేశారన్నారు. వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీలు పూర్తిగా నిలిపివేశారని, పంటల కొనుగోలు చేయక రైతుల నష్టపోయేలా చేస్తున్నాడన్నారు. కేవలం వరి పంటను కొనుగోలు చేసి తరుగు పేరు మీద ఎకరానికి రూ.5000 వరకు దోచుకున్న దుర్మార్గ ప్రభుత్వం అన్నారు. సకాలంలో రుణమాఫీ చేయకపోవడంతో రూ.50వేల అప్పు ఉన్న రైతు రూ.10వేల వరకు నష్టపోతున్నాడన్నారు. రాష్ట్రంలో 8000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఎంత మంది నష్టపరిహారం ఇచ్చాడో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను కలిస్తే మీకు తెలుస్తుందన్నారు. కేవలం ప్రభుత్వం అధికారులను కలిసి, కెసిఆర్ చూపిన చిత్రాలను మాట్లాడిన మాటలు విని తెలంగాణలో వ్యవసాయం వెలిగిపోతుందని మిమ్మల్ని నమ్మించితే మీరు నమ్మి కెసిఆర్ గొప్పవాడు అని దేశంలోన ప్రచారం చేసేలా మిమ్మల్ని తన బుట్టలో వేసుకున్న విధానాన్ని ఆలోచించాలని రైతు సంఘాల నాయకులను కోరారు.

# భైంసా బంద్ ప్రశాంతం

- స్వచ్ఛందంగా దుకాణాలు మూసేసిన వ్యాపారులు
- ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పెట్టిన పిడి యాక్టును వెనక్కి తీసుకోవాలి

**ప్రభాతవార్త బ్యూరో, ఉమ్మడి ఆదిలాబాద్ :** సస్పెన్షన్‌కు గురైన గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం నిర్మల్ జిల్లా భైంసా బంద్ ప్రశాం తంగా కొనసాగింది. రాజాసింగ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో ఒక రోజు ముందే బంద్ విషయంపై ప్రచారం చేయడంతో హిందూ వర్గానికి చెందిన వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. పట్టణంలోని వాణిజ్య, వ్యాపార దుకాణాలతో పాటు మెడికల్ షాపులను కూడా మూసి ఉంచారు. చిరు వ్యాపారులు సైతం తమ షాపులను క్లోజ్ చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి సైతం ప్రజలు భైంసాకు రాలేదు. బంద్ ప్రభావంతో పట్టణమంతా బోసిపోయి కనిపించింది. ఈ నేపథ్యంలో ఏఎస్పీ కిరణ్‌ఖారే ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల పికెటింగ్ నియమిం చారు. ఈ సందర్భంగా రాజాసింగ్ హిందూ వాహిని రాష్ట్ర ఉపాధ్యాక్షులు సరికొండ శ్రీనివాస్, బీజేపి నాయకులు గాలి రవికుమార్, రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. సీఎం కేసిఆర్ సర్కారు ఎమ్మెల్యే రాజాసింగ్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం సరికాదన్నారు. కేసిఆర్‌తో పాటు మంత్రి కేటిఆర్‌లు హిందూ అణిచివేత ధోరణి విధానాలను అవలంభిస్తున్నారని ఆరోపించారు. హిందూ దేవతలపై హిందూవుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న, షక్షలు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌పై పెట్టిన పీడియాక్టును వెంటనే రద్దుచేసి విడుదల చేయాలాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కపిల్ శిందే, కోర్వ శ్రీనివాస్,రాము, ప్రీతమ్, తదితరులు పాల్గొన్నారు.



భైంసాలో మూసి ఉన్న దుకాణాలు

## మాజీ సిజెఐ ఎన్వీ రమణతో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు27:** సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణను శనివారం ఆయన నివాసంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ,ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్,జర్నలిస్టు సంఘాల నాయకులు కలుసుకున్నారు. రమణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువాతో సత్కరించారు. సుప్రీంకోర్టులో రెండు రోజుల క్రితం తెలంగాణ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో సానుకూల తీర్పు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అల్లం నారాయణతో పాటు జర్నలిస్టు సంఘాల నాయకులను మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ వివిధ విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## ఒకే గొడుగు కిందికి అన్ని బీమా సంస్థలు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** దేశంలోని సామాన్య, పేద వర్గాలకు బీమా సౌకర్యాలు చేరేలా బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ (ఐఆర్‌డిఎఐ) ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. వేర్వేరు కంపెనీల బీమా పాలసీలను కొనుగోలు చేసేందుకు ఆయా సంస్థలను సంప్రదించాల్సి ఉండగా, కొత్త ప్రణాళిక ప్రకారం అన్ని కంపెనీల పాలసీలు ఒకే ప్లాట్‌ఫారమ్‌లో లభించనుంది. దీని కోసం ఐఆర్‌డిఎఐ ఒక బ్లూ ప్రింట్‌ను సిద్ధం చేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లోనే వినియోగదారులు అనేక బీమా కంపెనీలకు చెందిన పాలసీలను పోలి చూసుకునే అవకాశం కలుగుతుంది. దీంతో పాటు, బీమాను క్లెయిమ్ చేసుకునే వీలు కూడా పొందుతారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్లాట్‌ఫారమ్ అందుబాటులోకి తెస్తున్నట్లు బీమా వర్గాలు వెల్లడించాయి. ఇండియన్ బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్ నివేదిక ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని 4.2 శాతం మంది ప్రజలు బీమా పాలసీని కలిగి ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను వెంటనే బాగుపరచాలి

సర్కారును కోరిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను వెంటనే బాగు పరచాలని, పాత బడులకు సత్వరం మరమ్మత్తులు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సర్కారును కోరింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌కు ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో నిత్యం ఎదో ఒకచోట ప్రభుత్వ పాఠశాలల పై కప్పులు కూలుతుండడం, ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు గాయపడుతుండడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీటి గురించి నిత్యం మీడియాలో వార్తలు వస్తున్నా సర్కారులో చలనం లేకపోవడం శోచనీయమని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బాగోగుల కోసం మన ఊరు..మనబడి, మన బస్తీ...మన బడీ పేరిట ఒక కార్యక్రమాన్ని చేబట్టిన విషయాన్ని ఆయన ఉదహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 7300 కోట్ల రూపాయలతో అన్ని బడులను మూడేళ్లలో బాగు చేయాలని జిఒ కూడా విడుదల చేసినా దీనికి సంబంధించిన పనులు నత్తనడకన సాగుతున్నాయని పద్మనాభ రెడ్డి వెల్లడించారు. 2021...2022 ఏడాదికిగానూ 3500 కోట్ల బడ్జెట్‌తో 9123 పాఠశాలల ను బాగు చేయాల్సి వుండగా ఒక్కదానిని కూడా బాగుచేయలేదని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని ఆయన తెలిపారు. ఇక 2022...2023 రెండవ దశలో భాగంగా పనులు చేబట్టాల్సి వున్నా నిధుల విడుదల ఇప్పటి వరకు జరగలేదని ఆయన తెలిపారు. పనుల కోసం టెండర్లు పిలువగా అక్రమాలు జరిగినట్లు వార్తలు రావడంతో వీటిని రద్దు చేశారని ఆయన తెలిపారు. కెజి టు పిజి, మన ఊరు, మనబడి పేరిట అనేక రకాల పథకాల పేరిట సర్కారు ప్రజలను వంచిస్తోందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఎంఎల్‌ఎలు, కలెక్టర్ల కార్యాలయాల నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న సర్కారు ఇదే సమయంలో గుళ్ల గోపురాలు, సచివాలయం కోసం కూడా భారీగా డబ్బులు ఖర్చు పెడుతున్నా ప్రభుత్వ పాఠశాలల కోసం నయాపైసా ఖర్చు పెట్టడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విష యంలో సర్కారు వెంటనే తన వైఖరిని మార్చుకుని పాఠశాలల బాగోగులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

## బిసి ఓవర్సీస్ విద్యా నిధి దరఖాస్తులకు అహ్వానం

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** బిసి ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద విదేశీ విద్యకై ఆర్థిక సహాయం పొందేందుకు దరఖాస్తులను అహ్వానిస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి శనివారం ఒక ప్రకటనలో ఈ పథకం కింద బిసి, ఇబిసి విద్యార్థులు విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చవివేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి అభ్యర్థులు సెప్టెంబర్ 1వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఇందుకు చివరి తేదీ సెప్టెంబర్ 30గా పేర్కొన్నారు. ఇతర వివరాలకు, ఆన్‌లైన్ అప్లికేషన్లు పొందేందుకు తెలంగాణా ఈపాస్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

## ఒకే ఇంట్లో ఆరుగురు వ్యక్తులు మృతి

**ఛండీగఢ్, ఆగస్టు 27:** ఒకే కుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు తమ ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. ఘటనాస్థలంనుంచి ఒక సూసైడ్‌నోట్‌ను కూడా పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులున్నారు. అందులో ఒకరు పుట్టినరోజునాడే చనిపోవడం విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే అంబాలాలోని బలానా గ్రామంలో సంగత్‌రామ్ (65) ఆతని భార్య మహీంద్ర కౌర్, సుఖ్‌వీందర్ సింగ్(34) ఆతనిభార్య రీనా, వారి ఇద్దరు కుమార్తెలు ఆషు(5), జస్సీ(7)లు కలిసి ఉంటున్నారు. ఈ ఆరుగురు తమ ఇంట్లో వగత జీవులుగా పడి ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై దర్యాప్తుప్రారంభించారు సూసైడ్‌నోట్ స్వాధీనంచేసుకున్నారు. తదుపరి విచారణ కొనసాగుతున్నట్లు అంబాలా డిఎస్‌పి జోగిందర్‌శర్మ తెలిపారు. సూసైడ్‌నోట్‌ప్రకారం ఇద్దరు వ్యక్తులు సుఖ్వీందర్‌ను పదిలక్షల రూపాయలు ఇవ్వమని బలవంతంచేసారు. అందుకు ఆతడు నిరాకరించగా మృతుని కుటుంబానికి హానిచేస్తామని బెదిరించారు.దాంతో తమ మరణానికి కారణమైన వ్యక్తులకు శిక్షపడేలాచేసి తమకు న్యాయచేయాలనికూడా ఆలేఖలోరాసారు. అయితే వారంతా విగతజీవులై పడి ఉండటంతో సమగ్ర దర్యాప్తుచేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు.



# పిడి చట్టానికి మరింత పదును!

## నిన్నటిదాకా నేరగాళ్లకే పరిమితం

## ఇప్పుడు ఎమ్మెల్యేలపైనా గురి

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పిడి (ముందస్తు నిర్బంధం) చట్టం మరింత పదునెక్కింది. నిన్నటి వరకు వరుసగా నేరాలకు పాల్పడుతున్న వారితో పాటు క ల్తీరాయుళ్లను కటకటాల్లో పంపడానికే దీనిని వాడిన సర్కారు తొలిసారిగా ఒక ఎంఎల్‌ఎపై అమలు చేయడం కొత్త చరిత్రకు నాంది పలికింది. వరుసగా అనేక అంశాల పై ఒకవర్గం వారి మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తూ శాంతి భద్రతల సమస్యకు తావిస్తున్న గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్‌పై పిడిని అమలు చే యడం ద్వారా సిటీ పోలీసులు నూతన ఒరవడి సృష్టించారు. నాలుగేళ్ల క్రితం కల్తీ విత్తనాలతో పాటు కల్తీ ఆహార వస్తువులను తయారుచేసే వారిపై ఈ చట్టాన్ని అమ లు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తరువాత పదుల సంఖ్యలో నేరగాళ్లతో పాటు కల్తీ రాయుళ్ల జైలు పాలవడం తెలిసిందే. అయితే రాజాసింగ్ అరె స్టుతో ఇప్పుడు ఈ జాబితాలో ప్రజాప్రతినిధులు కూడా చేరినట్లయ్యింది.

పిడి చట్టం అమలు అంత ఆషామాషీ వ్యవహారం కాదనేది అందరికి తెలిసిందే. ఒక నేరగాడిపై ఈ చట్టం అమలు చేసి ఏడాది పాటు జైల్లో వుంచే అధికారం పోలీసు కమిషనరేట్లలో కమిషనర్లకు వుండగా జిల్లాలలో కలెక్టర్లకు ఈ అధికారం వుంది. పోలీసు కమిషనరేట్లలో కూడా పిడి అమలు కఠినంగా కూడున్నదనేనని చెప్పాలి. ముం దుగా ఏ నేరగాడిపై పిడి అమలు చేయాలో నిర్ణయించుకున్న తరువాత దీనిపై ఉన్నతాధికారులు ఒక కమిటీని ఏర్పాటు చేసి ఇందులో చర్చించి ఆ తరువాత ఓ నిర్ణ యానికి వస్తారు. అనంతరం సదరు నేరగాడిపై పిడి అమలు చేస్తారు. కొన్నిసార్లు జిల్లాల ఎస్‌పిలు పిడి అమలుపై తీసుకున్న నిర్ణయాలను కలెక్టర్లు వ్యతిరేకించిన ఉ దంతాలు కూడా వున్నాయి. మరోవైపు తమపై అమలు చేసిన పిడిని నేరగాళ్లు కోర్టులో సవాల్ చేసి వాటిని రద్దు చేయించుకున్న సందర్భాలు అనేకం వున్నాయి. కోర్టుల నుంచి పిడి అమలును రద్దు చేయించుకున్న నేరగాళ్లు బయటకు వచ్చి తాము అమాయకులమని బుకాయించడం, మీడియా ఎదుట పోలీసులపై విమర్శలు చేయడం కూడా జరుగుతోంది. మొత్తం మీద పిడి అమలు ఇంత సంక్లిష్ట వ్యవహారంగా వుండడం గమనార్హం. ఇదే సమయంలో ఇటీవల కాలంలో కొత్త కొత్త తరహాలో నేరాలు చేస్తున్న అనేక మంది నేరగాళ్ల చట్టం నుంచి అతి సులభంగా తప్పించుకుంటుండడం, ఇదే సమయంలో వారు స్వల్ప వ్యవధిలోనే బెయిలు పొందుతుండడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. ముఖ్యంగా వరుసగా నేరాలకు పాల్పడుతున్న వారు, కల్తీ వస్తువుల తయారీదారుల వల్ల పోలీసులకు నిత్యం సమస్యలు తప్పడం లేదు.

రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్నిచోట్ల అన్ని రకాల వస్తువులు కల్తీకి గురవుతుండడం పోలీసులతో పాటు పౌర సరఫరాల విభాగం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురి చేయ సాగింది. వీటిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు తరలిస్తూ చవకగా విక్రయిస్తున్న నేరగాళ్ల రెండు చేతులా ఆర్జిస్తున్నారు. ఈ తరహా నేరగాళ్ల కొన్నిసార్లు పటు బ డుతున్నా కోర్టుల నుంచి సులభంగా బెయిలు పొందుతూ మళ్లీ మళ్లీ ఇదే నేరాలు చేస్తుండడం గమనార్హం. ఇదే సమయంలో కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసే వారి పై విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ కఠినంగా వుంటున్నా చట్టాల్లో వున్న కొన్ని లొసుగుల కారణంగా వారు తప్పించుకుంటున్నారు. ఆహారా పదార్థాలను కల్తీ చేస్తున్న వ్యాపారులు కొందరైతే కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులను, కల్తీ పురుగుల మందులను తయారు చేస్తున్న ముఠాలు వేరుగా వున్నాయి. ఈ క్రమంలోనే నాలుగేళ్లుగా కల్తీ ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు తయారు చేస్తున్న అనేక మందిపై పిడి అమలు చేయడం గమనార్హం. కల్తీ వస్తువుల విషయం ఇలావుంటే దొంగతనాలు, దోపిడీలు, చోరీలు, స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నేరగాళ్లపై కూడా పోలీసులు వరుసగా పిడి అమలు చేస్తూ జై లుకు పంపుతున్నారు. వీరితో పాటు మాదకద్రవ్యాల స్మగ్లర్లు, గుడుంబా డాన్‌లను సైతం పోలీసులు పిడి ద్వారా జైలుకు పంపుతున్నారు.

**ఇక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ప్రజాప్రతినిధులపైనా పిడి అమలు**

ఇదిలావుండగా ఇప్పటి వరకు నేరగాళ్లు, కల్తీరాయుళ్లపైనా అమలు చేసిన పిడి రాబోయే రోజుల్లో ప్రజా ప్రతినిధులపైనా అమలు చేయబోతున్నారా...? గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్‌పై ఈ చట్టాన్ని ప్రయోగించి జైలుకు పంపడంతో ఈ ప్రశ్నకు అవుననే సమాధానం లభిస్తుందని చెప్పాలి. రాష్ట్రంలో ఆ మాటకు వస్తే తెలుగు రా ష్ట్రాల్లో ఒక ఎంఎల్‌పై పిడి అమలు చేయడం ఇదే తొలిసారి అయినా నేరచరిత్ర కలిగిన చోటామోటా నాయకులు పలువురిపై ఇప్పటికే పిడి అమలవడం గమనార్హం. ఇందులో కొందరు మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి స్థాయి నాయకులు వున్నారు. ఎంఎల్ఎ రాజాసింగ్‌పై పిడి అమలుకు ముందు సర్కారు అనేక అంశాలను పరిగణలో కి తీసుకుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

వాస్తవానికి రాజాసింగ్‌పై వందకు పైగా కేసులున్నాయి. ఇందులో హత్య కేసుతో పాటు హత్యాయత్నం, గుడుంబా స హా మారణాయుధాలను అక్రమంగా వాడడం, ఇతర వర్గాలను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటివి వున్నాయి. రాజాసింగ్ ఎంఎల్ఎగా ఎన్నిక కా వడానికి ముందే పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ వుండడం చెప్పుకోదగ్గం అంశం. నేరచరిత్ర వున్న వారు ఎంఎల్ఎ లేదా ఇతర చట్టసభలకు ఎన్నికయితే బుద్దిగా మసలు కోవడం చూస్తుంటాం. కానీ రాజాసింగ్ దీనికి పూర్తి విరుద్ధం. ఎంఎల్ఎగా ఎన్నికైన తరువాత పోలీసు అధికారులు అనేకసార్లు రాజాసింగ్‌కు కౌన్సిలింగ్ ఇచ్చి బుద్దిగా వుండాలని, ఇలా చేస్తే రౌడీషీట్ తొలగిపోయే అవకాశం వుందని హితవు పలికారు. కానీ రాజాసింగ్ ఎవరి మాటలను పట్టించుకోకుండా రౌడీ ఎంఎల్ఎగానే వుండేందు కు ఇష్టపడడం కొసమెరుపు.

ఈ క్రమంలోనే రాజాసింగ్‌ను హత్య చేస్తామని గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడంతో సర్కారు భద్రత కల్పించింది. అయి నా సరే అతను తన తీరు మార్చుకోకుండా తాను మెచ్చిందే రైట్ అన్నట్లుగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుండడంతో పోలీసులు ఎవరూ ఊహించని విధంగా పిడి అమలు చేసి జైలుకు పంపారు. కాగా తనపై నమోదైన పిడిని రాజాసింగ్ హైకోర్టులో సవాల్ చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే దీనిపై కౌంటర్ ఇచ్చేందుకు పోలీసులు కూడా రెడీ అవుతున్నారు.



## కాంగ్రెస్ అధ్యక్షపదవి చేపట్టాలని రాహుల్‌పై ఒత్తిడి తెస్తాం

మల్లికార్జునఖర్గే

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోవ డంతో పార్టీ అధ్యక్ష పదవి నుంచి రాహుల్ గాంధీ స్వచ్ఛందంగా వైదొలగడం తెలిసిందే. ఆ తర్వాత పార్టీ సీనియర్ నేతలు కోరినా మళ్లీ ఏఐసిసి పగ్గాలు అందుకునేందుకు రాహుల్ ముందుకు రాలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో సోనియా గాంధీనే తాత్కాలిక అధ్యక్షురాలిగా పార్టీ బాధ్యతలు మోస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. పార్టీ బరువు బాధ్యతలు మోసేం దుకు రాహుల్‌ను మించి పాన్ ఇండియా స్థాయి ఉన్న నేత కాంగ్రెస్‌లో లేరని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా మళ్లీ పగ్గాలు అందుకో వాలంటూ ఆయనపై ఒత్తిడి తీసుకు వస్తామని వెల్లడించారు.

## సహకార విద్యుత్ సరఫరా సంఘ పాలక వర్గం రద్దు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) పాలకవర్గం రద్దయింది. ఈ మేరకు దీనికి సంబంధిచి సంబంధి అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం సిరిసిల్ల జిల్లాలోని ప్రతిష్టాత్మక సహకార విద్యుత్ సరఫరా సంఘానికి రెండేళ్లుగా పాలక వర్గం లేక ప్రత్యేక అధికారులు ఇన్ చార్జిలుగా కొనసాగుతున్నారు. 2021లో ఈ సంఘానికి ఎన్నికలు నిర్వహించ లేదు. ఈ నేపథ్యంలో పాలకవర్గాన్ని నామినేట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 151 జివోను విడుదల చేసింది. దీని ప్రకారం సెస్‌కు పర్సన్ ఇన్ చార్జితోపాటు, 14 మంది డైరక్టర్లతో కూడిన పాలక వర్గం ఏర్పాటైంది. ఏప్రిల్ 19వ తేదీన నామినేటెడ్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. అయితే ఈ సహకార విద్యుత్ సరఫరా సంఘానికి ఎన్నికలు నిర్వహించకుండా పాలకవర్గాన్ని నామినేట్ చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తమైంది. సహకార విద్యుత్ సరఫరా సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని, అందుకు వీలు కాకపోయినట్లయితే పాత పాలక వర్గాన్నే కొనసాగించాలని బోయినపల్లి మండలానికి చెందిన కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ పాలకవర్గాన్ని రద్దు చేయాలని ఫిర్యాదు తరపు న్యాయవాదులు వాదించినట్లు సెస్ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు పలు మార్లు విచారణ చేసి ఇటీవల తుది తీర్పు వెలవరించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సహకార విద్యుత్ సరఫరా సంఘానికి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, అప్పటి వరకూ జిల్లా కలెక్టరు లేదా, అదే స్థాయిలోని అధికారిని ప్రత్యేకంగా పర్సన్ ఇన్ చార్జిగా నియమించాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించిందని వివరించారు. దీంతో సిరిసిల్లలోని సెస్ పాలకవర్గం రద్దు అయిందని సహకార శాఖ అధికారులు వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండెంట్ వారి కార్యాలయము, జిల్లా ప్రధాన ఆస్పత్రి, బోధన్, నిజామాబాద్ జిల్లా
సంక్షిప్త టెండరు ప్రకటన
ఆర్.సి.నెం. Plg/263/1/IHFMS/2022 తేదీ: 27.08.2022
నిజామాబాద్ జిల్లా యందలి CHC, బాల్కొండ (TVVP) ఆస్పత్రి యందు IHFMS సేవలు అనగా పారిశుద్ధ్యం, కీటక నియంత్రణ, సెక్యూరిటీ సేవలు మరియు పేషంట్ కేర్ సర్వీసులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ సైట్‌పై కలుగజేసేందుకు ప్రతిపాదించబడుచున్నది. విలువ ప్రతీ బెడ్‌కి నెలకు రూ.7500లుగా ఉండును. మొత్తం బెడ్‌ల సంఖ్య (30). బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్, చివరి తేది మరియు ఇతర వివరముల కోసం వెబ్‌సైట్ http://tender.telangana.gov.in ను 29.08.2022 నుండి చూడవలెను. ఏదేని ఇతర సమాచారం కొరకు ఈ కార్యాలయ మెయిల్ dchnizamabad@gmail.com ను ఉ.10.30గం.ల నుండి సా.5.00గం.ల వరకు సంప్రదించవచ్చును.
సం/-. సూపరింటెండెంట్, DHH., బోధన్.
DIPR.No.6121-PP/CL/Advt/1/2022-23 తేదీ: 27.08.2022 సం/-. జిల్లా కలెక్టరు, నిజామాబాద్.

# మితిమీరిన ఎరువుల వినియోగం

వ్యవసాయ రంగంలో ఎరువుల వినియోగం మితిమీరుతోంది. స్వల్పకాలికలాభాల ఆశవెరిగి సాగులో ఎడాపెడా రసాయన ఎరువులు ఉపయోగిస్తుండడంతో భూమిలో అసమతుల్యం ఏర్పడిపంటల్లో పోషకలోపాలు ఏర్పడుతున్నాయి. దీంతో వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయనిక అవశేషాలు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. అంతేకాకుండా పొలాల్లో భాస్వరం నిల్వలుభారీగా పేరుకుపోతున్నాయి. వ్యవసాయంలో కొత్త పంటల రకాలు, వాటిలో అధిక దిగుబడి నిచ్చే సంకరాలు సాగులోకి రావడం, పంటలకు వచ్చేతెగుళ్ల నివారణకు వివిధ రసాయనాల వినియోగం మొదలైంది. సాగు విధానంలో కొత్త పద్ధతులు, పోకడలతోపాటే, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంకూడా విపరీతంగా పెరుగుతోంది. అధిగ దిగుబడుల ఆశతో రైతులు వాటికివచ్చే చీడపీడల నివారణకు ఎరువులు, క్రిమిసంహారక పురుగుమందుల వాడకం గత పదేళ్లలో విపరీతంగా పెరిగింది. అదే సమయంలో రైతులకు పెట్టుబడిఖర్చు కూడా ఏటా పెరుగుతూ భారంగా పరిణమిస్తోంది. ఫలితంగా పెట్టుబడికి, దిగుబడులకు మధ్య దూరం పెరిగి రైతులకు నష్టాలురాక తప్పడం లేదు. అంతేకాకుండా విచ్చలవిడిగా ఎరువుల వినియోగం జరుగుతుండటంతో డిమాండ్‌ను తమకు అనుకూలం మలచుకుని కృత్రిమ కొరత సృష్టించి వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముతున్నారు. దీంతో రైతులకు మరింత ఆర్థిక భారం అవుతోంది. ఈ విధంగా రసాయనిక ఎరువుల వినియోగం భారీగా పెరుగుతున్న నేపథ్యంలో అటు భూమినిస్సత్తువుగా మారుతుండగా, మరోవైపు పర్యావరణం దెబ్బతింటోంది. రసాయనిక ఎరువులను చల్లు కునే స్వేచ్ఛ కల్పిస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చీడపీడల నివారణకు చేపట్టాల్సి న సస్యరక్షణ చర్యలపైమాత్రం ఎప్పటికప్పుడు రైతులకు తగిన సూచనలు ఇవ్వడంలేదు. వ్యవసాయశాఖ భూసారపరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించడం, రసాయనిక ఎరువుల వాడకంపై రైతుల్లో అవగాహన కల్పించడం వంటి వాటిని విస్మరిస్తోంది.

**సిహెచ్ వి వి రఘుబాబు**

వ్యవసాయ పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగం తీరు ఏటాభారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పర్యావరణానికి పెనుముప్పు అని తెలిసి కూడా పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో అధికశాతం మంది రైతులు విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. ఫలితంగా పంటల భూముల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయాయి. దిగుబడుల కోసం రైతులు ఎక్కువ మొత్తంలో రసాయన ఎరువుల మీదే ఆధారపడుతున్నారు. దేశంలోని పంట పొలాల్లో అత్యధికంగా రసాయనాలను వినియోగించే రాష్ట్రాల్లో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉన్నాయి. 2019-20 ఏడాదిలో జాతీయ స్థాయిలో హెక్టారు పంటకు సగటున 133.44 కిలోల రసాయనిక ఎరువులు వాడారు. అయితే జాతీయ సగటు మించి బీహార్‌లో 245 కిలోలు, తెలంగాణలో 206 కిలోలు, ఆంధ్రప్రదేశ్‌లో 196 కిలోల చొప్పున రసాయనిక ఎరువులు వాడారు. నత్రజని పోషకంతో ఉండే యూరియా రసాయన ఎరువు వేస్తే పైరు ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందనే అపోహ రైతుల్లో బాగా ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఏటా వానాకాలం (ఖరీఫ్), యాసంగి (రబీ) సీజన్లలో కలిపి యూరియా ఒక్కటే 20లక్షల టన్నుల వరకూ వినియోగిస్తున్నారు. ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణకు యూరియా ఒక్కటే 10 లక్షల టన్నులకు పైగా అవసరం అవుతుందని అంచనా. సాధారణంగా పంటలకు 4:2:1 నిష్పత్తిలో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషకాలను అందించాల్సి ఉండగా, అత్యధిక దిగుబడి ఆశతో దేశ వ్యాప్తంగా 8:2:9 నిష్పత్తిలో వాడుతున్నారు. దేశంలో 2015-16 సంవత్సరంలో 5.16 కోట్ల టన్నుల రసాయనిక ఎరువులు చల్లితే 2020-21 నాటికి అది 6.10 కోట్ల టన్నులకు పెరిగింది. 2007-08లో ఎరువు తయారీ పద్దు కింద కేంద్రం 32,400 కోట్ల రూపాయను కేటాయిస్తే 2021-22 ఆర్థిక సంవత్సరంలో అది 1.8 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. 2015-21 మధ్యకాలంలో రసాయన ఎరువుల వాడకం దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల్లో పెరగ్గా, కశ్మీర్‌లో 61 శాతం, కేరళలో 58 శాతం తగ్గింది. సిక్కిం రాష్ట్రం సేంద్రీయ సేద్యంలో ముందుకు వెళుతోంది. అయితే తెలంగాణలో భారీగా భాస్వరం వినియోగం పెరిగింది. భాస్వరం పోషకాన్ని పంటలకు ఇచ్చేందు డై అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) పేరుతో మార్కెట్‌లో రసాయన ఎరువును విక్రయిస్తున్నాయి. తెలంగాణలో మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడుతున్నట్లు ఒక అధ్యయనంలో వెల్లడైంది. కొన్ని జిల్లాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎక్కువగా ఉన్నా మళ్లీ రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. 2014-21 మధ్యకాలంలో భాస్వరం రసాయన ఎరువు వినియోగం ఏకంగా 36 శాతం పెరిగినట్లు



అధ్యయనంలో గుర్తించారు. ప్రధాన వాణిజ్య పంట పత్తితో సహా పసుపు, వేరుశెనగ తదితర పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తే అందులో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డై అమ్మోనియం ఫాస్ఫేట్ వినియోగం పెరిగింది. అయినా రాష్ట్రంలో వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రతీ ఏటా 5లక్షల టన్నులకు పైగా డై అమ్మోనియం ఫాస్ఫేట్‌ను పొలాల్లో చల్లుతున్నారు. దీంతోఆయా ప్రాంతాల్లో సాగునీరు, నేల మాత్రమే కాకుండా పర్యావరణంలోకి సైతం కాలుష్యం విడుదలై పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అధికారులు గుర్తించారు. రాష్ట్రంలో 2020లో 14.11 లక్షల టన్నుల యూరియా వినియోగిస్తే అది 2021 నాటికి 17.54 లక్షల టన్నులకు, కాంప్లెక్స్ ఎరువులు 10.05 లక్షలటన్నులు ఉండగా, 15.16 లక్షల టన్నులు, డీఏపీ 1.10 లక్షల టన్నుల నుండి 3.16 లక్షల టన్నులు, 2020లో పొటాష్ 1.05 లక్షలటన్నుల వినియోగం జరగ్గా 2021 సంవత్సరానికి2.49 లక్షల టన్నులకు వినియోగం చేరింది. తెలంగాణలో ప్రతీఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్కయూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది వానాకాలంలో రాష్ట్రానికి యూరియా ఒక్కటే 10 లక్షల టన్నులకు పైగా అవసరం ఉంటుందని తెలంగాణ వ్యవసాయ శాఖ అంచనా వేయడం విశేషం. గత రెండేళ్ల క్రితంచేసిన పరీక్షల ప్రకారం అత్యధికంగా తెలంగాణలోనే 11 జిల్లాల పరిధిలో207 మండలాల్లో నేలల్లో భాస్వరం పరిమితికి మించి ఉంది. మరే రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జిల్లా, ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పరిధిలోని నేలల్లో మాత్రమే తెలంగాణ స్థాయిలో భాస్వరం ఉంది. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని చాలా జిల్లాలోని భూముల్లో మోతాదు కన్నా తక్కువగా ఉంది. అక్కడి రైతులు డై అమ్మోనియం ఫాస్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులను పెద్దగా వాడకపోవడం వల్లనే ఆపరిస్థితినెలకొంది. ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణ వ్యాప్తంగా అన్ని ఎరువులూ కలిపి మొత్తం 25.50 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోప్రస్తుత ఖరీఫ్ సీజనులో రాష్ట్రవ్యాప్తంగా 19.02 లక్షల టన్నుల ఎరువులు అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ అంచనావేసింది. వీటిలో ఇప్పటివరకూ 8.54లక్షల టన్నుల ఎరువుల అమ్మకాలు జరిగాయి. గత ఖరీఫ్‌లో 1.26 లక్షల టన్నుల డీఏపీని వినియోగించగా, ఈ సీజనులో 2.25 లక్షల టన్నులకు చేరుకుంటుందని అంచనా. ఈ విధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ల్లో విచక్షణా రహితంగా రసాయనిక ఎరువుల వినియోగం జరుగుతోంది. ఈపరిస్థితుల్లో వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతోందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. దీన్ని నియంత్రించాలని సూచించింది. మితిమీరిన ఎరువుల వాడకాన్ని అవకాశంగా చేసుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొందరు వ్యవసాయ అధికారులు, డీలర్లు, సహకార సంఘాలు, రిటైలర్లు కుమ్మక్కు కావడంతో ఎరువుల బ్లాక్ మార్కెట్ దందా సాగుతోంది. ప్రధానంగా యూరియా, పొటాష్, డీఏపీ, నైట్రేట్ వంటి ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. అవసరం లేకపోయినా పంటలు ఏపుగా పెరుగుతాయని భావిస్తున్న రైతులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. డీఏపీ ఎరువులు బస్తా 1,350 రూపాయలకు ఇవ్వాల్సి ఉండగా, 1,850 రూపాయలకు, యూరియా 50 కిలోల బస్తా 266 రూపాయలకు అమ్మాల్సి ఉండగా, డిమాండ్ ఏర్పడినప్పుడు కొందరు రిటైలర్లు బ్లాక్ చేసి 400 రూపాయల వరకూ అమ్ముతున్నారు. మరికొన్ని చోట్ల వేరే ఎరువులు, ఇంకొన్ని చోట్ల జింక్ వంటి వాటిని కొంటేనే యూరియా, డీఏపీ తదితర ఎరువులను ఇస్తామంటూ షరతులు పెడుతున్నారు. అలాగే రైతు ఆధార్‌కార్డు తీసుకుని బయోమెట్రిక్ ద్వారా ఎరువులను అమ్మాల్సి ఉన్నా కొందరు ఇష్టారాజ్యంగా అమ్ముతున్నారు. మరోపక్క బయో ఫెర్టిలైజర్ ఎరువులను ప్రభుత్వం బ్యాన్ చేసినప్పటికీ వివిధ జిల్లాల్లో గుట్టు చప్పుడుకాకుండా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. 3,17,319 బయో ఫెర్టిలైజర్‌లను, మిక్చర్ ఎరువులను ప్రభుత్వం బ్యాన్ చేసింది. అయినప్పటికీ ఓ ఫామ్, ఇన్‌వాయిస్ లేకుండా అక్రమంగా వీటిని తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. లారీల కొద్దీ బయో ఫెర్టిలైజర్‌లను తీసుకొచ్చి కొందరు డీలర్లు వాటిని సీక్రెట్‌గా ఇండ్ల వద్ద, రహస్య ప్రదేశాల్లో డంప్ చేసి అమ్ముతున్నారు. ఈ విధంగా మితిమీరిన రసాయన ఎరువుల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని పొంచి ఉన్న ముప్పును అధిగమించేందుకు వాటి వాడకాన్ని క్రమబద్ధీకరించుకుంటూ ప్రకృతి, సహజ, సేంద్రీయ పద్ధతుల్లో సేద్యం చేసినట్లయితే ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రోత్సాహన్ని కల్పించినట్లయితే నేల స్వభావాన్ని రక్షణ, పర్యావరణ పరిరక్షణతోపాటు, రైతులకు పెట్టుబడులు తగ్గడమే కాకుండా నాణ్యమైన, ఆరోగ్యకర, విషరహిత ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయలను అందిచవచ్చు. ●

---


**ఏమిటి**

**జమ్ము-కాశ్మీర్**

# తెగని వివాదం

**ఎ.వి.వి ప్రసాద్**

ఎప్పుడూ అల్లకల్లోలంగా కనిపించే జమ్ము-కాశ్మీర్‌లో క్రమంగా పరిస్థితులు మెరుగుపడుతున్నట్లు కనిపిస్తున్నాయి గాని, దానివల్ల రాష్ట్రం ఎన్నికలకు సిద్ధమైందని గట్టిగా చెప్పలేని పరిస్థితే నెలకొని ఉంది. ఎన్నికలు ఎలా నిర్వహించాలి? ఎప్పుడు నిర్వహించాలి?అనే రెండు ప్రాథమిక ప్రశ్నలకు కూడా రాష్ట్రంలోని పార్టీలు గాని, కేంద్రప్రభుత్వం గాని స్పష్టంగా సమాధానం చెప్పలేకపోతున్నాయి. జమ్ము-కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లును 2019 ఆగస్టులో ప్రవేశపెట్టి రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని రద్దు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించినప్పుడే కాశ్మీర్‌కు నవోదయం కానున్నదని అంతా భావించారు. తర్వాత జమ్ము-కాశ్మీర్‌గా విభజన చేయడం, 370వ అధికరణాన్ని రద్దుచేయడం జరిగాయిగాని, మూడు సంవత్సరాలు గడచినా రాష్ట్రాన్ని ఎన్నికలకు సిద్ధం చేయలేకపోతున్నారు. 2018 నవంబర్‌లోనే జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీ రద్దయింది. అంతకు ముందు ఎన్నికలు 2014 నవంబర్‌లో జరిగాయి. ఆ ఎన్నికల్లో పిడిపి (పీపుల్స్ డెమొక్రటిక్‌పార్టీ), బిజెపి ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ముఫ్తిమహమ్మద్ సయీద్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన 2016లో ఆకస్మిక మరణం చెందడంతో కొద్ది కాలం గవర్నర్ పాలనలోకి రాష్ట్రం వెళ్లింది. ఆ తర్వాత మెహబూబాముఫ్తి ముఖ్యమంత్రి కావడం, ఆమె హయాం తర్వాత అసెంబ్లీ రద్దుకావడం జరిగాయి. ఈ మధ్యలో సంభవించిన రాజకీయ పరిణామాలలో బిజెపి ముఫ్తి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో కొత్త మార్పులకు దారితీసింది. బిజెపి మద్దతు ఉపసంహరణతో 2018 నవంబర్‌లో అసెంబ్లీని రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించారు. తర్వాత వరుసగా సంభించిన పరిణామాలలో రాష్ట్రంపరిస్థితే పూర్తిగా మారిపోయిందిా భావించారు. అయితే ఓటర్ల జాబితాల సమస్య ఇప్పుడు పెనుభూతంలా మారడంతో జమ్ము-కాశ్మీర్‌కు ఇప్పట్లోఎన్నికలుజరుగుతాయా? అనే అనుమానం అందరిలో కలుగుతోంది. 2019 తర్వాత మొదటి సారిగా ఇటీవల ఓటర్ల జాబితాల సవరణ ప్రారంభించారు గాని అది ఆదిలోనే వివాదా స్పదం కావడంతో ఎన్నికలు మరింతదూరం కావచ్చనే అభిప్రాయం వినబడు తోంది. కొత్త జాబితాలో 25లక్షల మంది అదనపు ఓటర్లను చూపడం, వారిలో అధికశాతం స్థానికేత రులు కావడంతో ఓటర్ల జాబితాల సవరణపై నీలి నీడలు ముసురుకొంటున్నాయి. స్థానికులెవరు? స్థానికేతరులెవరు? అనే వివాదం మొదలు కావడంతో రాజకీయపార్టీలు ఎవరి భాష్యం వారు చెబుతూ వివాదాన్ని మరింత జటిలం చేస్తున్నాయి. ఈ నెల 17వ తేదీన కాశ్మీర్ ఎన్నికల ప్రధానాధికారి ఒక ప్రకటన చేస్తూ 'సాధారణంగా నివసిస్తున్నవారు' సైతం ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. దీనిని కొన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా వ్యతిరేకించడంతో ఎన్నికల ప్రక్రియజాబితాల వద్దే నిలిచిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఓటర్ల జాబితాలో స్థానికేతరుల పేర్లను చేర్చుతూ నిర్ణయం తీసుకుంటే సహించబోమని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా ఇప్పటికే హెచ్చరించారు. కోర్టుకు వెళ్లయినా సరే కచ్చితంగా అడ్డుకుంటామని తేల్చిచెప్పారు. జమ్ముకాశ్మీర్ ప్రత్యేకతను, గుర్తింపును దెబ్బతీసే ఎలాంటి చర్యలను తాము కొనసాగనీయబోమంటూ ప్రకటించారు. జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీని స్థానికేతరుల చేతుల్లోకి వెళ్లడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తామని ఆయన అనడంతో ఈ వివాదం పక్కదారి పట్టగలదనే అంతాభావిస్తున్నారు. రోహింగ్యాశరణార్థుల వివాదం కూడా ముదరడంతో దాని ప్రభావం ఓటర్ల జాబితాల సవరణపై కనపడవచ్చని కూడా భావిస్తున్నారు. స్థానికేతరులను ఓటర్లుగా చేర్చే ప్రక్రియలో రోహింగ్యాలకు చోటు దొరికినట్లయితే వివాదం మరింతగా పక్కదారి పడుతుందనేదివారిఅభిప్రాయం. స్థానికేతరులను ఓటర్లుగా చేయడం మొదలుపెడితే స్థానికులు మైనారిటీలవుతారనేది పలు పార్టీల అభిప్రాయం. నేషనల్ కాన్ఫరెన్స్‌తోపాటు పిడిపి, సిపిఎం కూడా ఇదేవాదన వినిపిస్తున్నాయి. 370వ అధికరణం రద్దు వివాదం కంటె ఓటర్ల జాబితాను సవరణ పెద్ద వివాదంగా మారుతుండడంతో ఎన్నికల ప్రక్రియ మరింతగా వాయిదా పడడానికి కేంద్రం ఈ వ్యూహం పన్నుతున్నదని కూడా విపక్షాలు ఆరోపిస్తున్నాయి. గతంలో ఎప్పుడూలేని విధంగా స్థానికేతరులనుఓటర్లు చేయడమేమిటని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఓటింగ్ వయసు వచ్చిన యువతసంఖ్య పెరిగినమాట వాస్తవమే అయినా, అంతకుమించి స్థానికేతరులను జాబితాల్లోకి తీసుకోవడంవల్ల రాష్ట్రంలో సమస్యలు మరింతగా పెరిగిపోతాయని విపక్షాలంటున్నాయి. అయితే ప్రభుత్వ వాదన భిన్నంగా ఉంది. 370 అధికరణం రద్దుతో 1951నాటి ప్రజాప్రాతినిధ్య చట్టం ఈ కేంద్ర పాలిత ప్రాంతానికీ వర్తిస్తున్నందున, ఇక్కడ సాధారణంగా నివసిస్తున్నవారు కూడా ఓటర్లుగా నమోదు చేయించుకోవచ్చని ఎన్నికల అధికారులుఅంటున్నారు. బయటి వారిని ఓటర్లుగా చేర్చి, అసలు సిసలు కాశ్మీరీలను మైనారిటీలుగా చేస్తే బిజెపికి లాభమనీ, అందుకే ఈ విధానాన్ని ప్రతిపాదించిందనీ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా విమర్శించడంతో మొత్తం తేనెతుట్టె కదిలింది. అయితే ఇక్కడ గమనించవలసిన విషయం ఒకటి ఉంది. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి నిచ్చే 370వ అధికరణం ఇప్పుడు లేనందున, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టమే జమ్ము-కాశ్మీర్‌లోనూ వర్తిస్తుంది. అది రాజకీయ పార్టీలకు తెలియని విషయం కాదు. ఈ విషయంలో ప్రభుత్వం విపక్షాలు ఒక అవగాహనకు వస్తేగాని సమస్య పరిష్కారం కాదుగనుక ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి చర్చించడం చాలా అవసరం. లేకుంటే ఎంత కాలమైనా వివాదాలతోనే గడచిపోతుంది. ●



ఓటు వేస్తున్న ఓటర్లు

---

**ఉక్రెయిన్**

# యుద్ధకాంక్షకు సమిధలవుతున్న ప్రజలు!

**గన్ని మోహన్**

ఉక్రెయిన్‌పై దండయాత్రను ఆరంభించి నేటికి ఆరునెలలు గడుస్తున్నా ఉక్రెయిన్‌పై రష్యా పట్టు వీడలేదు. నగరాలకు నగరాలే నేలమట్టం చేసిన రష్యా తన సమైక్యరష్యా కూటమిని మళ్లీ పునరుద్ధరించుకునేందుకు ఉక్రెయిన్ నుంచే పావులు కదుపుతోంది. నాటోలో సభ్యత్వం కోసం ఉక్రెయిన్ కోరడమే ఆదేశం చేసిన అతిపెద్ద తప్పు అన్నట్లుగా రష్యా అధ్యక్షుడు పుతిన్ భావించారు. సరిగ్గా ఆరు నెలలక్రితం ఫిబ్రవరి 24వ తేదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ప్రత్యేక సైనిక చర్యకు ఆదేశించారు. కొన్ని నెలలపాటు రెండుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగిన తరమిలా ఒక్కసారిగా పుతిన్ యుద్ధాన్ని ప్రకటించి దండయాత్రను ప్రారంభించారు. వేలకొద్దీ తన సైనికదళాలను ఉక్రెయిన్‌పై దాడికి పంపించి భూమి, గగనతలం, సముద్ర వనరులు మొత్తం అన్నివైపుల నుంచి చుట్టుముట్టి ఉక్రెయిన్‌ను తన పరం చేసుకోవాలన్న యుద్ధతంత్రం అమలుచేసారు. యూరోప్, ఇతర ప్రపంచదేశాలన్నీ రష్యా దాడిని ముక్తకంఠంతో ఖండించాయి. మద్దతిచ్చే చైనా ఇతర దేశాలు సంఖ్యాపరంగా తక్కువగానే ఉన్నప్పటికీ పుతిన్ ఇవేమీ లక్ష్యపెట్టలేదు. ఆయుధపరంగానూ, స్వచ్ఛంద సైనికులపరంగానూ దేశాలకు దేశాలే తరలివచ్చాయి. సాయుధ సంపత్తిపరంగా నాటో కూటమితోపాటు ప్రత్యేకించి బ్రిటన్, అమెరికా దేశాలు పెద్దఎత్తున అండదండలు అందించాయి. ఇక ఉక్రెయిన్‌లో సామాన్యపౌరులే సాయుధులుగా మారి తమ దేశాన్ని రక్షించుకోవాలని కదనరంగంలోకి దూకారు. ఈక్రమంలోనే రష్యా తన దండయాత్రలో ఉక్రెయిన్‌లోని కీలక భవంతులు, ఆసుపత్రులు, నివాసిత భవనాలు వేటినీ వదలకుండా బాంబుల వర్షం కురిపించి ధ్వంసంచేసింది. మరోపక్కయూరోప్, ఐక్యరాజ్యసమితి వంటి దేశాల్లో ప్రసంగించి తన దేశం పట్ల రష్యా అనుసరిస్తున్న వైఖరిని పూసగుచ్చినట్లు ప్రపంచదేశాలకు వివరిస్తున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ ఇప్పటికీ విరామ మెరుగని యోధుడుగానే కొనసాగుతున్నారు. తూర్పుయూరోప్‌లోని అతిసుందర పెద్ద దేశంగా ఉన్న ఉక్రెయిన్ ఇపుడు వనరులపరంగానూ, దేశభౌగోళిక పరిస్థితుల పరంగానూ పూర్తిగా శిథిలావస్థకు చేరిపోయిందనే చెప్పాలి. ప్రధాన నగరాలన్నీ ఇపుడు దుమ్ముధూళి భవనాల శిథిలాలతోనే నిండిపోయాయి. మొండి గోడలు, నిర్మానుష్య వీధులే దర్శనమిస్తున్నాయి. మారియుపోల్, ఖర్కీవ్, రాజధాని క్వీవ్‌వంటి నగరాల్లో రష్యా సైనికదళాలు నిర్వహిస్తున్న మారణహోమంతో ఇప్పటికే 65 లక్షలకుపైగా ప్రజలు సమీపంలోని పోలెండ్, స్లోవేకియా, బెలారస్, మాల్డోవా వంటి దేశాలకు వలసలు పోయారు. దాదాపు యూరోప్ ఖండంలోని తమకు అనువైన దేశాలకు ప్రజలు వలసలు పోయారు. గతంలోనే క్రిమియా ప్రాంతాన్ని స్వాధీనంచేసుకున్న రష్యా ఇపుడు మొత్తం ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకుంటే ఇటు ఆర్థికంగా కూడా మరింత బలోపేతం కావచ్చన్న అంచనాలతో ఉంది. ఇప్పటికే అగ్రరాజ్యాల ఆంక్షలతో ఎదురీదుతున్న రష్యా ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఉక్రెయిన్ తమ భూభాగమే అన్న పంథాలో వెళుతోంది. ఉక్రెయిన్‌పై జరుగుతున్న దండయాత్ర ఇప్పట్లో అంతం అయ్యేటట్లు కనిపించకపోయినా భవిష్యత్తులో ఉక్రెయిన్ లాంటి నాలుగున్నర కోట్లకు మించి జనాభాలేని దేశంపై ఒక అగ్రరాజ్యం తన అక్కసును వెళ్లగక్కుతున్నదంటే భవిష్యత్తులో ప్రపంచంలోని చిన్న దేశాలకు ఇదొక మంచి అనుభవమని చెప్పకతప్పదు. అందుకోసమే ఇపుడు ఫిన్‌ల్యాండ్, చెక్‌రిపబ్లిక్, స్వీడన్ వంటి దేశాలు నాటో సభ్యత్వం కోసం తహతహలాడుతున్నాయి. భవిష్యత్తు పరిణామాలెలా ఉంటాయో తెలియకపోయినా ప్రస్తుతం ఉక్రెయిన్‌లో పరిస్థితులు మాత్రం ప్రజలకు దినదిన గడంగా మారాయి. అక్కడి నివాసితులు ప్రత్యక్ష నరకం చూస్తున్నారనడంలో ఎలాంటి సందేహంలేదు. యుద్ధాలు కోరుకోని శాంతికాముక దేశాలన్నీ కూడా ఇపుడు ఉక్రెయిన్‌కు అండగా నిలవాల్సి న అవసరాన్ని కూడా నేటి ఉక్రెయిన్‌పరిస్థితులు స్పష్టంచేస్తున్నాయి. 198.32 బిలియన్ డాలర్ల స్థూల దేశీయోత్పత్తి కలిగిన దేశం ప్రపంచదేశాల్లో 55వ ర్యాంకుతో ఉంది. సాలీనా 3.2శాతం చొప్పున జిడిపిని పెంచుకునే సామర్థ్యం ఉన్న దేశం ఇపుడు యుద్ధంతో కుతకుతలాడిపోతోంది. తలసరి ఆదాయం కూడా చెప్పుకోదగిన స్థాయిలో ఉంది. కష్టించి పని చేసే తత్వం ఉన్న ఉక్రెయిన్ ప్రజలు తలసరి ఆదాయం 4828 డాలర్లుగా ఉంది. వ్యవసాయరంగం నుంచి 12.2శాతం, పరిశ్రమలనుంచి 28.6శాతం, సేవలరంగంనుంచి 60శాతం వాటాలతో ఉంది. ఈ అభివృద్ధిచెందుతున్న దేశం మొట్టమొదటిసారిగా ఆనాడు రష్యా కూటమి నుంచి వేరుపడి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. అదే పెద్దనేరంగా పుతిన్ ఇపుడు భావించి ఈ దేశాలన్నింటినీ తనవైపు మళ్లీ లాక్కునే ప్రయత్నంలో తలమునకలవుతున్నారని అంచనా. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్ని ఒత్తిడులు ఎదురవుతున్నా, నిధులు, విధులు, ఆయుధ రూపేణా ఉదారసాయంతో ఉక్రెయిన్‌కు సాయం అందుతున్నా మొక్కవోని ధైర్యంతో ఉక్రెయిన్‌ను హస్తగతం చేసుకునే దృఢనిశ్చయంతో ఉన్నాడనే చెప్పాలి. ప్రపంచ యుద్ధాలను చవిచూసిన మానవాళి ఆనాటి మారణహోమాలు మళ్లీ కోరుకోవడంలేదు. అందువల్లనే పుతిన్ ఇపుడు నిర్వహించే మారణహోమం తక్షణమే నిలిపివేయాలని ముక్తకంఠంతో కోరుతున్నాయి. ప్రపంచదేశాలకు ఇపుడు స్మశానవాటికలను తలపిస్తున్న ఉక్రెయిన్ వీధులు యుద్ధం ఏస్థాయిలో నష్టం కలుగచేస్తుందన్నది అద్దంపడుతున్నాయి. తక్షణమే యుద్ధం నిలిపివేయాలన్న డిమాండ్ పెరుగుతుండటానికి ఇదే ముఖ్యకారణమని చెప్పుకోవచ్చు. ●



ఉక్రెయిన్ ప్రజలు

---

# ఉత్తర తెలంగాణలో మావోల అలజడి



**వుప్పల నరసింహం**
**సీనియర్ జర్నలిస్టు**

ప్రశాంతంగా, పచ్చగా ఉన్న అడవుల్లో మావోయిస్టుల అలజడి తిరిగి ప్రారంభమైంది. తాజాగా ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో మావోయిస్టు గెరిల్లా దళాల కదలికలుపెరిగాయి. శిబిరాల నిర్వహణ కనిపిస్తోంది. దాంతో గ్రేహౌండ్స్ బలగాలు గాలింపుతో జల్లెడపట్టగా ఆగస్టు 19 తెల్లవారు జామున వారు తారసపడ్డారు. అయితే గుట్టుచప్పుడు కాకుండా అప్పటికీ తప్పుకున్నారు. దాంతో పెద్ద ఎన్‌కౌంటర్ ముప్పుతప్పింది. మావోలకు చెందిన టెంట్లు, వంటసామాగ్రి, సోలార్ ప్యానెల్స్ తదితరాల భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో అంటే వెంకటాపురం, వాజేడు, తాడ్వాయి, ములుగు అటవీ ప్రాంతాల్లో మూడు నాలుగు గెరిల్లా దళాలు తిరుగుతున్నాయని భావిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఈ ప్రాంతాల్లోనే అమర వీరుల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు సైతం కనిపించాయి. తాము స్తబ్దుగా లేమని, క్రియాశీలంగానే ఉన్నామని చెబుతూ తమ ఉనికిని చాటుకుంటూ దళాలు తిరుగుతున్నాయి. వాస్తవానికి గత ఏడాది ఉత్తర తెలంగాణలో పదిమంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మరణించారు. ఇది పెద్దదెబ్బ. అంతేగాక అనారోగ్యంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హరిభూషణ్ కన్నుమూయడం, ఇతర అనూహ్య పరిణామాల వల్ల గత ఏడాది కాలంగా మావోయిస్టులు స్తబ్దుగా నిస్తేజంగానే ఉన్నారు. అటు ఆంధ్ర, ఒడిశా సరిహద్దు (ఏఓబి) ప్రాంతంలోనూ అలజడి కనిపించింది. ఏఓబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ జులైలో ఓ బహిరంగ లేఖను విడుదల చేస్తూ జులై 28న ప్రారంభమయ్యే అమరవీరుల వారోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అక్కడక్కడా గత ఏడాదికాలంగా ఉద్యమం స్తబ్దుగా ఉంది. ఏఓబికి చెందిన 12 మంది కీలక మావోయిస్టులు మరణించడంతో వారికి కోలుకోలేని దెబ్బతగిలింది. అంతేగాక కేంద్ర కమిటీ సభ్యులు తపన్, చింతన్, అంబన్, సాకేత్‌లు అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్రకు చెందిన సిసి సభ్యుడు, కీలకనేత మిలింద్ తేల్ తుమ్డే ఎన్‌కౌంటర్లో మరణించాడు. అలా మొత్తం 124 మందిని కోల్పోవడంతో స్థైర్యం పూర్తిగా జీరోస్థాయికి చేరుకుంది. పశ్చిమబెంగాల్‌లోని నక్సల్‌బరిలో ఉద్యమాన్ని నిర్మించిన చారుమజుందార్ 1972 జులై 28న మరణించడంతో ఇతర నక్సలైట్లు మావోయిస్టు అమరుల స్మరణలో ప్రతి ఏడాదిజులై 28నుంచి ఆగస్టు చివరి వారం పాటు ఈ సంస్మరణోత్సవాలు ఆనవాయితీగా జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ సంవత్సరంతో చారుమజుందార్ మరణించి యాభై ఏళ్లు నిండిన సందర్భం. భారత మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ (ఎంసిసిఐ) వ్యవస్థాపక నాయకుడు కన్హయ్ ఛటర్జీ మరణించి నలభైఏళ్లు నిండిన సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా ఉత్సవాలు జరపాలని పార్టీ నిర్ణయించినప్పటికీ ఆశించిన స్థాయిలో హడావిడి ఏమీలేకుండా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండానే ఆ ఉత్సవాల్ని మమ అనిపించారు. 2004లో పీపుల్స్‌వార్, ఎంసిపిఐ విలీనమై మావోయిస్టు పార్టీగా అవతరించాక ఇంత చప్పగా ఏనాడూ సంస్మరణ వారోత్సవం జరగలేదు. కేవలం ఏఓబి, తెలంగాణలోనే గాక దేశవ్యాప్తంగానూ గతంలో మాదిరి వారి దూకుడు లేదు. కేంద్ర కమిటీసభ్యులు, వివిధ రాష్ట్రాల నాయకులు లొంగిపోవడం, అరెస్టు కావడం, ఎన్‌కౌంటర్లలో మరణించడంతో వాతావరణం పూర్తిగా నిరాశాజనకంగా మారింది. అది కాస్త వారి కార్యకలాపాల్లో ప్రతిఫలించింది. ఒక దశలో దెబ్బ మీద దెబ్బ బలంగా తగడంతో పార్టీలో నెంబర్‌టుగా ఉన్న నాయకుడు అరెస్టు కావడంతో ఆ పార్టీ పూర్తిగా అగమ్యగోచర స్థితిలోకి జారుకుంది. పైగా కొత్త చేరికలు లేవు. కేంద్ర ప్రభుత్వం వారి ఆదాయ వనరులను పూర్తిగా కట్టడి చేయడంతో వారి కష్టాలు మరింతపెరిగాయి. ప్రజాసంఘాలు, కవర్ సంఘాలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఉక్కుపాదం మోపడంతో, నిఘా సంస్థలు ఆధునిక పద్ధతులు అనుసరిస్తూ సమాచార సేకరణను వేగవంతం చేస్తూ సరైన సమయంలో, సరైన పద్ధతిలో కట్టడి చేయడానికి దాడులు జరపడానికి సిద్ధమవడంతో పూర్వమున్న వెసులుబాటుమావోలకు మృగ్యమైంది. ఇట్లా అన్ని వైపుల నుంచి ప్రభుత్వం కమ్ముకు రావడంతో కామ్రేడ్ల కాళ్లు, చేతులు ఆడకుండా పోయాయి. ఓ రహస్యపార్టీకిది బలమేనని వాదించే వారున్నప్పటికీ వర్తమాన పరిస్థితుల్లో అలా ఏమి కనిపించడం లేదు. ఎంత రహస్య పార్టీ అయినప్పటికీ పూర్తిగా అడవులకు, అరణ్యాలకు అంకితమైతే కుదరదు కదా? ఛత్తీస్‌గఢ్ సుకుమాజిల్లాలోని అడవుల్లో కొన్ని కార్యక్రమాలను పరిమితమైతే ఏమిటి ప్రయోజనం? ఇప్పటికే బస్తర్ అడవుల్లో మావోలను కట్టడి చేసేందుకు పూర్తి శిక్షణ పొందిన ఆధునిక ఆయుధాలు, ఇతర సాధన సంపత్తిలో సిఆర్‌పిఎఫ్ బలగాలు వేలసంఖ్యలో మోహరించాయి. ఆయా రాష్ట్రాల పోలీసులు, నక్సల్స్, వ్యతిరేక ప్రత్యేక దళాలు సరేసరి. వామ పక్ష తీవ్రాద ప్రభావంగల ప్రాంతాల్లో ప్రభుత్వం దశాబ్దాలుగా అనేక అభివృద్ధిపనులు, మౌలిక సదుపాయాల కల్పనకు



*స్వాతంత్ర్య అమృతోత్సవాలు వజ్రోత్సవాలు జరుగుతున్న విషయాన్ని సైతం పట్టించుకోకుండా తాము పట్టిన కుదేలుకు మూడేకాళ్లు అన్న చందంగా 150 ఏళ్ల క్రితపు పరాయి దేశపు సిద్ధాంతాల్ని ఈ దేశంలో ముఖ్యంగా ఆదివాసీ సమాజంపై రుద్దాలని ప్రయత్నించడం, ఆయుధాలతో గద్దించడం ఏమేరకు సబబు అవుతుంది? హేతుబద్ధమనిపించుకుంటుంది? జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల్ని మావోలు పట్టించుకోవలసిన పనిలేదా? ప్రపంచంలో ఏ మూలనైనా వారికి అనుకూల పరిస్థితి కనిపిస్తోందా? లేదు. మరి అలాంటప్పుడు అమాయకుల ఇంత ప్రాణనష్టం, ఆస్తినష్టం విధ్వంసం అవసరమా? అందరూ ఆలోచించాల్సి న అంశమిది. కాదంటారా?*

ప్రాధాన్యత ఇస్తోంది. ఆ పథకాల ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆదివాసీలు, ఇతరులు వాటిని అందుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నయారామ్‌పూర్‌గాని, బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్ తదితర నగరాలను సామాజిక మాధ్యమాల్లో తిలకిస్తే దేశంలోని మిగతా నగరాలకు పట్టణాలకు ఏమి తేడా కనిపించదు. ప్రధాన నగరాలలోని అన్ని వసతులు, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, దేవాలయాలు, యాత్రాస్థలాలు, సాంస్కృతి వేదికలు, కంప్యూటర్ శిక్షణా కేంద్రాలు, ఐటి సంస్థలు సజావుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి మావోయిస్టుల భావజాలానికి ప్రాసంగికత ఎక్కడిది? తెలంగాణలోని హైదరాబాద్ ద్వితీయశ్రేణి నగరాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఎపిలోని విశాఖ, విజయవాడ, తిరుపతి, కర్నూలు లాంటి చోట్ల మావోయిస్టుల ప్రభావం ఎలా ఉందో ఛత్తీస్‌గఢ్ నగరాల్లో, పట్టణాల్లోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడే ఎక్కువ మంది ప్రజలు నివసిస్తున్నా కేవలం దండకారణ్యంలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివాసీలు తమకు మద్దతు ఇస్తున్నారని భావిస్తూ మొత్తం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ తమ ఇలాకా అన్నట్టు ప్రచారం చేస్తూ ప్రజల్ని మభ్యపుచ్చితే ఎలా? తమ పార్టీకి మద్దతునిస్తున్నారని చెప్పే ఆదివాసీలు నిరక్షరాస్యులు. వారికి ఇప్పుడు కావలసింది సిద్ధాంత పాఠాలు కాదు. అక్షర జ్ఞానం, లోకం పోకడ తెలియాలి. వీటికి దూరంగా పెడుతూ మావోలు తమ రాజ్యాధికార కాంక్ష నెరవేర్చుకోవడం కోసం వారిని సమిధల్ని చేయడం సమంజసమవుతుందా? 21వ శతాబ్దంలో ఇది ఆహ్వానించదగ్గ అంశమేనా? ఒకవైపు ఘనబోనాంతరాలు దద్దరిల్లేలా దేశ స్వాతంత్ర్య అమృతోత్సవాలు వజ్రోత్సవాలు జరుగుతున్న విషయాన్ని సైతం పట్టించుకోకుండా తాము పట్టిన కుదేలుకు మూడేకాళ్లు అన్న చందంగా 150 ఏళ్ల క్రితపు పరాయి దేశపు సిద్ధాంతాల్ని ఈ దేశంలో ముఖ్యంగా ఆదివాసీ సమాజంపై రుద్దాలని ప్రయత్నించడం, ఆయుధాలతో గద్దించడం ఏమేరకు సబబు అవుతుంది? హేతుబద్ధమనిపించుకుంటుంది? జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల్ని మావోలు పట్టించుకోవలసిన పనిలేదా? ప్రపంచంలో ఏ మూలనైనా వారికి అనుకూల పరిస్థితి కనిపిస్తోందా? లేదు. మరి అలాంటప్పుడు అమాయకుల ఇంత ప్రాణనష్టం, ఆస్తినష్టం విధ్వంసంఅవసరమా? అందరూ ఆలోచించాల్సి న అంశమిది. కాదంటారా? ●

# ట్రాక్టర్ ట్రాలీ సహా నదిలో పడి 10 మంది గల్లంతు



**హార్డోయి(యుపి),ఆగస్టు 27:** 20 మందికిపైగా రైతులతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ట్రాలీతోసహా నదిలోకి పడిపోయిన ఉదంతం యుపిలో చోటుచేసుకుంది. రాష్ట్రంలోని హార్డోయి జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ఈసంఘటనలో 13 మంది ఈదుకుంటూ ఒడ్డుకుచేరుకోగా ఇతరుల ఆచూకీకోసం గ్రామస్తులు, సిబ్బంది శ్రమిస్తున్నారు. ఈదుకుంటూ ఒడ్డుకు వచ్చినవారు మరో ఆరుగురు తమ వెంట వచ్చినవారు కనిపించడంలేదని గుర్తించారు. అయితే ట్రాలీలో కనీసం రెండుడజన్లమందికిపైగా రైతులున్నారని జిల్లా మేజిస్ట్రేట్ అవినాష్‌కుమార్‌కు తెలిపారు. దీన్నిబట్టిచూస్తే ఆచూకీ గల్లంతయినవారు సుమారు 10మందికిపైగా ఉంటారని అంచనా. సమీపంలోని మండిలో వారి దోసకాయల పంటను విక్రయించుకుని తమ ఇళ్లకు తిరిగి వెళుతున్నారు. పాలి ప్రాంతంలోని గార్రా నదిపై ఉన్న వంతెనపై ప్రయాణిస్తుండగా ట్రాక్టర్ చక్రాల్లో ఒకటి వంతెన పక్కనే ఉన్న ప్రాంతానికి ఎగబాకింది. రైలింగ్‌ను ఢీకొట్టి ట్రాలితోపహా ప్రయాణీకులు మొత్తం నదిలోకి పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ఈతగాళ్లను పిలిపించామని, వాహనాన్ని వెలికి తీయాల్సి ఉందని, క్రేన్లను కూడా రప్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నది దిగువభాగంలో కూడా వలలు ఏర్పాటుచేసామని, వంతెనల కింద ట్రాక్టరును గుర్తించేవిదంగా ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బందిని పిలిపించామని, గల్లంతయిన వారిని గుర్తించేందుకు అన్ని ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆప్రాంతం అంతా కూడా మృతుల కుటుంబాల రోదనలతో నిండిపోయింది.

# కర్ణాటక విద్యావ్యవస్థ అవినీతిపై ప్రధాని మోడీకి ఫిర్యాదు

## 1300 స్కూళ్ల యాజమాన్యసంఘాలు ఘాటుగా లేఖ



**బెంగళూరు,ఆగస్టు 27:** కర్ణాటకలోని 1300 విద్యాసంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు సంఘాలు విద్యా మంత్రిత్వ శాఖలో అవినీతి పెచ్చుమీరిందని తక్షణమే జోక్యం చేసుకుని విచారణ జరిపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖరాసాయి. రాష్ట్రంలోని బసవరాజ్ బొమ్మై ప్రభుత్వం పూర్తిగా అవినీతితో నిండి పోయిందని వారు ఆరోపించారు. అసోసియేటెడ్ మేనేజ్‌మెంట్స్ ఆఫ్ ప్రైమరీ అండ్ సెకండరీ స్కూల్స్, రిజిస్టర్డు అన్ ఎయిడెడ్ ప్రైవేటు స్కూలు యాజామాన్యాల సంఘం ప్రధానిమోడీకి లేఖరాస్తూ తక్షణమే జోక్యంచేసుకుని తమను ఈ లంచాల బాధనుంచి తప్పించాలనికోరారు. రాష్ట్ర విద్యాశాఖలో గుర్తింపు ధృవీకరణపత్రాలు జారీ చేసేందుకు భారీ ఎత్తున ముడుపులు గుంజు తున్నారన్నారు. అశాస్త్రీయంగాను, హేతుబద్ధం కాని విధంగా, వివక్షతో విద్యాశాఖ నిండి పోయిందని, కేవలం ప్రైవేటుతు విద్యాసంస్థలు, అన్ ఎయిడెడ్ స్కూళ్లకు మాత్రమే లెక్కలేని నిబంధనలు అమలుచేస్తున్నారని ఆలేఖలో వెల్లడించారు. రాష్ట్ర విద్యామంత్రి బిసి నగేష్‌కు లెక్కలేనన్నిసార్లు ఫిర్యాదులు, విజ్ఞాపనలుచేసినా ఇప్పటికీ స్పందించలేదని, వెంటనే విద్యామంత్రి రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. రాష్ట్రవిద్యావ్యవస్థలో నెలకొని ఉన్న ఈ అవినీతి పీడను వెంటనే నిర్మూ లించాలని, ప్రస్తుతం వ్యవస్థ మొత్తం సమస్యలతో నిండిపోయిందని వారు ప్రధానికి రాసిన లేఖలో వెల్లడించారు. ఇద్దరు బిజెపి మంత్రులే వాస్తవానికి బడ్జెట్‌స్కూళ్లకు నష్టంకలిగిస్తున్నారని, వాస్తవానికి ఈస్కూళ్లే విద్యను వాణిజ్యంగామార్చివేసాయని మరింతగా ఇన్వెస్టర్లను ఆహ్వానించి ఫీజులు పెంచి తల్లితండ్రులకు భారం పెంచుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం సూచించిన పాఠ్యపుస్తకాలు ఇప్పటికీ స్కూళ్లకు చేరుకోలేదని, కొత్త విద్యాసంవత్సరం ప్రారంభిస్తున్నా పాఠ్యపుస్తకాలు రాలేదన్నారు. విద్యామంత్రి ఈ కఠిన నిబంధనలను సరళీకృతంచేసి ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు అమలుచేసేందుకు వీలయ్యే నిబంధనలు అమలుచేయాలని సూచించారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లితండ్రులకు మరింత భారం పెరుగుతుందని వారన్నారు. కర్ణాటక విద్యాశాఖ లావాదేవీలు మొత్తంపై విచారణ జరిపించాలని వారుకోరారు.

## ప్రపంచదేశాల్లో 60.52 కోట్లకుపెరిగిన వైరస్‌బాధితులు

### 64.86 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, ఆగస్టు 27:** ప్రపంచదేశాల్లో కరోనా రోజురోజుకూ పెరుగుతోంది. గత ఒక్కరోజులోనే 4.13 లక్షలమంది వైరస్ బారినపడ్డారు. ప్రతి పదిలక్షల జనాభాలో 77,642మందికి వైరస్‌సోకి వారిలో 832 మంది చనిపోయారు. ప్రపంచదేశాల్లో శనివారం నాటికి 60.52 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 64.86 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 58.01 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.85 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.08 కోట్లమంది వైరస్ బారినపడి 19 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 21.42 కోట్లవరకూ ఉన్నాయి. మరో 47.41 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. వీరుకాకుండామరో 9328 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.39 కోట్లమందికికరోనాసోకి 15.21 లక్షలమంది చనిపోయారు. 9372 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.73 కోట్లకుపైగా ఉంటే మరో 50.62 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.22 కోట్లమందికి వైరస్‌సోకి 14.64 లక్షలమంది చనిపోయారు. మరో 13,024 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.34 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. మరో 10,545 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.29 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.09 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు.

ఇక ప్రపంచంలో ఉన్న 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.21 కోట్లకు కేసులు పెరిగాయి. వారిలో 19,209 మంది చనిపోయారు. రికవరీలు 1.18 కోట్లవరకూ ఉంటే మరో 2,42,562 మంది ఇప్పటికీ వైరనస్‌తో ఆసుపత్రుల్లో సతమతం అవుతున్నారు.

## ట్రయల్ రన్‌లో గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించిన వందేభారత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** దేశీయంగా అభివృద్ధి చేసిన సెమీ హైస్పీడ్ రైలు అయిన వందేభారత్ దుమ్మురేపింది. తాజాగా నిర్వహించిన ట్రయల్ రన్‌లో గంటకు 180 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని నమోదు చేసింది. దీనికి సంబంధించిన వీడియోలను రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. 2019లో తొలి వందేభారత్ రైలు దేశంలో అందుబాటులోకి వచ్చింది. న్యూఢిల్లీ, వారణాసి మార్గంలో దీన్ని తొలుత అందుబాటులోకి తీసుకొచ్చారు. ఢిల్లీ, వైష్ణోదేవీ మార్గంలో రెండో రైలును ప్రవేశపెట్టారు. తాజాగా కోటా నగ్దా సెక్షన్‌లో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 180 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకున్నట్లు కేంద్రమంత్రి తన ట్విటర్‌లో పోస్ట్‌చేశారు. రైలువేగాన్ని కొలిచే స్పీడో మీటర్ యాప్‌ను స్మార్ట్‌ఫోన్‌లో ఆన్‌చేసి దాన్ని రైలు విండో పక్కన పెట్టి వీడియోను చిత్రీకరించారు. ఓ దశలో రైలు 183 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకోవడం ఆ వీడియోలు కనిపించింది. అంత వేగంతో వెళుతున్నా పక్కనే ఉన్న మంచినీళ్ల గ్లాసు పెద్దగా కుదుపులకు లోనుకాకపోవడం విశేషం. ఈ తరహా రైళ్లు త్వరలో దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయి. రాబోయే మూడేళ్లలో 400 వందే భారత్ రైళ్లను తీసుకురానున్నట్లు 2022 బడ్జెట్‌లో కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌పిపి స్వతంత్రంగానే పోటీ

### మేఘాలయ సిఎం కోన్రాడ్ సంగ్మా



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** మేఘాలయలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) మరే ఇతర పార్టీలతో పొత్తులు ఏర్పాటుచేసుకోదని, ప్రస్తుతం ఎన్‌డిఎలో కకేంద్రంలో మాత్రం భాగస్వా మిగా ఉం టుందని ముఖ్య మం త్రి కోన్రాడ్‌సంగ్మా వెల్లడించారు. ఈ రెండుపార్టీలు సిద్ధాంతపరంగా అనేక విషయాల్లో వేరువేరు అభిమతాలతో ఉన్నాయన్నారు. మేఘాలయలో ఎన్నికలు వచ్చే ఏడాది తొలినాళ్లలోనే జరగాల్సి ఉంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు మరే ఇతర పార్టీతోను అవగాహనకు రాబోమని, పొత్తులు కూడా ఉండవని బిజెపి మరేఇతర పార్టీతోకలిసి పోటీకి రామని స్వతంత్రంగానే పోటీచేస్తామని ఎన్‌పిపి అధినేత వెల్లడించారు. చత్తీస్‌ఘర్, ఒడిశాల్లోకూడా ఎన్‌పిపి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తుందని సంగ్మా వెల్లడించారు. ప్రస్తుతంఎన్‌పిపి కేవలం మేఘాలయ, నాగా లాండ్, త్రిపుర, మిజోరమ్, అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలపైనే ఫోకస్‌పెట్టిందన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మేఘాలయలో ఎన్‌పిపి స్వతంత్రంగా పోటీచేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తర్వాత నిలిచిన ఎన్‌పిపి బిజెపితో పొత్తులు ఏర్పాటుచేసుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇద్దరు ఎమ్మెల్యేలతోనే బిజెపి ఎన్‌పిపి ఆధ్వర్యంలోని మేఘాలయ ప్రభుత్వంలో 2018నుంచి మిత్రపక్షంగా కొనసాగుతోంది.

## మునావర్ ఫరూకీ షో నిర్వహణకు అనుమతి నిరాకరణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** స్టాండప్ కమెడియన్ మునావర్ ఫరూఖీ షోకు ఢిల్లీపోలీసులు అనుమతినిరాకరించారు. మతవిద్వేషాలు పెచ్చుమీరే అవకాశం ఉండటంతో షో నిర్వహణకు అనుమతులు ఇవ్వలేదు. ఢిల్లీ పోలీస్ జాయింట్ కమిషనర్ ఒపి మిశ్రా మాట్లాడుతూ 28వ తేదీ షోనిర్వహించుకునేందుకుగానునిర్వాహకులు తమను ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసారని, మధ్యఢిల్లీజిల్లాలోని ఆడిటోరియంలో షోనిర్వహిస్తామని కోరారని అయితే అందుకు దరఖాస్తులు కూడా ఆన్‌లైన్‌లోనే పంపించారని తెలిపారు. అయితే సెంట్రల్ జిల్లాపోలీసులనుంచి అందిన నివేదికనుచూస్తే మతసామరస్యం దెబ్బతినే ప్రమాదం ఉందని అందువల్లనే మునావర్‌షోకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ముందురోజే విశ్వ హిందూ పరిషత్ ఢిల్లీపోలీసులకు కమిషనర్ సంజయ్ అరోరాకు ఫిర్యాదులుచేసింది. మునావర్‌షోను రద్దుచేయాలని కోరింది. భాగ్యనగర్‌లో ఈ షోవల్ల మతవిద్వేషాలు మరింతపెరుగుతాయని, మునవార్ హిందూ దేవుళ్లపై వేస్తున్న ఛలోక్తులు అసభ్యంగా ఉన్నాయని వాదించారు. ఈ షోను రద్దుచేయనిపక్షంలో విహెచ్‌పి, భజరంగ్‌దళ్ నిరసనప్రదర్శనలునిర్వహిస్తాయని హెచ్చరించారు.

## విదేశాలకు వెళ్లకూడదని మహిళలపై తాలిబన్ల ఆంక్షలు

**కాబూల్, ఆగస్టు 28:** ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల నిరంకుశ పాలన కొనసాగుతోంది. మహిళలపై ఇప్పటికే అనేక ఆంక్షలు విధించిన ఆఫ్ఘన్ ఛాందస వాద పాలకులు, తాజాగా విద్యార్థినులపై హుకుం జారీ చేశారు. ఆఫ్ఘనిస్తాన్ అమ్మాయిలను విదేశాల్లో చదివేందుకు అంగీకరించబోమని, వారు కాబూ ల్ దాటి వెళ్లరాదని హెచ్చరించారు. అదే సమయంలో అబ్బాయిలు విదేశాల్లో చదవడంపై తాలిబన్లు ఎలాంటి ఆంక్షలు విధించలేదని తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా సేనలు వెనుదిరిగిన తర్వాత 2021 సెప్టెంబరులో ఆఫ్ఘనిస్తాన్ పౌర ప్రభుత్వాన్ని కూల్చివేసిన తాలిబన్లు పాలనా పగ్గాలు చేపట్టారు. వచ్చీ రావడంతోనే తమదైన ముద్ర వేస్తూ మహిలపై పలు ఆంక్షలు విధించారు. మహిళలు తమ ఇల్లు దాటి వచ్చి పనిచేయడంపై నిషేదాజలు ప్రకటించారు.

## పిల్లల ఏడుపుతో తండ్రి వయసు తెలిసిపోతుంది

### తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** సాధారణంగా అందరూ శిశువుల ఏడుపు ఒకే విధంగా ఉంటుంది. కాబట్టి ఆ ఏడుపులను ఎవరూ పెద్దగా పటించుకోరు,. పాప ఏడుపును బట్టి తండ్రి వయస్సు తెలిసిపోతుందని ఓ అధ్యయనం తెలిపింది. ఇప్పుడు ఈ పరిశోధన అందరిలో ఆశ్చర్యం కలిగిస్తోంది. తండ్రి వయస్సు, పిల్లల ఏడుపు ఒకదానికొకటి సంబంధం కలిగి ఉన్నాయని తాజా అధ్యయనం వివరించింది. శిశువు యొక్క వాయిస్ శరీర బరువు, పెరుగుదలను ఎలా ప్రభావితంచేస్తుందో తెలుసుకోవడానికి అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. శిశువుల ఏడుపు పిల్లల అభివృద్ధికి సూచికగా పనిచేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. శిశువు మార్చబడిన ఏడుపు ఆటిజం స్పెక్ట్రమ్ రుగ్మత, ఇతర న్యూరో డెవలప్‌మెంటల్ డిజార్డర్‌ల ప్రమాదాన్ని సూచిస్తుంది. ఇటీవలి కాలంలో వయసు పైబడిన తర్వాత వివాహాలు చేయడం వల్ల పిల్లల ఎదుగుదలపై కూడా ప్రభావం పడుతోంది. పిల్లలు వేరే టోన్‌లో ఏడిస్తే, పిల్లలకు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉండవచ్చని అధ్యయనం తెలిపింది. నరాల బలహీనత కూడా ఉండవచ్చని అంటున్నారు. ఇది కాకుండా, పిల్లల బరువు కూడా తక్కువగా ఉంటుంది. టోహోకు యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ నోరికో ఒహ్సుమీ నేతృత్వంలోని పరిశోధన బృందం దీనిపై అధ్యయనం చేసింది. పెద్దవయసులో తండ్రికి పుట్టిన శిశువు స్వరం ఎలుకను పోలి ఉంటుంది. అలాగే చిన్నవాడికి పుట్టిన బిడ్డ స్వరంలో కూడా తేడా కనిపించింది. కుక్కను దాని కుక్కపిల్ల నుంచి వేరు చేసిన తర్వాత, పిల్లలు ఒక విధంగా కేకలు వేస్తాయి. ఈ శబ్దాలు విన్న తల్లి పిల్ల దగ్గరకు పరిగెత్తుతుంది. ఎలుకల ప్రవర్తన మనుషుల మాదిరిగానే ఉంటుంది.

## సోనాలి నిందితులపై డ్రగ్స్‌కేసు

### డ్రగ్‌డీలర్, రెస్టారెంట్ ఓనర్ల అరెస్టు



**పనాజి,ఆగస్టు 27:** టిక్‌టాక్‌స్టార్, హర్యానా బిజెపి మహిళానేత సోనాలి ఫొగట్ హత్యకేసులో పోలీసులు మరో డ్రగ్స్ కేసును కూడా నమోదుచేసారు. ఇప్పటివరకూ ఇద్దరు సహాయకులతోపాటు మరో ఇద్దరిని అరెస్టుచేసారు. ఇప్పటికే ఫొగట్ మృతిపై హత్యకేసునమోదుచేసినన పోలీసులు డ్రగ్స్‌కేసును కూడా ఆమె ఇద్దరు సహాయకులపై నమోదుచేసారు. తాజాగా రెస్టారెంట్ కర్లీస్ యజమాని ఎడ్విన్ న్యూన్స్, ఒక డ్రగ్ డీలర్ దత్తప్రసాద్ గావోంకర్‌లను అరెస్టుచేసారు. ఫొగట్‌కు సహచరునిగా వ్యవహాతిస్తున్న సుధీర్ సాంగ్వాన్,సుఖ్‌వీందర్‌సింగ్‌లను ముందురోజే అరెస్టుచేసారు. వారిని పదిరోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతించారు. వీరిద్దరూ కూడా దత్తప్రసాద్‌నుంచే తాము డ్రగ్స్ కొనుగోలుచేసినట్లు వివరించారు. ఇప్పటివరకూ పోలీసులు ఈకేసులో 25 మందికిపైగా విచారించారు. హోటల్ స్టాఫ్, రిసార్టు, ఆసుపత్రి మొత్తం అన్నిచోట్లాకూడా ఈకేసుపై వాకబుచేసారు. రెస్టారెంట్‌కమ్ నైట్‌క్లబ్‌గా ఉన్న కర్లీస్ అంజునాబీచ్ ఒడ్డున ఉంది. అక్కడే ఆమెకు బలవంతంగా మత్తు కలిపిన డ్రింక్‌ను తాగించినట్లు సాంఘ్వాన్, సింగ్ ఇద్దరూ అంగీకరించారు. అలాగే సెక్యూరిటీ కెమేరాల రీడింగ్‌లోకూడా వారిద్దరూ ఉన్నట్లు తేలింది. డ్రింక్ తాగిన తర్వాత ఆమె సొంతంగా నడవలేనిపరిస్థితి ఉంది. ఆ తర్వాత గ్రాంట్ లియోన్నీ హోటల్‌కు ఆమెను సాంగ్వాన్ తీసుకువెళ్లాడు. విచారణాధికారులు సుధీర్ ఒక్కడే సోనాలికి ఈ డ్రింక్‌ను బలవంతంగా తాగించాడని పోలీసులు ధృవీకరించారు. సాంగ్వాన్‌సాయంతోనే ఆమె రెస్టారెంట్‌ను వీడి వెళుతున్నట్లు విడియోరికార్డు అయినట్లు పోలీసులు తెలిపారు. మొత్తంగాచూస్తే సోనాలి హత్యకేసు ఇపుడు పలు మలుపులు తిరుగుతోంది. అటు కుటుంబసభ్యుల డిమాండ్‌తోపాటు ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ జోక్యం కూడా కేసు త్వరిత గతిన విచారణకు దోహదంచేస్తోంది.

## అణుబాంబులతో మా విమానాలు రెడీ

### రష్యాకు మద్దతుగా రంగంలోకి బెలారస్



**మాస్కో, ఆగస్టు 27:** ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఇప్పుడిప్పుడే సమసిపోయేలా లేదు. రష్యా భద్రతకు ముప్పు వాటిల్లే నిర్ణయాలు తీసుకుంటుందని ఉక్రెయిన్‌పై దాడికి దిగిన రష్యాకు వ్యతిరేకంగా అమెరికాతో పాటు నాటో దేశాలు పావులు కదిపాయి. ఇప్పుడు ఈ యుద్ధం కాస్తా అంతర్జాతీయంగా పలు దేశాల మధ్య ఘర్షణలను మరింత పెంచుతున్నాయి. ఈ క్రమంలోనే బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో సంచలన వ్యాఖ్యలుచేశారు. అణ్వాయుధాలను మోసుకుపోవడానికి తమ సైన్యం ఎస్‌యు-24 యుద్ధ విమానాలను రెడీ చేసిందని పేర్కొన్నారు. ఉక్రెయిన్ దండయాత్రకు ముందు బెలారస్ తమ మిత్ర దేశపు రష్యన్ దళాలకు అతిథ్యం ఇచ్చింది. అయితే అప్పటికి ఆ దేశం అణ్వాయుధాలను కలిగి లేదు. కాగా పొరుగున ఉన్న పోలాండ్ నుంచి సంభావ్య ముప్పు పొంచి ఉన్నట్లు బెలారస్ ప్రకటించింది. అదే విషయాన్ని ప్రస్తావిస్తూ, ఒక వైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు, మరోవైపు నాటోకు కూడా మిత్రుడైన లుకాషెంకో కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ దేశాలు ఉద్రిక్తతలను తీవ్రతరం చేయడానికి ప్రయత్నిస్తే, హెలికాప్టర్లు, విమానాలు కూడా వారిని రక్షించవని అర్థం చేసుకోవాలి అని పేర్కొన్నారు. 'బెలారస్‌తో శత్రుత్వం పెంచుకోడం మంచి ఆలోచన కాదు. ఎందుకంటే, మేము కూడా అణ్వాయుధాలను కలిగి ఉన్న యూనియన్ స్టేట్. అలా చేస్తే పరిస్థితి మరింత తీవ్రతరం అవుతుంది. పశ్చిమ దేశాలు సమస్యలను సృష్టించడం ప్రారంభిస్తే, ప్రతిస్పందన వెంటనే ఉంటుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. 'మేము అర్థరహితంగా మాట్లాడుతున్నామని మీరు అనుకుంటున్నారా? అంతా సిద్ధంగా ఉంది' అంటూ లుకాషెంకో చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం మధ్యలో ఇప్పుడు లుకాషెంకో చేసిన హెచ్చరిక వ్యాఖ్యలు మరింత దుమారం రేపుతున్నాయి.

## 600 పేజీలతో నివేదిక.. సిఎం స్టాలిన్ చేతికి జయలలిత రిపోర్టు

**చెన్నై, ఆగస్టు 27:** తమిళనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత మృతిపై అనుమానాలు వ్యక్తమైన విషయం విదితమే. ఈ క్రమంలో జయలలిత మృతిపై ఆర్ముగ స్వామి కమిషన్ నివేదిక కీలకంగా మారింది. కాగా జయలలిత మృతిపై రిటైర్డ్ జడ్జి ఆర్ముగ స్వామి తన నివేదికను సిఎం స్టాలిన్‌కు అందచేశారు. 600 పేజీలతో కమిషన్ రిపోర్టును తయారుచేసింది. ఇక కమిషన్ ఏర్పాటైన ఐదేళ్ల తర్వాత నివేదిక అందించడం విశేసం. అయితే 2016 సెప్టెంబర్ 22వ తేదీన జయలలిత ఆసుపత్రిలో చేరారు. 2016 డిసెంబర్ 5వ తేదీన ఆమె తుదిశ్వాస విడిచారు. కాగా జయలలిత మరణం వెనుక గల కారణాలు తెలుసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వం 2017 సెప్టెంబర్‌లో మాజీ జడ్జి జస్టిస్ ఆర్ముగ స్వామి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

కాగా ఈ కమిషన్ ఐదేళ్ల కాలంలో జయలలిత సహచరులు, బంధువులు, అధికారులు, మాజీ మంత్రులను విచారించింది. కమిషన్ పరిశీలించిన 75 మంది సాక్ష్యులలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, చెన్నై అపోలో ఆసుపత్రి వైద్యులు, విధుల్లో ఉన్న చెన్నై పోలీసులు ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 9,520,మృతులు 41 మంది

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,98,696

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ఆగస్టు27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,520కేసులు నమోదయ్యాయి.41మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,98,696కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,83,788మంది కోలుకోగా 87,311మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,556కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నారు.



## సరిహద్దుల్లో చొరబాటు దారుడి అరెస్ట్

**శ్రీనగర్,ఆగస్టు 27:** జమ్ములోని అంతర్జాతీయ సరిహద్దుల్లో పాకిస్తాన్‌వైపునుంచి చొరబడేందుకు యత్నించిన ఒక మిలిటెంట్‌ను బిఎస్ఎఫ్‌జవాన్లు పట్టుకున్నారు. జమ్ములోని ఆర్నియా సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తున్న పాక్‌లోని సియాల్‌కోట్ మిలిటెంట్‌ను హెచ్చరికలుచేసి తమ అదుపులోకి తీసుకున్నారు. మహమ్మద్ షాబాద్ అనే 45 ఏళ్ల మిలిటెంట్‌ను అదుపులోనికి తీసుకున్న బిఎస్ఎఫ్ జవాన్లు ఆతనివద్ద ఎలాంటి అనుమానిత సమాచారం, సామగ్రి ఏదీ లేదని తెలిపారు. అలాగే ఈనెల 25వ తేదీ జమ్ములోని సాంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దుల్లో మత్తు అక్రమరవాణాను పట్టుకున్న సరిహద్దు భద్రతా బలగాలు ఎనిమిది కిల్లో గంజాయిని స్వాధీనంచేసుకున్నారు. ఈ సందర్భంగా చొరబాటు దారుడిపై కాల్పులు జరపగా గాయ పడ్డాడు. అయితే మళ్లీ పాక్‌వైపు వెళ్లిపోయాడు.

## రూ.5,500 కోట్లు ఖర్చు పెట్టి 277 మంది ఎమ్మెల్యేలను కొన్నారు: బిజెపిపై కేజ్రీవాల్ ఫైర్




**న్యూఢిల్లీ,ఆగస్టు 27:** బిజెపిపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఇప్పటి వరకు ఇతర పార్టీలకు చెందిన 277 మంది ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలుచేసిందని ఆయన ఆరోపించారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.20 కోట్ల చొప్పున బిజెపి చెల్లించిందని తెలిపారు. ఈ ఎమ్మెల్యేలను కొనడానికి బిజెపి రూ.5,500 కోట్లను ఖర్చు చేసిందని అన్నారు. ఇతర పార్టీ టిక్కెట్లపై గెలిచిన ఈ ఎమ్మెల్యేలు డబ్బులకు అమ్ముడుపోయి బిజెపిలో చేరిపోయారని విమర్శించారు. ఎమ్మెల్యేలను పశువులను కొన్నట్టుగా బిజెపి కొనడంతోనే దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోయిందని కేజ్రీవాల్ అన్నారు. ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి ఉపయోగించిన సొమ్మంతా సామాన్యుల నుంచి వసూలు చేసిందేనని, అందుకే ద్రవ్యోల్బణం పెరిగిందని అన్నారు. ద్రవ్యోల్బణం పెరిగిపోవడంతో దేశంలో సామాన్యుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ఆపరేషన్ ఆకర్ష్ దేశవ్యాప్తంగా కొనసాగుతోందని కేజ్రీవాల్ అన్నారు. ఇటీవలే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేశారని, ఇప్పుడు ఝార్ఖండ్‌పై దృష్టిని సారించారని విమర్శించారు. ఢిల్లీలపై కూడా వారు కన్నేశారని దుయ్యబట్టారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పెద్ద కుట్రకు తెరతీశారని విమర్శించారు.

మరోవైపు తాజాగా తన నివాసంలో కేజ్రీవాల్ నిర్వహించిన సమావేశానికి ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడం సందేహాలకు తావిస్తోంది. ఇంకోవైపు 40 మంది ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి టార్గెట్ చేసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. బిజెపి తమను సంప్రదించిందంటూ 12 మంది ఆప్ ఎమ్మెల్యేలు చెప్పడం కలకలం రేపుతోంది. తమ పార్టీకి చెందిన 40 మంది ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి రూ.800 కోట్లను కేటాయించిందని కేజ్రీవాల్ మండిపడ్డారు.

## రోడ్డు మీద కుస్తీ పట్టిన బల్లులు

### అరగంట ట్రాఫిక్ జామ్

**బ్యాంకాక్, ఆగస్టు 27:** కుక్కపిల్లలో, పిల్లులో కొట్టుకోవడం అప్పుడప్పుడూ చూస్తూనే ఉంటాం. కొన్నిసార్లు ఓ జంతువు మరో జంతువు వెంటపడుతూ పరుగెత్తడమూ కనిపిస్తుంది. కానీ రెండు భారీ పరిమాణంలోకి బల్లులు రోడ్డు మీదికి వచ్చి కొట్టుకుంటుంటే అదీ ఏడెనిమిదేళ్ల పిల్లల అంత పెద్దగా ఉండే బల్లులు అయితే వామ్మో అపిపిస్తుంది కదా. థాయిలాండ్ లో ఇటీవలే ఇలాంటి ఘటన జరిగింది. మానిటర్ లిజర్డ్స్‌గా పిలిచే భారీ రకం బల్లులు రెండు నడి రోడ్డుమీదికి వచ్చి రెజ్లింగ్ చేస్తున్నట్లుగా ఒకదాన్ని ఒకటి పట్టుకుని నిలబడిపోయి అందరినీ కంగారు పెట్టించాయి. భూమ్మీద అతిపెద్ద బల్లి జాతుల్లో మానిటర్ లిజర్డ్స్ ఒకటి. తోకతో కలిపి రెండు మీటర్ల వరకు పొడవు పెరిగే ఈ రకం బల్లులు థాయిలాండ్‌లో సహజంగానే కనిస్తుంటాయి. వీటిలో మగ బల్లులు ఆధిపత్యం నిరూపించుకోవడం కోసం రెజ్లింగ్ తరహాలో పోట్లాటకు దిగడం సాధారణమే. ఈ క్రమంలోనే ఇటీవల రెండు మగ బల్లులు నడి రోడ్డుపైకి వచ్చాయి. కౌగిలించుకున్నట్లుగా గట్టిగా ఒకదాన్ని మరొకటి పట్టుకుని నిలబడ్డాయి. దీనితో దాదాపు అరగంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది.



ఒక కారులో వెళుతున్న వ్యక్తి దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతో వైరల్‌గా మారింది.



'యుగే యుగే' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, చిత్రంలో దేవిప్రసాదరావు, కళావిఎస్.జనార్ధనమూర్తి

## అగ్నితేజాల దివ్యశోభలే 'యుగే యుగే'

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఆగస్టు 27, ప్రభాతవార్త:** అక్షరాల్లోని అగ్నితేజాలతో గ్రహదోషాలు, దుర్నిమిత్తాలనూ దూరం చేసేలా లక్ష్మీనరసింహస్వామిపై ఉత్తమ వైభవంగా 'యుగే యుగే' వంటి అఖండ మంత్రమయ దివ్యత్వాన్ని అద్భుత రీతిలో రచించి, విలక్షణంగా అందించిన ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ ధన్యజీవులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా విఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. వైదిక భాషలో అనంతరూపాల నారసింహుణ్ణి అత్యద్భుతంగా అందించారని అన్నారు. 'యుగే యుగే' మహాగ్రంథ సమర్పకులు త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా విఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ శృంగేరి మహాస్వామి వారి అనుగ్రహ వాత్సల్యంతో త్వరలో మరికొన్ని ధార్మిక చైతన్యాన్ని తెలుగు భక్త ప్రపంచానికి అందస్తామన్నారు. సభను ప్రారంభించిన తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ దేవిప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేసే ప్రతి దివ్యకార్యం అక్షయ పుణ్యకార్యంగా చరిత్రకెక్కుతుందన్నారు.

## దోస్త్ ఫేజ్-2 సీట్ల కేటాయింపు

### ఫేజ్ 3 దరఖాస్తులకు చివరి తేదీ సెప్టెంబరు 12

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** డిగ్రీ ఆన్‌లైన్ సేవలకు సంబంధించి దోస్త్ రెండవ దశ సీట్లను కేటాయింపులు చేశారు. ఈ మేరకు దోస్ట్ చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి, కమిషనర్ నవీన్‌మిట్టల్‌లు శనివారం ఈ మేరకు సీట్ల కేటాయింపులను విడుదల చేశారు. అదేవిధంగా మూడవ దశ సీట్ల కేటాయింపుకు సైతం షెడ్యూల్‌ను ప్రకటించారు. రెండవ దశలో మొత్తంన 48,796 కేటాయింపులు పొందగా రెండవ దశలో 39,390 మందికి, మొదటి దశలో బెట్టర్‌మెంట్‌కు సంబంధించి 9406 కేటాయింపులు జరిగాయి. మొదటి ప్రాధాన్యత క్రమంలో 34,678 మంది, రెండవ ప్రాధాన్యత కింద 14,118 మంది ఉన్నారు. వెబ్ ఆప్షన్‌లను ఉపసంహరించుకుని, సీట్లు కేటాయింపు జరగని వారు 3809 మంది ఉన్నారు. రెండవ దశలో మొత్తం 28,220 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఆధార్ లింక్ ఓటి ద్వారా 23,581, టి యాప్ ద్వారా 1507, మీ సేవా కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా 3132 మంది ఉన్నారు. రెండవ దశలో వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసిన మొత్తం 52605 మంది ఉన్నారు. సీటు పొందిన అభ్యర్థులు దోస్‌లో లాగిన్‌లో రూ.500, గానీ రూ.1000గానీ చెల్లించి ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీటు రిజర్వు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దోస్త్ మూడవ దశకు సంబందించి రిజర్వేషన్లు, వెబ్ ఆప్షన్లు 29 నుంచి ప్రారంభంమైన సెప్టెంబరు 12వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు.



బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

## పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డిపై పార్టీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ దివంగత నేత పి.జనార్ధన్‌రెడ్డి కుమారుడు ,మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓపబ్ వద్ద మైనర్‌బాలికను అపహరించి సామూహిక అత్యాచారం చేసిన యువకుల ఘటనపై గతంలో స్పందించిన రేవంత్‌రెడ్డి ..అత్యాచార ఘటన జూబ్లీహిల్స్ పిఎస్ పరిధిలోని పెద్దమ్మ గుడి ఆవరణలో జరిగిందని ఆరోపించారు. ఈఆరోపణలపై తాజాగా స్పందించిన విష్ణువర్ధన్‌రెడ్డి నేరుగా బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దమ్మగుడి ఆవరణలో బాలికపై అత్యాచారం జరగలేదని అక్కడ ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలకు అవకాశం ఉండదన్నారు. ఈవ్యవహారంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు తప్పుఅని తనకు ఇష్టం వచ్చినట్లు రేవంత్‌రెడ్డి మాట్లాడితే సహించేంది లేదని ఆయన హెచ్చరించారు. ఆలయ పరిధిలో అత్యాచారం జరిగిందని తప్పుడు ప్రకటనలు చేసినందునే రేవంత్‌రెడ్డిపై తాను పోలీసులు ఫిర్యాదు చేశాని విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

## గణేశ నిమజ్జనాలు క్రీడామైదానాల్లో వద్దు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** నగరంలో గణేష్ నిమజ్జనాలను క్రీడామైదానాల్లో చేసేందుకునప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ఇది మంచి పద్దతి కాదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిమజ్జనాలు చేస్తే క్రీడాకారులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. అంబర్‌పేట బతుకమ్మకుంట కబ్జా అయిందన్నారు. ఇది ప్రభుత్వానికి పట్టం లేదన్నారు. అన్ని కార్యక్రమాలను 15 రోజులు తరువాత చేసుకోవాలని, ఈ 15 రోజులు క్రీడాకారులు ఏంచేయాలంటూ ప్రశ్నించారు. నగరం చుట్టు పక్కల ఉన్న చెరువులలో నిమజ్జన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రచారం కావాలంతే అన్నారు. నగరం చుట్టుపక్కల ఉన్న చెరువులు పునరుద్దరణ చేయాలన్నారు. రామంతాపూర్ చెరువును బాగు చేయాలన్నారు. గ్రామాల నుంచి వచ్చే వినాయకులను నగరంలో అనుమతించరాదన్నారు. బతుకమ్మ కుంట కబ్జా చేసే వారికి ఫేవర్ చేస్తున్నాని, డిపిఓ ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. క్రీడి మైదానంలో కార్యక్రమాలు నిర్వహిస్తే నేనే అడ్డుకుంటా అన్నారు. నక్రీడా రంగానికి ప్రోత్సాహం మేము కలిపిస్తే మీరు చెడగొడుతున్నారన్నారు. ఎమ్మెల్యేలు ఎందుకు ఉన్నారో తెలియదన్నారు. కోర్టు ఆర్డర్ ఉందనిచెప్తున్నారు, పిల్లలు ఏం కావాలని ప్రశ్నించారు.

## నడ్డా చెప్పులు మోసే గులాం ఎవరు?

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** బిజెపి నేతలపై రాష్ట్ర మంత్రి కెటిఆర్ సెటైర్‌లు వేశారు. శనివారం బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా రాష్ట్రానికి రానున్నారు. ఈనేపథ్యంలో జెపి నడ్డా చెప్పులు మోసే గులామ్ ఎవరు అంటూ మంత్రి కెటిఆర్ ట్విట్టర్‌వేదికగా ఒక ప్రశ్నను సంధించారు. దీనికి తీవ్రమైన పోటీ ఉంటుందని ఖచ్చితంగా చెబుతున్నానంటూ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. గత కొద్ది రోజుల క్రితం అమిత్‌షాకు బండి సంజయ్ చెప్పులు అందించిన సన్నివేశాన్ని గుర్తు చేస్తూ, ఈరోజు కూడా అదే సీన్ రిపీట్ అవుతుందని ఊహిస్తున్నాను అంతేనా పాప్ క్విజ్ కూడా నిర్వహించారు.

### రామగుండం ఉద్యోగ నియామకాల్లో

# అవకతవకలపై విచారణ జరిపి.. బాధ్యులను శిక్షించాలి

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రామగుండం ఎరువుల పరిశ్రమ పునరుద్దరణకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వెయ్యి కోట్ల రూపాయలను మంజూరు చేయించి పనులు చేయించామని, గత యేడాది రామగుండం పరిశ్రమ తిరిగి ప్రారంభించారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే స్థానిక ఎమ్మెల్యే చందర్, మంత్రి కొప్పుల ఈశ్వర్‌లు కలిసి దాదాపు 800 మంది నిరుద్యోగుల నుంచి రూ.6లక్షల నుంచి రూ.15లక్షల వరకు వసూలు చేసి తాత్కాలిక ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు మీకు ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని, అవసరం అనుకుంటే ఆ ఉద్యోగాన్ని వేరే వాళ్లకు అమ్ముకోవచ్చు అంటూ నమ్మబలికారని అన్నారు. దాదాపు రూ.50కోట్ల రూపాయల ఈ ఉద్యోగాల నియామకంలో చేతులు మారాయన్నారు. అయితే ఇటీవల రాముగడం ఉద్యోగాల నియామక కాంట్రాక్ట్ మారిపోవడంతో కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ గతంలో నియమించిన వారిలో సగం మందిని తొలగించారన్నారు. దీంతో వారంత ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఈ అక్రమ తొలగింపులో తీవ్రంగా మానసికంగా ఆందోళనకు గురైన కేశవపట్నం మండలం అమ్మలపురం గ్రామానికి చెందిన హారీష్‌గౌడ్ అనే ఉద్యోగి సెల్ఫీలో వీడియోపెట్టి బావిలో దూకి ఆత్మచేసుకున్నాడన్నారు. అయితే ఆదివారం సిఎం కెసిఆర్ రామగుండం రానున్న నేపథ్యంలో హారీష్ శవానికి

### ఆత్మహత్య చేసుకున్న యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

### సిఎం కెసిఆర్‌కు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

రామగుండంలో పోస్టుమార్టం చేయకుండా కరీంనగర్‌కు తరలించి పోస్టు మార్టం చేసి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాన్నారు. అయితే ఇన్ని అక్రమాలు అవినీతి జరుగుతున్న సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్‌ల నుంచి ఎలాంటి స్పందనలేదన్నారు. అవినీతికి పాల్పడితే తన కుటుంబం అయినా జైల్లో వేస్తానంటూ ప్రగల్భాలు పలికిని కెసిఆర్ ఈ విషయంలో ఇంత జరుగుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే చర్యలు తీసుకుని మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే చందర్‌ను బర్తరఫ్ చేయాన్నారు. ఈ విషయంలో పోరాటం చేస్తునన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, నేతలు కవ్వంపల్లి సత్యనారాయణ, శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, కోమటిరెడ్డి నరేందర్, రోహిత్, సుజిత్, పైసా రవి, అంజన్‌కుమార్ యాదవ్‌లను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో బంధించారన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని, ఉద్యోగాలు తీసేసిన వారికి తిరిగి వారికి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన హారీష్‌గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలంటూ డిమాండ్ చేశారు. రూ.50లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే చందర్, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సస్పెండ్ చేసి, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ఉద్యోగాలు తొలగించిన అందరికి తిరిగి ఉద్యోగాలు ఇస్తూ ఉద్యోగ భద్రత ఇవ్వాలన్నారు. మృతుడు కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు, అరెస్టు అయిన కాంగ్రెస్ నేతలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ మొత్తం ఈ వ్యవహారంలో సిఎం కెసిఆర్ స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## 'అడవిదొంగ' చూస్తూ ఆపరేషన్ చేయించుకున్న రోగికి అభినందనలు

- రోగిని పరామర్శించేందుకు గాంధీ ఆస్పత్రికి రానున్న మెగాస్టార్ చిరంజీవి

**హైదరాబాద్ (సికిందరాబాద్), ఆగస్టు 27, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో జరిగిన అరుదైన ఆపరేషన్ పట్ల ప్రముఖ సినీహీరో మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. యాదాద్రి జిల్లాకు చెందిన మహిళా రోగి (60) మెదడులోంచి అవేక్ క్రేనియాటోమి (స్పృహలో ఉండగానే జరిపే ఆపరేషన్) ఆపరేషన్ జరిపారు. సర్జరీ చేస్తుండగా పూర్థి స్థాయిలో రోగి స్పృహలో ఉంచేందుకు డాక్టర్‌లు రోగికి ప్రశ్నలు వేస్తూ మాట్లాడిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో రోగితో నీకు ఏ సినిమా హీరో అంటే ఇష్టం, ఏ సినిమా అంటే ఇష్టం అంటూ ప్రశ్నలు అడిగారు. తనకు చిరంజీవి అంటే ఇష్టమని, అడవిదొంగ సినిమా అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. వెంటనే డాక్టర్లు ట్యాబ్‌లో అడవిదొంగ సినిమాను చూపిస్తూ సర్జరీ విజయవంతంగా పూర్తిచేశారు. కాగా పత్రికలలో వచ్చిన వార్తలను చదివి అబ్బురపడిన మెగాస్టార్ చిరంజీవి తన పిఆర్‌ఓ ఆనంద్‌ను పూర్తి వివరాలు తెలుసు కోడానికి గాంధీ హాస్పిటల్‌కు పంపించారు. ఆయన వైద్యులు, సూపరింటెం డెంట్ రాజారావును కలిసి పూర్తి వివరాలు సేకరించారు. రోగికి చిరంజీవి పట్ల ఉన్న అభిమానాన్ని రోగి తెలుపు తుండగా విడియో తీసి అప్పటి కప్పుడే చిరంజీవికి పంపారు. భావోద్వేగానికి లోనైన చిరంజీవి మహిళా రోగిని పరామ ర్శించేందుకు గాంధీ హాస్పిటల్‌ను సందర్శించ నున్నట్లు పిఆర్‌ఓ ఆనంద్ సూపరింటెండెంట్ రాజారావుకు తెలిపారు.



వైద్యులను కలిసిన మెగాస్టార్ చిరంజీవి పిఆర్‌ఒ ఆనంద్

## పర్యావరణ రక్షణకు మట్టి వినాయకులను పూజించండి

### సర్కిళ్ల వారీగా పంపిణీ కార్యక్రమాలు: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ హితం కోరి జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో మూడు లక్షల మట్టి గణేష్ ప్రతిమలను జోనల్ వారిగా పంపిణీ చేయడం కోసం సిద్ధం చేయడం జరిగిందని మేయర్ గద్వాల విజయ లక్ష్మి అన్నారు. మట్టి విగ్రహాలను శనివారం నుంచి సర్కిళ్ల వారీగా పంపిణీ కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రజల కోరిక మేరకు గణేశ ప్రతిమలను మరో లక్ష ప్రతిమలను సిద్ధం చేసి ప్రజలను ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌లను ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు.

ఆగస్టు 31వ తేది నుంచి సెప్టెంబరు 9వ తేది వరకు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులకే పూజించాలని నగర మేయర్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండలాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

**మంచి నీటి సరఫరా, సివరేజీ నిర్వహణపై దృష్టి సారించాలి**

ఈనెల 31వ తేదీ నుంచి వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంచినీటి సరఫరా, సివరేజీ నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని జలమండలి ఎండి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. శనివారం జలమండలి అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడానికి ముందే సివరేజీ ముందస్తు నిర్వహణ చర్యలు పూర్తిచేయాలన్నారు. సివరేజ్ సమస్యల తలెత్తకుండా చూడాలన్నారు. ఎయిర్‌టెక్ మిషన్‌లను రెండు షిఫ్టులలో ఉంచాలన్నారు. మ్యాన్‌హోల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉచితంగా తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## అంగన్‌వాడీ సిబ్బందికి పదోన్నతి కల్పించాలి

### కమిషనర్ దివ్యకు ప్రతినిధి బృందం వినతిపత్రం

### పదోన్నతుల్లో 50 శాతం కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలకు పదోన్నతి కల్పించాలనే డిమాండ్ తెరముందుకు వచ్చింది. ఏళ్ల తరబడి అంగన్వాడీల్లో పనిచేస్తున్నా పదోన్నతులు లేక పోవడంతో వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ వర్కర్లకు సంబంధించిన ప్రతినిధి బృందం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్యను కలిసి వినతి పత్రం సమర్పించింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 5,111 అంగన్వాడీ పోస్టుల భర్తీలో 5 సంవత్సరాల అనుభవం కలిగిన ఆయాలను పదోన్నతిపై భర్తీ చేయాలని విజ్ఞప్తి చేసింది. అలాగే అంగన్వాడీ టీచర్లను గ్రేడ్ 2 సూపర్‌వైజర్లుగా పదోన్నతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రతినిధి బృందం కమిషనర్‌ను కోరింది. వీటికి సంబంధించి వినతి పత్రం సమర్పించింది. కాగా అంగన్వాడీ ఉద్యోగుల భర్తీకి సంబంధించి వివిధ అర్హతలను మార్చుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా విద్య, వయస్సు తదితర అర్హతల్లో మార్పులు చేసింది.

విద్యా అర్హతలను పెంచడంతో పాటు, వయో పరిమితిని తగ్గించింది. ఇప్పటి వరకూ 10వ తరగతి విద్యార్హత ఆధారంగా అంగన్వాడీ టీచర్, వర్కర్ (ఆయా) పోస్టులను భర్తీ చేస్తున్నారు. అయితే కేంద్రం తీసుకున్న నిర్ణయం మేరకు ఇక నుండి ఇంటర్ విద్యార్హత తప్పనిసరిగా ఉండేలా మార్పు చేసింది. అలాగే వయోపరిమితికి సంబంధించి ఇంత వరకూ కనీసం 21 సంవత్సరాలు ఉండాలన్న నిబంధన ఉంది. అలాగే 35 ఏళ్ల వయస్సు వరకూ గరిష్ట వయోపరిమితికి అవకాశం ఉంది.

అయితే మారిన అర్హతల ప్రకారం ఇక నుండి కనీస వయోపరిమితిని 18 ఏళ్లకు తగ్గించింది. అంతేకాకుండా అంగన్వాడీ ఉద్యోగాల్లోని వారికి ఇంత వరకూ పదవీ విరమణ వయస్సు అనేది ఇప్పటి వరకూ లేకుండా ఉంది. ఇక నుండి 65 ఏళ్ల వయస్సు మించకుండా ఉండాలని స్పష్టం చేసింది. పదవీ విరమణ వయస్సు విషయంలో రాష్ట్రాలే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, అయితే ఇది 65 ఏళ్లకు మించకుండా చూసు కోవాల్సి ఉంటుంది. అదేవిధంగా అంగన్వాడీ టీచర్ల నియామకాల్లో సగం ఉద్యోగాలను ఆయాలుగా ఐదేళ్ల పాటు పనిచేసిన వారితో భర్తీ చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా అంగన్వాడీ సూపర్ వైజర్ పోస్టులకు సంబంధించి భర్తీ చేసే సమయంలో 50 శాతం పోస్టులను ఐదేళ్ల పాటు అనుభవం ఉన్న టీచర్లతో భర్తీ చేసేలా మార్పులు తీసుకువచ్చింది. అంగన్వాడీ ఉద్యోగులను పార్ట్ టైమ్ ఉద్యోగులా పరిగణిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అంగన్‌వాడీ సిబ్బంది ప్రతినిధి బృందం కమిషనర్‌ను కలవడం విశేషం.

## ఒయు సమస్యలు పరిష్కరిస్తాం

- ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యా పకుల సమస్యలు పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నామని మంత్రి కేటీఆర్ హామి నిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోషియేషన్(ఔటా) ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రొ. సూర్య ధనుంజయ్ ఫ్యానల్ ప్రొఫెసర్లు శనివారం మంత్రి కెటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఒ.యూ అధ్యాపకులు ఎదుర్కొంటున్న దీర్ఘ కాలికంగా ఉన్న పలు సమస్యలను మంత్రికి వివరించారు. ముఖ్యంగా సీపీఎస్ అమలు, పెన్షన్, అధ్యాపకుల పదవీ విరమణ పెంపు, హెల్త్‌కార్డుల జారీ, యూజీసీ వన్ టైం సీఏఎస్ లాంటిల సమస్యలను పరిష్కరించాల్సి ంచవలసిందిగా మంత్రి కేటీఆర్‌కు ప్యానెల్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిధులను కెటాయించాలని, అధ్యాపకుల పూర్వ అనుభవాన్ని, పరిశోధనలను సర్వీలో పరిగణలోకి తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు ప్యానల్ సభ్యులు పేర్కొన్నారు. ప్రొ.ధనుంజయ్ ప్యానెల్ ఎన్నికల్లో గెలిచి తమ వద్దకు రావాలని కోరినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ టీచర్స్ అసోషియేషన్ ఔటా ప్యానెల్ ప్రసిడెంట్ ప్రొ.సూర్యదనంజయ్, వైస్ ప్రసిడెంట్ గద్దం మల్లేశం, మహిళా విభాగం వైస్ ప్రసిడెంట్ ప్రొ. సరస్వతమ్మ రెడ్డి, జనరల్ సెక్రటరీ డా. సిహెచ్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ప్రొ.శశికాంత్ కులకర్తి, జాయింట్ సెక్రటరీ డా. ఎం.రాధా కృష్ణ, కోషాదికారి డా. చలమల్ల వెంకటేశ్వర్లు, డా. సాధన, డా. బి.రవీందర్‌రెడ్డి, డా. బి.శ్రీనివాస్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



ఒయు సమస్యలను మంత్రి కెటిఆర్‌కు వివరిస్తున్న ప్రొఫెసర్లు

## రామగుండంలో ఉద్యోగ అమ్మకాలు!

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజ్‌ఠాకూర్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రామంగుండంలో ఉద్యోగాలు అమ్మకాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ సీనియర్ నేత రాజ్‌ఠాగూర్ ధ్వజమెత్తారు. భూముల అమ్మకాలు, భూదిద అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మట్లాడారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి సంబందించిన కుంభంకోణం జరిగిందిని, దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నా చావుతోనైనా అందరికి న్యాయం జరుగుతుందని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. శాసనసభ్యుడి మూలంగా నిండు ప్రాణం పోయిందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకుని వెళ్లినా ప్రయోజనం లేదన్నారు. ఈ విషయంలో పీపుల్స్ వార్ హెచ్చరించిందన్నారు. ఈ విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకుని వెళ్తామని, ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే ఛలో హైదరాబాద్‌తో ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. రూ.50కోట్లు ప్రభుత్వానికి లెక్క కాదని, స్థానిక ఎమ్మెల్యే చందర్ పేరుతో మంత్రి కెటిఆర్ ప్రస్తావిస్తారని, ఈ విషయంలో మంత్రి కెటిఆర్ చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు.

## రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి జరిగిన కుంభకోణంలో సమగ్ర విచారణ జరిపించాలని పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నష్టపోయిన నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఉద్యోగం, కోల్పోయిన హారీష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. 700 మందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాముగుండం ఎరువుల ఫ్యాక్టరీ మూసేసిన సమయంలో కాంగ్రెస్ కృషితోనే మళ్లీ తెరిపించామన్నారు. ఎమ్మెల్యే చందర్ అక్రమాల మూలంగా నిండు నప్రాణం పోతుందన్నారు. దీనిని ప్రభుత్వ హత్యగా భావిస్తున్నామన్నారు. దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు ఈ విషయంలో పోరాటం చేస్తూ ఆందోళన కారులకు మద్దతు ప్రకటించిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌ను, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీను, మేడిపల్లి సత్యంలను అరెస్టు చేయడం దారుణం అని, వారిని వెంటనే విడుదల చేయాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మునుగోడు బరిలో వైఎస్సార్‌టిపి కాంగ్రెస్ రెబల్స్‌పై కన్ను?

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో వైస్సాఆర్ తెలంగాణ పార్టీ పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ ఎన్నిక ద్వారా రాష్ట్రంలో తమ ఉనికిని చాటుకోవడంతోపాటు పరిస్థితులను అంచనా వేసేందుకు రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. అయితే ఈ ఎన్నికల్లో బిసి అభ్యర్థిని పోటీలో ఉంచేందుకు పార్టీ కసరత్తు చేస్తుంది. మునుగోడు ఉప ఎన్నికపై హోరాహోరి జరుగుతున్న నేపథ్యంలో బలమైన బిసి అభ్యర్థిని నిలుపడం ద్వారా తమ ఉనికిని చాటుకోనుంది. అయితే ఈ మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించి భంగపడిన వ్యక్తిని తమ పార్టీలోకి చేర్చుకుని పోటీకి నిలుపాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే బలమైన అభ్యర్థి కోసం అంతర్గత కమిటీ సైతం వేసినట్లు తెలిసింది. వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ పోటీ చేస్తే ఎవరికి ఓట్లు చీలుతాయన్నది నప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న భూమేష్, శ్రీనివాస్ తదితరులు

## సుంకరి వ్యవస్థను పాతపద్ధతిలోనే కొనసాగించాలి

### సుంకరి ఇస్సాదారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పిట్టల భూమేష్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** సుంకరి వ్యవస్థను పాతపద్ధతి (వాటాబంది)లోనే కొనసాగించాలని సుంకరి ఇస్సాదారుల ఫోరం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడ్‌హాక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పిట్టల భూమేష్, కో కన్వీనర్ నీరటి శ్రీనివాసులు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం వాటాబంది పద్దతి ద్వారా సుంకి దారులను నియమించిందని తెలిపారు. ఈవిధానంతో కుటుంబ పెద్దపట్టేదారుగా ఉంటూ తమ వారసులు, సోదరులు ఇస్సాదారులుగా విధులు నిర్వహిస్తూ జీవనం కొనసాగించేవారని అన్నారు. ఈపద్దతిని 2005లో అప్పటిప్రభుత్వం జీవో ఎంస్ నెంబర్ 1845ద్వారా వాటాబంధిని తీసేసి అదేసమయంలో విలేజ్ అసిస్టెంట్ సర్వీస్ నిబంధనలను తెచ్చిందన్నారు. దీంతో ఆసమయంలో పట్టేదారులగా విధులు నిర్వహిస్తున్న వారిని విధుల్లోకి తీసుకుని ఇస్సాదారులను గాలికి వదిలేసిందన్నారు. అయితే 2014 వరకు పట్టేదారులు ఇస్సాదారులకు వాటా ఇచ్చారని తదనంతరం గొడవలకు దిగుతున్నారన్నారు. ఈవిషయంపై టిఆర్ఎస్ ప్రభుత్వానికి గతంలోనే వినతిపత్రం ఇచ్చామని మంత్రి కెటిఆర్‌ను కూడా సిరిసిల్లలో కలిశామన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఈవిషయంపై కలుగజేసుకుని వాటాబంధి పద్దతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కోకన్వీనర్లు ప్రభాకర్, పరుశరాములు, ఎల్లయ్య, జగన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుతనిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 128.19 | 42,500 | 42,500 |
| నారాయణపూర్ | 37.64 | 37.17 | 40,000 | 47,040 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 19,231 | 15,441 |
| జూరాల | 9.66 | 9.23 | 98,000 | 1,12,282 |
| తుంగభద్ర | 105.86 | 104.62 | 85,326 | 85,,326 |
| శ్రీశైలం | 215.81 | 214.36 | 1,60,459 | 1,39,896 |
| నాగార్జునసాగర్ | 312.05 | 312.05 | 1,31,091 | 1,31,094 |
| మూసీ | 4.46 | 3.75 | 1,963 | 0 |
| పులిచింతల | 45.77 | 38.93 | 88,744 | 88,744 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 101.17 | 14,311 | 6,989 |
| సింగూరు | 29.91 | 28.75 | 590 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.50 | 0 | 2,598 |
| శ్రీరామసాగర్ | 90.31 | 84.81 | 29,865 | 9,970 |
| మధ్యమానేరు | 27.50 | 20.34 | 453 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 21.14 | 200 | 2,793 |
| కడెం | 7.60 | 6.63 | 1,015 | 886 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 17.51 | 9,468 | 9,468 |

## తెలంగాణ రాజకీయాలపై ప్రియాంకగాంధీ సమావేశం.. హాజరైన బోసురాజు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27:** తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జ్ ప్రియాంక గాంధీ శనివారం ఓ కీలక సమావేశాన్ని నిర్వహించారు. ఢిల్లీలో శనివారం సాయంత్రం జరిగిన ఈ సమావేశానికి ఎఐసిసి నేతలు బోసురాజు, నదీమ్ జావెద్, రోహిత్ చౌదరిలు హాజరయ్యారు. ఇటీవలే టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా పలువురు టిపిసిసి నేతలతో ప్రియాంక సమావేశమైన సంగతి తెలిసిందే. తాజాగా శనివారంనాటి భేటీలో తెలంగాణలో రాజకీయ పరిస్థితులు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, పార్టీ సంస్థాగత అంశాలపై ప్రియాంకగాంధీ దృష్టి సారించినట్లు సమాచారం. అదే సమయంలో త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నిక, ఎన్నికలో పార్టీ విజయావకాశాలు, ఎన్నికల్లో నిలిచే పార్టీ అభ్యర్థి అంశంపైనా ప్రియాంకా చర్చించినట్లు సమాచారం.

## ముగ్గురు ఈవ్‌టీజర్లుసహా మహిళలను వేధించిన పదిమందికి జైలు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మహిళల రక్షణకు ఏర్పాటైన షీ బృందాలు రాష్ట్ర వ్యాప్తంగా చురుకుగా వుండడం తెలిసిందే. మహిళలను వేధించే ఈవ్ టీజర్ల తో పాటు అభ్యంతకరంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వుంటున్న షీ బృందాలకు హైదరాబాద్ పరిధిలో పది మంది నేరగాళ్లు దొరికిపోయారు. వీరికి జరిమానాతో పా టు రెండు రోజుల నుంచి ఎనిమిది రోజుల వరకు జైలు శిక్ష పడింది. చార్మినార్ వద్ద ప్రతీ ఆదివారం జరిగే సాంస్కృతిక కార్యక్రమంలో వచ్చే మహిళలను ఇబ్బందులకు గురిచేస్తూ దొరికిపోయిన మల్లేపల్లికి చెందిన రిజ్వాన్ ఖాన్ (35), అబ్దుల్ హాజీ (23), మహమ్మద్ అద్నాన్ (20)లతో ప్రేమ వ్యవహారం కారణంగా ఒక యువతిని వే ధించిన మహంకాళికి చెందిన సోహ్రాబ్ వ్యాస్ (30), అకారణంగా ఓ యువతిని వేధించిన క్యాబ్ డ్రైవర్ కరుణాకర్ (26). ప్రేమ పేరుతో యువతిని వేధించిన కేసులో బోయిన్‌పల్లికి చెందిన ఖతిక్ ఆకాష్ (30), సహచర ఉద్యోగిని వేధించిన కేసులో మారెడ్‌పల్లికి చెందిన ప్రవీణ్ (23), సహచర ఉద్యోగిని వేధించిన కేసులో రాకేష్ (20), ఇటువంటి ఉదంతంలోనే సామ్యూల్ (24), ప్రేమ విషయంలో యువతిని వేధించిన నరేందర్ (23)ను సిటీ షీ బృందాలు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా వీరం దరికి న్యాయస్థానం జరిమానాతో పాటు రెండు రోజుల నుంచి ఎనిమిది రోజుల జైలు శిక్ష విధించింది.

# మతాల పేరుతో కొట్టుకోమని ఏ దేవుడు చెప్పాడు?

- అసలు దేనిమీద దృష్టి పెట్టాలి, దేనిమీద చర్చించాలి?
- పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను విడుదల చేసిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27:** పెరుగుతున్న గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలపై చర్చకు రమ్మంటే ముందుకు రాని బిజెపి నేతలు మత కల్లోలాలు ప్రేరేపించడానికి మాత్రం కాలుదువ్వుతున్నారని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధ్వజమెత్తారు. దేశంలో, రాష్ట్రంలో మత విద్వేషాలను సృష్టిస్తున్న నాయకులపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ దేవుడు చెప్పిండు... తన్నుకు చావండని కెటిఆర్ ప్రశ్నించారు. శనివారంనాడు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను మంత్రులు కెటిఆర్, సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ పేద ప్రజలకు కనీస అవసరాలను కల్పించడంలో పోటీ పడాలే కానీ ఘర్షణలు సృష్టించడంలో కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా' అర్థం కాని విషయం ఏంటంటే... ఏ దేవుడు చెప్తున్నాడు తన్నుకు చావండని, ఏ మతం దేవుడైనా చెప్పిండా?' అని ప్రశ్నించారు. కృష్ణుడు చెప్పిండా? రాముడు చెప్పిండా? యేసుక్రీస్తు చెప్పిండా? అల్లా చెప్పిండా? నా మనుషులను పంపిస్తున్న భూమి మీదకు ఒకరికొకరు తన్నుకు చావండి... ఎవరి దేవుడు గొప్ప అనే కాంపిటీషన్ పెట్టుకొని తన్నుకు చావండి అని చెప్పిండా? అని కెటిఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎందుకు కొట్లాడుతున్నాం. ఎవరి కోసం కోట్లాడుతున్నాం. ఏ కారణం చేత కోట్లాడుతున్నాం. మనం దేని మీద దృష్టి పెట్టాలి. అసలు మనం దేని మీద పని చేస్తున్నాం, ఈ దేశంలో నీళ్ల లేవని ఒకరు ఏడుస్తుంటే... తిండి లేక చస్తుంటే, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇంటికి నిన్నగాక మొన్న కరెంట్ వస్తే.... దాని మీద మనకు సోయి లేదు. ఏ దేవుడు గొప్ప? అని ప్రశ్నించుకుంటున్నారు. నన్ను అడిగితే మా అమ్మ గొప్ప అని చెబుతాను. ఎవరి అమ్మ గొప్పది అని కాంపిటీషన్‌కు అర్థముందా? ఎవరి అమ్మ గొప్ప? ఎవరి దేవుడు గొప్ప? అనే ప్రశ్నకు సమాధానం దొరుకుతుందా? అవకాశం ఉందా? అని కెటిఆర్ ప్రశ్నించారు.

మతాల మీద పడి మనం ఎక్కడ్నో పోతున్నాం. చైనా వాడేమో 16 ట్రిలియన్ డాలర్లకు చేరిండు, మనం ఏమో 3.1 ట్రిలియన్ డాలర్ల వద్దనే ఆగిపోయాం. ఇది సిగ్గుపడాల్సిన పరిస్థితి. కానీ తెలంగాణ రాష్ట్రం దానికి భిన్నంగా పని చేస్తుంది. తెలంగాణ గత 8 ఏండ్లలో సాధించిన విజయాలు, నిధుల విషయంలో ఒక్క మాటలో చెప్పాలంటే... మీకు బుద్ధి జీవులు కాబట్టి చెప్తున్నాను. 140 కోట్ల భారత దేశ జనాభాలో మనం కేవలం 4 కోట్లు మాత్రమే. మనం దేశానికి 5శాతం జీడీపీ కంట్రిబ్యూట్ చేస్తున్నాం, ఇది పురోగతి అంటే అని కెటిఆర్ స్పష్టం చేశారు. జల సంరక్షణలో తెలంగాణ దేశానికే ఓ నమూనాగా మారిందని, సిరిసిల్ల జిల్లా ఐఏఎస్‌కే జల సంరక్షణ పాఠాలు చెప్పే స్థాయికి ఎదిగిందని కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ ఎంతో పురోగతి సాధించింది. రాష్ట్రంలో జరిగినన్ని నియామకాలు ఎక్కడా జరగలేదు. ఎన్నో ప్రతిబంధకాలు అధిగమించి నియామకాలు చేపడుతున్నాం. 8 ఏళ్లలో 2.22 లక్షల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. ప్రభుత్వ రంగంలో అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదు. అందుకే ప్రైవేటు రంగ సంస్థల ఏర్పాటును




ప్రోత్సహిస్తున్నామన్నారు. 8 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఒక్క విద్యా సంస్థను కేటాయించలేదని, రాష్ట్రానికి వచ్చి కొందరు మాపై విమర్శలు చేస్తుంటారని, ముందు వాళ్లు ఏమేమీ ఇచ్చారో తెలుసుకుంటే బాగుంటుందని కెటిఆర్ పేర్కొన్నారు.

# మద్యం మత్తులో యువకుడి హంగామా

- పోలీసులతో వాగ్వాదం
- అతికష్టం మీద పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మద్యం మత్తులో యువకుడు చేసిన హంగామాకు అటు విద్యుత్ అధికారులు, పోలీసులు, వాహన చోదకులు పరిశ్రమ వారు గంట పాటు నానా హైరాన పడ్డారు. శనివారం చిన్నశంకరంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రోజూ మాదిరిగానే పోలీసులు వాహన తనిఖీ కార్యక్రమం చేపట్టారు. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దూడ సాయిరాం అతని ఇద్దరు మిత్రులతో కలిసి మెదక్ నుండి చేగుంట వైపునకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. పోలీసులు వాహనాలు తనిఖీ చేపడుతున్న విషయాన్ని గమనించి వారి వాహనాన్ని అక్కడ ఆపకుండా వేగంగా వెళ్లడంతో అదుపు తప్పి కొద్ది దూరంలో కిందపడిపోయాడు. అప్పటికే వారు ఫూటుగా మద్యం సేవించి ఉన్నారు.



మెదక్-చేగుంట రహదారిపై బస్సుకు అడ్డంగా పడుకోవడంతో నిలిచిపోయిన రాకపోకలు

తన ద్విచక్ర వాహనంపై పోలీసులు చలాన్లు వేశారనే అనుమానంతో మద్యం నిషాలో ఉన్న సాయిరాం పద్మనాభ స్వామి గుట్ట వద్ద ఎమ్ఎస్ఎన్ పరిశ్రమకు విద్యుత్ సరఫరా అయ్యే 33 కేవి విద్యుత్ స్తంభాన్ని ఎక్కుతుండగా పోలీసులు గమనించి వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రాణ నష్టం తప్పింది. విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో అటు గంట పాటు ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ వారికి సైతం ఇబ్బంది తప్పలేదు. ఏఎస్ఐ లక్ష్మణ్, సిబ్బంది అక్కడికి చెరుకొని సాయిరాంను బుజ్జగించి కిందకి దింపె ప్రయత్నం చేశారు. విద్యుత్ తీగలపై పడుకొని కిందకు దూకుతానని బెదిరించసాగాడు. గంట తరువాత స్థానికుల సహాయంతో పోలీసులు సాయిరాంను కిందకి దించారు. ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, వివిధ గ్రామాల సర్పంచులు సాయిరాంను సముదాయిస్తూ ఇబ్బందులకు గురి చేయకూడదని చెప్పినప్పటికి, పోలీసులతో వాగ్వివాదం చేసుకుంటూ మెదక్- చేగుంట ప్రధాన రహదారిపైకి పరిగెత్తి బస్సుకు అడ్డంగా రోడ్డుపై పడుకున్నాడు. దింతో వాహనాలు రోడ్డుపై భారీగా నిలిచిపోయాయి. సాయిరాంను అష్టకష్టాల మీద పోలీసులు అతనిని ట్రాలీ ఆటోలో తరలించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 255

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 27: రాష్ట్రంలో** కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 255 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,33,776పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 18,571మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,73,13,650మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,27,511మంది కోలుకోగా (99.25శాతం) శనివారం 357మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2154కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 95కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఎమ్మెల్సీ కవితకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సంఘీభావం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు27:** టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బిజెపి కార్యకర్తలు దాడి చేయడాన్ని మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్సీ కవిత నివాసానికి వచ్చి వారికి సంఘీభావం తెలిపారు. బిజెపి కార్యకర్తలు దాడి చేయటం దారుణమన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి చేయడాన్ని దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. కవితకు సంఘీభావం తెలిపిన వారిలో ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, నన్నపనేని నరేందర్, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డి, కాలె యాదయ్య, రేఖా నాయక్, ఆరూరి రమేశ్, ఎమ్మెల్సీలు దండె విఠల్, పట్నం మహేందర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## రిజర్వేషన్లపై మధ్యప్రదేశ్ అధికారులతో బిసి కమిషన్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లపై భోపాల్‌లోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో తెలంగాణ బిసి కమిషన్ భేటీ అయింది. తెలంగాణలోని స్థానిక సంస్థలకు బిసి రిజర్వేషన్ల శాతం నిర్ణయించే విషయమై అధ్యయనం చేసేందుకు భోపాల్‌లో శనివారం పంచాయితీరాజ్, బిసి, మైనార్టీ, సామాజిక న్యాయ శాఖలకు చెందిన అధికారులతో ఛైర్మన్ వి కృష్ణమోహన రావు నేతృత్వంలోని బిసి కమిషన్ సభ్యులు సమావేశమై పంచాయితీరాజ్ ఎన్నికల చట్ట సవరణలు, ప్రభుత్వ ఉత్తర్వులు తదితర అంశాలపై చర్చించారు. దీనికి సంబంధించి కమిషన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటి వరకూ నిర్థిష్టంగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసిన విధానాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అక్కడ స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల అమలు పద్ధతులను పరిశీలించారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా అధికారులు అందించిన సహకారంపై అధ్యయనం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల విషయమై మరో రెండు రాష్ట్రాల్లో పర్యటించనున్నట్లు కమిషన్ వెల్లడించింది.

## బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### టి-హబ్‌ను సందర్శింప చేసిన అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు27:** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే విద్యార్థుకు తెలంగాణ ప్రభుత్వం కల్పి స్తున్న అవకాశాలను బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శని వారం ఉన్నత విద్యామండలిలో బాసర ట్రిపుల్ ఐటీపై సంబంధిత అధికారు లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. బాసర ట్రిపుల్ ఐటీలో చదువు కుంటున్న విద్యార్థులు అంతర్జాతీయ దిగ్గజ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి వైఎస్ చాన్స్‌లర్‌ను కోరారు. బాసర ట్రిపుల్ ఐటీలోని 150 మంది విద్యార్థులను హైద రాబాద్‌లోని టీ-హాబ్ సందర్శనకు తీసుకువచ్చి, వారిలో స్టార్టప్‌లకు రూప కల్పన చేసేవిధంగా ప్రోత్సహించిన బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జ్ వైఎస్ చాన్స్‌లర్ వి.వెంకటరమణ, డైరెక్టర్ సతీష్‌కుమార్‌ను అభినందిం చారు. టీహబ్‌లోని అత్యాధునిక సౌకర్యాలను బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థు లంద రూ అందిపుచ్చుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి ఆదేశించారు.

# జార్ఖండ్ ప్రభుత్వాన్ని కూల్చాలనుకోవడం అప్రజాస్వామికం

- రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బిజెపి
- ఆ పార్టీ పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం
- మధిరలో పించన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**మధిర, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన జార్ఖండ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్రపూరితంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘ్నాతం కలిగించే విధంగా ఉన్నాయని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ కేంద్రంలో సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.... దేశంలో ప్రజాస్వామ్యానికి బీజేపీపాలనలో ప్రమాదకర పరిస్దితులు ఏర్పడ్డాయన్నారు. గిరిజన నాయకుడు సీఎం స్దాయికి ఎదగడానికి చాలా కష్టపడాల్సి వస్తుందని ఆ విధంగాకష్టపడి అధికారంలోకి వచ్చిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ ప్రభుత్వాన్ని కూల్చడానికిఆ ముఖ్యమంత్రి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలనిచూడటం అత్యంత బాదాకరమని, ఇది సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు. 81మంది ఎమ్మెల్యేలు ఉన్న జార్ఖండ్ రాష్ట్రంలో కేవలం 26మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉన్న బీజేపీ అక్కడ ఉన్న సంకీర్ణ ప్రభుత్వాన్ని కుట్రపూరితంగా కూల్చివేసే కార్యక్రమానికి సిద్దమవడం దుర్మార్గం అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి ప్రత్యేక రాష్ట్రంగా జార్ఖండ్‌ను ఏర్పాటు చేసుకుని పరిపాలన సాగిస్తున్న గిరిజన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్తిరపరిచేందుకు రాజ్యాంగ సంస్దలను వాళ్ళు దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఒక జార్ఖండ్‌లోనే కాకుండా బిజెపేతర ప్రభుత్వాలు ఉన్న ప్రతి రాష్ట్రం పైన ఇదే విధంగా ఒత్తిడి పెంచుతూ రాజ్యాంగ సంస్దలను వాడుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడటం ప్రజాస్వామ్యానికి, సమాజానికి మంచిదికాదని పేర్కొన్నారు. శాంతియుతంగా ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాల్లో మత ఘర్షణలు సృష్టించి, బావోద్వేగాలని రెచ్చగొట్టి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వారే అధికారంలో ఉండాలని విచ్చిన్నకర శక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. తెలంగాణలో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్ట డానికి బీజేపీ కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉన్న తెలం గాణ రాజధాని హైదరాబాదులో ఒక్కసారి అశాంతి వాతావరణం ఏర్పడడానికి వారే కారణమని వివరించారు. దేశంలో పెడరల్ స్ఫూర్తి లేకుండా బీజేపీ చేస్తున్న పరిపాలన ప్రమాదకరమైన సంకేతాలు ఇస్తున్నదని తెలిపారు.

### ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి లేఖ

వ్యవసాయ ఆదారిత ప్రాంతమైన మధిర నియోజవకర్గంలో పారిశ్రామికీకరణ జరిగితే మరీంత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మధిర మండలం



పించన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి

ఎండపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్దలాన్ని సేకరించి ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌గా చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. మధిర నియోజకవర్గంలో చదువుకున్న రైతు కుటుంబాల పిల్లలు చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. దళిత బంధు కార్యక్రమం ద్వారా లబ్ధిపొందుతున్న వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆయన ప్రభుత్వానికి కోరారు.

## ఆయుర్వేద కళాశాలకు పవర్‌గ్రిడ్ రూ.8.76 లక్షలు అందజేత

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ కింద హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్‌కే ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ 8.76 లక్షల రూపాయలను అందించింది. ఈ మేరకు శనివారం పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్ శ్రీవాత్సవ సమక్షంలో సీనియర్ జీఎం జివి రావు ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ గణేష్‌రెడ్డికి దీనికి సంబంధించిన చెక్కును అందచేశారు. వైద్య కళాశాలకు వైద్య పరికరాలు, యంత్రాలను సమకూర్చుకునేందుకు సామాజిక బాధ్యత కింద ఈ మొత్తాన్ని అందచేసినట్లు ఈ సందర్భంగా శ్రీవాత్సవ తెలిపారు. ఆయుర్వేద ఆసుపత్రికి వచ్చే రోగుల చికిత్సకు కావాల్సిన వైద్య సౌకర్యాలను అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# కేంద్రాన్ని గాడిన పెట్టాలి



సిఎం కెసిఆర్‌తో జరిగిన సమావేశానికి హాజరై వివిధరాష్ట్రాల రైతుసంఘాల నేతలు

>> మని వారు అభిప్రాయపడ్డారు. సిఎం కెసిఆర్ తెలంగాణకే కాదు, మా రాష్ట్రాల్లోని రైతుల గురించి కూడా ఆలోచన చేస్తే బాగుంటుందని వారు ఆకాంక్షించారు. ఆ తర్వాత వారంతా కలిసి ప్రగతి భవన్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో సమావేశమయ్యారు. సిఎం కెసిఆర్ అధ్యక్షతన దేశ వ్యాప్తంగా పాల్గొన్న దాదాపు 100 మంది రైతు సంఘాల నాయకులతో సమావేశం కొనసాగింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు మాట్లాడుతూ...చట్ట సభల్లో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సినవాళ్లు నిర్లక్ష్యం వహిస్తుండటం, ప్రజల కోసం పనిచేసే వాళ్లను దేశ పాలకులే ఇబ్బందులకు గురిచేయడం అనే పొంతనలేని ప్రక్రియ ఒకటి ఈ దేశంలో కొనసాగుతుండటం మనందరి దురదృష్టకరం అని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల నుంచి దేశాన్ని బయటపడేసేందుకు, ప్రజల సంక్షేమం కోరుకునే శక్తులు సంఘర్షించాల్సి ఉంటుందని సిఎం అన్నారు. ఈ సంఘర్షణ ప్రారంభదశలో మనతో కలిసి వచ్చే శక్తులు కొంత అనుమానాలు, అయితదా కాదా? అనే అపోహలకు గురవుతుంటారని సిఎం వివరించారు. ఆ అడ్డంకులన్నింటినీ దాటుకొంటూ ఐక్యత సాధించి లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉంటుందన్నారు.'ఒకనాడు బ్రిటీష్ పాలనలో మగ్గిన భారత దేశానికి అనేక పోరాటాల ద్వారా స్వాతంత్ర్యం లభించింది. చైతన్యంతో స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న ఏ దేశమైనా, ఏ సమాజమైనా ఆ పోరాట చైతన్య స్ఫూర్తిని కొనసాగిస్తూ తమ స్వయం పాలనలో ప్రజల అభివృద్ధి కోసం భవిష్యత్ తరాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తమ దేశాల చట్టాలను, పాలనా వ్యవస్థలను రూపొందించుకుంటాయి. ఆయా సమాజాల స్వయం పాలనా ప్రారంభకాలంలో బుద్ధిజీవులు నాయకత్వం వహిస్తారు. తమ ప్రజలకు ఎలాంటి పాలన అందించారో సర్వానుమతి తీసుకొని పాలనను ప్రారంభిస్తారు. కానీ, మొదటి దశలోనే పరిపాలన సంపూర్ణంగా ఉండకపోవచ్చు, రానురాను బాలారిష్టాలను దాటుకుంటూ పాలన అనుభవాలను, కార్యాచరణను క్రోడీకరించుకోవడం ద్వారా రెండు, మూడు దశాబ్దాల్లో పాలనను 80శాతం వరకు విజయవంతంగా గాడిలో పడుతుంది. తద్వారా ఆ దేశ ప్రజల యొక్క జీవితాలు గుణాత్మకంగా అభివృద్ధి సాధిస్తాయి. మిగిలిన కొద్దిశాతం పాలన కూడా మరికొద్దికాలంలో చక్కబడి, పరిపూర్ణత సాదించుకుంటుంది. ప్రపంచంలో సైన్సు, సాంకేతిక అభివృద్ధి పెరుగుతున్న కొద్దీ ఆయా సమాజాల్లో నూతన ఆవిష్కరణలు చోటు చేసుకుంటాయి. అట్లా సాంకేతికత పెరుగుతున్నా కొద్దీ... పాలనలో పరిపూర్ణత వస్తుంది. మానవ జీవితం ఉన్నంతకాలం ఈ పరిణామ క్రమం, నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంటుంది' అని సిఎం కెసిఆర్ అన్నారు.

'భారత దేశంలో ప్రకృతి వనరులు, వ్యవసాయ యోగ్యమైన భూమి దేవుడిచ్చిన వరం, అమెరికా, చైనా వంటి మిగతా ఏ దేశాలతో పోల్చి చూసినా నీటి వనరులు, వ్యవసాయ యోగ్యమైన భూమి, మానవ వనరులు భారతదేశంలోనే పుష్కలంగా ఉన్నాయి. దేశంలో మొత్తం 40 వేల కోట్ల ఎకరాల సాగు యోగ్యమైన భూమి ఉన్నది. ఆ భూముల సాగుకు కావాల్సింది కేవలం 40వేల టిఎంసీల నీళ్లు మాత్రమే. తాగునీటికి 10వేల టిఎంసీలైతే సరిపోతాయి. మరి, 70వేల టిఎంసీల నీటి వనరులు మన దేశంలో అందుబాటులో ఉన్నా కూడా, ఎందుకు సాగునీటికి, తాగునీటికి దేశ ప్రజలు ఇంకా కూడా ఎదురు చూడాల్సి వస్తున్నది. అదే సందర్భంలో 4 లక్షల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం మన దేశానికి ఉన్నది. అయినా, 2 లక్షల మెగావాట్ల విద్యుత్‌ను కూడా వినియోగించుకోలేకపోతున్నాం. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం రైతులందరికీ ఉచిత విద్యుత్ ఇస్తూ, సాగునీటిని అందిస్తున్నప్పుడు ఇదే పనిని కేంద్రం దేశ వ్యాప్తంగా ఎందుకు అమలు చేయదు? రైతులు కూర్చొని మాట్లాడుకోవడానికి తెలంగాణలో ఉన్నట్లు దేశంలో ఎక్కడైనా కిసాన్ మంచ్‌లు ఉన్నాయా? సాగునీరున్నది. కరంటు ఉన్నది, కష్టపడే రైతులున్నారు. అయినా దేశంలో వ్యవసాయ సంక్షోభం ఎందుకున్నది. రైతుల ఆత్మహత్యలు ఎందుకు కొనసాగుతున్నాయి? కేంద్ర పాలకులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విషయాలను మనం విశ్లేషించుకుని చర్చించాల్సిన సందర్భం ఇది. మన దేశ వనరులను సరిగా వినియోగించుకుంటూ దేశ సౌభాగ్యాన్ని గుణాత్మకంగా అభివృద్ధి పరిచే రైతు వ్యవసాయ సంక్షేమ దిశగా సాగే సురిపాలన కోసం మనం అడుగులు వేయాల్సి ఉన్నది. అని సిఎం కెసిఆర్ రైతు సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. తెలంగాణ సహా ఢిల్లీ, ఒడిశా, గుజరాత్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్ హర్యానా, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, జార్కండ్, రాజస్తాన్, బీహార్, చత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, అస్సాం, మిజోరం, మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్, పాండిచ్చేరి, దాదానగర్ హవేలి తదితర రాష్ట్రాలకు చెందిన వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న పలువరు సీనియర్ రైతు సంఘాల నేతలు సహా దాదాపు 100 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. సిఎం కెసిఆర్‌తో పాటు ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రైతు ఐక్య వేదిక ఏర్పాటుకు తీర్మానం

దేశానికే ఆదర్శంగా తెలంగాణలో అమలవుతున్న వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమం విధానాలు దేశవ్యాప్తంగా అమలయ్యేలా చూసేందుకు జాతీయ రైతు ఐక్య వేదిక ఏర్పాటు కావాలని, సిఎం కెసిఆర్ అధ్యక్షతన కొనసాగిన జాతీయ రైతు సంఘాల నాయకుల సమావేశం ముక్త కంఠంతో తీర్మానించింది. దేశ వ్యవసాయ రంగానికి తెలంగాణ మాడల్ అత్యవసరమని వక్తలు స్పష్టం చేశారు.

## ఆ అమ్మాయిలకు మళ్లీ నీట్ పరీక్ష

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** కేరళలో నీట్ పరీక్ష సమయంలో కొందరు అమ్మాయిలతో లోదుస్తులు విప్పించిన వివాదంలో జాతీయ పరీక్షల మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఆ అమ్మాయిలకు మరోసారి పరీక్ష రాసేందుకు అనుమతి ఇచ్చింది. బాధిత అమ్మాయిలకు సెప్టెంబర్ 4వ తేదీన నీట్ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఇందుకు సంబంధించి ఆయా విద్యార్థినులకు ఇ-మెయిల్‌ద్వారా సమాచారం అందించారు. ఈ యేడాది జులై 17న నీట్ పరీక్ష సమయంలో తనఖీల పేరుతో తమను లోదుస్తులు విప్పాలని సిబ్బంది బలవంతం చేసినట్లు కొందరు విద్యార్థినులు ఫిర్యాదు చేయడం విదితమే. కేరళలోని కొల్లం జిల్లా ఆయుర్‌లో గల మార్థోమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాల జీలో ఈ ఘటన చోటు చేసుకుంది. తనిఖీల సమయంలో లోదుస్తులకు ఉన్న హుక్స్ కారణంగా సౌండ్ వచ్చిందని దీంతో దాన్ని తీసేసి తన కు మార్తెను పరీక్షా కేంద్రంలోనికి వెళ్లాలని సిబ్బంది ఆదేశించారని ఓ విద్యార్థిని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

న్యూ ఫొటోటాక్
నిక్కీ తంబోలి



# రూ.వందకోట్ల వసూళ్ల సంబరం



యంగ్ హీరో నిఖిల్, చందుమొండేటి దర్శకత్వంలో కార్తికేయ మూవీకి సీక్వెల్‌గా వచ్చిన కార్తికేయ2 చిత్రం బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపిం చింది.. ముందుగా పరిమితి థియేట్లలో మాత్రమే రిలీజైన ఈచిత్రం కేవలం మౌత్‌టాక్‌తో అనేక థియేటర్లను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం ఈచిత్రం రూ.100 కట్లో క్లబ్‌లో చేరిపోయింది.. ఈసందర్భంగా యూనిట్ సెలబ్రేషన్స్ నిర్వహించింది.. ఈ వేడుకలో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, అందరికీ ధన్యవాదాలు అని, మాకు ఇంత బ్లాక్‌బస్టర్ ఇచ్చిన దర్శకుడిగా, నిఖిల్‌కు, అనుపమ పరమేశ్వరన్‌కు ,డిస్ట్రిబ్యూటర్లకు చాలా పెద్ద థాంక్స్ అన్నారు. సహనిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ, సినిమాను హిట్ చేసిన అందరికీ చాలా పెద్ద థాంక్స్ అన్నారు. హీరో, హీరోయిన్ కూడ ఈసినిమాకు ప్రొడ్యూసర్లుగా కష్టపడ్డా రన్నారు.. సినిమాతోఎంత సస్పెన్స్ ఉందో మాకు అలాగే సస్పెన్స్ థ్రిల్లర్ చూపించారన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి ఇది మొదటి వంద కోట్ల మూవీ అన్నారు. అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ, రాజమౌళి, సుకుమార్ గార్లు తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లారని అన్నారు. వాళ్లు చేసిన రూల్స్ వలనే ఈ కార్తికేయ సినిమాను ఇలా తీసుకెళ్లగలిగామని అన్నారు. ఇవాళ 1200 స్క్రీన్స్‌లో కార్తికేయ ఆడుతుంది అంటే అది తెలుగు సినిమా గొప్పతనం అన్నారు. మా నిర్మాతలకు, దర్శకుడికి థాంక్యూ అని అన్నారు.కార్యక్రమంలో అనుపమ పరమేశ్వరన్, దర్శకుడు చందు మొండేటిమాట్లాడారు.

# విక్రమ్ వివిధ రకాల గెటప్‌లు

విక్రమ్ హీరోగా, ఆర్.అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'కోబ్రా' ఈ నెల 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.. సెవెన్‌స్క్రీన్ స్టూడియోడాస్ బ్యానర్‌పై ఎస్ఎస్ లలిత్‌కుమార్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం తెలుగులోఎన్వీ ప్రసాద్ ఎన్వీఆర్ సినిమా ద్వారా విడుదల కాబో తోంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్ విడుదలై ఆకట్టుకుం టోంది.. హి ఈజ్ కోబ్రా... రకరకాలుగా రూపం మార్చుకుని వెళ్ల టం తెలుసు.. చాటుగా మాటేసి కాటేయడమూ తెలుసు.. అనే వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్ హై ఓల్టేజ్ యాక్షన్, విక్రమ్ వివిధ రకాల గెటప్‌లు ,నట విశ్వ రూపంతో మైండ్ బ్లోయింగ్ అన్పించింది.. తన జీవితంలోని ప్రతి ఒక్క సెకను అంకెలను పీల్చుకునే, ప్రతి సమస్యకు గణిత శాస్త్రంలో పరిష్కారం కనుగొని, దేశ, విదేశాలు తిరుగుతూ, గణిత శాస్త్రాన్ని ఉపయోగించి నేరాలకు పాల్పడిన మేధావి కోబ్రా పాత్రలో విక్రమ్ పెర్ఫామెన్స్ బ్రిలియంట్‌గా ఉంది. ఈచిత్రంతో భారత క్రికెట్ జట్టు మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అంతుచిక్కని కోబ్రా కోసం వేటలో ఉన్న పోలీసుగా కన్పించారు.. శ్రీనిధిశెట్టి విక్రమ్‌కు ప్రేయసిగా కన్పించింది.. రోషన్ మాథ్యూ నెగటివ్ షేడ్ పాత్రలో కన్పించారు. ఈసినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఏకకాలంలో ఆగస్టు 31న విడుదల కానుంది..



# 'ఒకే ఒక జీవితం' నుంచి సాంగ్

యంగ్ వెర్సటైల్ హీరో శర్వానంద్ 30వ సినిమాగా రాబోతున్నప్రతిష్టాత్మక చిత్రం'ఒకే ఒక జీవితం'.. నూతన దర్శకుడు శ్రీకార్తీక్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈచిత్రంతో తెలుగులోకి అడుగుపెడుతోంది.. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.. ఈసినిమా ఫస్ట్‌లుక్ సెప్టెంబర్ 6న థియేటర్లలో విడుదల అవుతోంది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవలే



విడుదలైన ఒకటే కదా పాట సూపర్‌హిట్ అయ్యింది.. అన్నీ మ్యూజిక్ ఫ్లాట్‌ఫామ్స్ పై ట్రెండింగ్‌లో నిలిచింది. తాజా ఈచిత్రం నుంచి మారిపోయే.. అనే పాటను విడుదల చేశారు.. ఈ పాట ప్రత్యేకత ఏంటంటే స్టార్‌హీరో కార్తీ స్పెషల్ అప్పియరెన్స్‌లో కన్పించింది, స్వయంగా ఆయనే పాడి అందరినీ ఆశ్చర్య పర్చారు.. నేనే పాడుతున్నా.. అంటూ తనదైన శైలిలిలో అభిమానులు, ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు.. జేక్స్ బిజోయ్ ఈ పాటకోసం ట్రెండీ క్యాచీ ట్యూన్‌ను కంపోజ్ చేయగా, పాటకు కృష్ణచైతన్య అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. ముఖ్యంగా కార్తీ ఈ పాటను ఎనర్జిటిక్‌గా పాడిన విధానం ఆకట్టుకుంది.. ఈసినిమా విడుదలకు ముందు సర్‌ప్రైజ్‌లు ఉంటాయని యూనిట్ ఇంతకు ముందే తెలిపింది.. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. అమ్మపాట, ఒకటే కదా.. పాటలు ట్రెండింగ్‌లోఉన్నాయి. ఇపుడు విడుదలైన కార్తీ ప్రమోషనల్ సాంగ్ మరింత జోష్‌ని పెంచింది.. ఈచిత్రం తమిళంలో కణం పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది..

# సర్వైవల్ థ్రిల్లర్ 'బేక్ అవుట్'

అనిల్ మోదుగ ఫిలిమ్స్ బ్యానర్‌పై దిగ్గజ హాస్య నటుడు బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్ ప్రధానపాత్రలో సుబ్బు చెరుకూరి దర్శకత్వంలో అనిల్ మోదుగ నిర్మించిన చిత్రం 'బ్రేక్ అవుట్'.. సర్వైవల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. కిటికి నుంచి బయటికి చూస్తూ బిగ్గరగా అరుస్తున్నట్టు డిజైన్ చేసిన ఈపోస్టర్ క్యూరియాసిటీని పెంచింది..



చిత్రం శీను, కిరీటి, బాల కామేశ్వరి, ఆనంద చక్రపాణి ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి జోన్స్ రూపర్ట్ సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## స్పెయిన్‌లో హనీమూన్ ఎంజాయ్

సౌత్ లేడీసూపర్‌స్టార్ నయనతార, కోలీవుడ్ దర్శక నిర్మాత విఘ్నేష్ శివన్ వివాహం తెలిసిందే.. పెళ్లయిన తర్వాత ఈ జంట కాస్త బ్రేక్ తీసుకుని హనీమూన్ కోసం స్పెయిన్ వెళ్లారు.. అక్కడ ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు.. నడివీధుల్లో రొమాంటిక్ ఫోజులు ఇస్తూ,ఫొటో షూట్లు చేశారు. అందుకు సంబంధించిన ఫొటోలువిఘ్నేష్ షేర్ చేస్తున్న సంగతి తెలి సిందే. కాగా ఈ దంపతులు హనీమూన్ ట్రిప్‌కు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ ఇపుడు అంతర్జాలంలో ట్రెండ్ అవుతోంది.. ఈ జంట హనీమూన్ ట్రిప్ కోసం పైసా కూడ ఖర్చు పెట్టటం లేదట. వీరికి ఓ ప్రముఖ సంస్థ స్పాన్సర్ చేస్తోందని టాక్ విన్పిస్తోంది.. వీరు ఉండే హోటల్ రూమ్ అద్దె రోజుకు రూ. 2.5లక్షలు ఉంటుందని తెలిసింది.. ఈ ప్రచారం ఎంత వరకు నిజమో తెలి యాల్సింది.. కెరీర్ పరంగా చూస్తే నయన్ ఇపుడు మెగాస్టార్ చిరంజీవి 'గాడ్‌ఫాదర్' చిత్రంలో నటిస్తోంది. మోహన్ రాజా దర్శకత్వం వహిస్తున్నారు.




# రాయలసీమ నేపథ్యంలో ఒక రైతు కథ

అల్లం శ్రీతన్మయి సమర్పణలో ఎయిమ్స్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తున్న చినత్రం 'జైత్ర'.. సన్నీ, నవీన్, రోహిణీ హీరోహీరోయిన్లుగా నటిస్తుననఆనరు. తోట మల్లికార్జున దర్శకునిగా పరిచయం అవుతున్న ఈచిత్రానికి అల్లం సుభాష్ నిర్మాత. షూటింగ్ పూర్తయిన ఈ





చిత్రం టీజర్ విడుదలై మంచి స్పందన లభించింది.. రాయలసీమ స్లాంగ్, నేటివిటీతో తెరకెక్కిన ఈచిత్రం వట్టితో చుట్టరికం చేసే ఒక రైతు కథను అందంగా తెరకెక్కించటం జరిగింది.. తాజాగా ఈసినిమా నుంచి సెకండ్ లిరికల్ వీడియో సాంగ్ 'అధర నా గుండెలధర' ను బైరెడ్డి సిద్ధార్థరెడ్డి విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రాయలసీమ నేపథ్యంలో ఫ్యాక్షన్ చిత్రాలు చూశామని, మొదటిసారి ఒక రైతు కథతో చాలా సహజంగా మంచి స్లాంగ్‌తో రాబోతున్న సినిమా జైత్ర అన్నారు. ఈ మూవీ సాంగ్స్, టీజర్ బాగున్నాయని, సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు..

పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ ' ఫస్ట్‌డే ఫస్ట్ షో'.. యువ దర్శకుడు అనుదీప్ కెవి ఈచిత్రానికి కథ,స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత భాషు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. మిత్ర వింద మూవీస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఏడాది శ్రీరామ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. వంశీధర్‌గౌడన,లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకులముందుకు వస్తున్న నేపథ్యంలో అనుదీప్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఒక చిన్న టౌన్, థియేటర్, సినిమా టిక్కెట్ల కోసం చేసే ప్రయత్నా లు ఇలాంటి నేపథ్యంలో ఎప్పటి నుంచో సినిమాచేయాలనే ఉండేది.. ప్రేక్షకులు కూడ ఒక కొత్త జోనర్ చూసినట్టు ఉంటుంది.. విడుదలకు ముందు తర్వాత మంచి క్రేజ్ ఉన్న సినిమాను ఎక్స్‌ప్లోర్ చేసి, ఖుషి సినిమా నేపథ్యాన్ని తీసుకుని ఈ కథను చెబుతున్నాం.. ఈ కథ నా జీవితానికి చాలా దగ్గరగా ఉంటుంది.. టిక్కెట్లు, ఫ్యాన్స్ సంబరాలు ఇవన్నీ దగ్గరుండి చూసినవే.. ఫస్ట్‌డే ఫస్ట్ షో చూడకపోతే నాకు సినిమా చూసినట్టే ఉండదు.ఫస్ట్‌డే

## ఫస్ట్‌డే ఫస్ట్ షో చూడకపోతే నాకు సినిమా చూసినట్టే ఉండదు :



ఫస్ట్‌షో చూడాల్సిందే.. చిన్నటౌన్‌లో అదొక గొప్ప ఫీలింగ్.. పోకిరి ఫస్ట్ డే ఫస్ట్‌షో చూడటానికి చాలా కష్టపడ్డాను.. నాకు పవన్‌కళ్యాణ్ గారంటే అభిమానం.. అలాగే వెంకటేష్ గారంటే కూడ ఇష్టం.. నేను పెద్దగా లెక్కలు వేసుకోను.. సినిమా చేసినపుడు మజా రావాలి.. అంతే ఫస్ట్‌డే ఫస్ట్‌షో చేసినపుడు చాలా మజా వచ్చింది.. శ్రీకాంత్ నా స్నేహితుడే.. అయితే ఆడిషన్స్ చేసి నిర్మాతలకు నచ్చిన తర్వాతే తీసుకున్నాం. శ్రీకాంత్‌లో మంచి హ్యూమరన ఉంటుంది. అతనిలో మంచి ఇంప్రవైజేషన్ ఉటుంది..ఈచిత్రంలో కూడ హిలేరియస్ ఉంటుంది.. ఈసినిమాపై ఎలాంటి అంచనాలు పెట్టుకుంటారో ఆ అంచనాలకు తగ్గట్టే ఉంటుంది.. కొత్తవాళ్లు అంతా చక్కగా చేశారు.. వెన్నెల కిశోర్, తనికెళ్ల భరణిలాంటి అనుభవజ్ఞులు కూడ ఉన్నారు. మొదట నేనే దర్శకత్వం చేయాలని అనుకున్నా.. అయితే నాకు కొంత లైనప్ ఉంది.. నా సహాయ దర్శకులకు కథ బాగా నచ్చటంతో వారికి ఇవ్వటం జరిగింది. వంశీ మరో దర్శకుడు ఉంటే బావుందని అన్నారు.. అలా లక్ష్మీనారాయణ మరో దర్శకుడిగా వచ్చారు. నేనుషూటింగ్‌లో లేనుకానీ స్క్రిప్టు, ఎడిటింగ్, నేపథ్య సంగీతం ఇలా చాలా అంశాల్లో నా ఇన్వాల్మెంట్ ఉంది. ఈ సినిమా ఫలితంవిషయంలో నా బాధ్యత ఉంటుంది. రెండు రోజుల్లో జరిగిపోయే కథ ఇది.. చిన్న పాయింట్ దాన్ని రెండు గంటల కథ చేయటం సవాల్‌తో కూడుకున్నదే.. ఈ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది.. చాలా కాలం పాటు చర్చలు జరిగి ఒక సంపూర్ణమైన సినిమా కథగా మలిచాం.. కథ ఎప్పటి నుంచో ఉన్నా.. డైలాగులు మాత్ర జాతిరత్నాలు తర్వాత రాశాను. శివకార్తికేయన్‌తో చేస్తున్న ప్రిన్స్ పాండిచ్చేరి నేపథ్యంలో సాగే కథ.. షూటింగ్ దాదాపు పూర్తయింది.. దీపావళికి రిలీజ్ ఉంటుంది. అవుట్ అండ్ అవుట్ లవ్‌స్టోరీ హ్యూమర్ ఉంటుంది.. జాతిరత్నాలు2 గురించి చెప్పాలంటే కొన్ని ఐడియాలు ఉన్నాయి. రెండుమూడేళ్ల తర్వాత చేయాలి.. తాజాగా వెంకటేష్‌గారికి ఒక కథ చెప్పాలి.. ఇంకొన్ని ఆలోచనలో ఉన్నాయి

# చక్కటి కథతో రాబోతోంది..

నటుడు తేజ్ కూరపాటి సోలోగా హీరోగా వస్తున్న చిత్రం 'నా వెంటపడుతున్న చిన్నాడెవడమ్మా'.. రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్, జివిఆర్ ఫిల్మ్‌మేకర్స్‌పై వెంకట్ వందెల దర్శకత్వంలో ముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణ సారథ్యంలో ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో అఖిల ఆకర్షణ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదలై పాటలకు సంగీత ప్రియుల నుంచి మంచి స్పందన వస్తోంది.. అన్ని కార్యక్రమాలు



పూర్తిచేసి సెప్టెంబర్ 2న ఈచిత్రం గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈచిత్రం నుంచి ఏకాంత సమయం అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. డాక్టర్ భవ్యదీప్తి రెడ్డి రచించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, దర్శకుడు వెంకట్ చక్కటి కథతో ఈసినిమాను తెరకెక్కించారని అన్నారు. డాక్టర్ భవ్యదీప్తి రెడ్డి చక్కటి 5 పాటలను రాశారని అన్నారు. సంగీత దర్శకుడు సందీప్ అందించిన మ్యూజిక్ ప్రేక్షకులకు ఇట్టే ఆట్టుకుంటాయని, సెప్టెంబర్ 2న ఈచిత్రం రాబోతోందని, ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నిర్మాత ముల్లేటి కమలాక్షి, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల, ఎమ్మార్సీ వడ్లపాటి చౌదరి తదితరులు మాట్లాడారు.

# 'ప్రేమదేశపు యువరాణి'





ఎజిఇ క్రియేషన్స్, ఎస్2హెచ్2 ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై యామిన్ రాజ్, కార్తీక్ జయంత్, ప్రియాంక రెవరి హీరోహీరోయిన్లుగా సాయి సునీల్ నిమ్మల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ప్రేమదేశపు యువరాణి'.. ఆనంద్ వేమూరి, హరిప్రసాద్.సిహెచ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం మోషన్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, మోషన్ పోస్టర్ చాలా బాగుందని, ప్రేమలో సరికొత్త యాంగిల్‌ను ఈచిత్రంలో టచ్ చేసినట్టు తెలుస్తోందన్నారు.. చిత్ర నిర్మాతల్లో ఒకరైన వేమూరి ఆనంద్ మాట్లాడుతూ, మంచి కంటెంట్‌తో సినిమాను తెరకెక్కిస్తున్నామని అన్నారు.. దర్శకుడు సాయిసునీల్ చెప్పిన కథ చాలా బాగా నచ్చిందన్నారు హరిప్రసాద్‌తో కలిసి నిర్మిస్తున్నానని తెలిపారు. మంచి లవ్‌స్టోరీ, సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. త్వరలోనే రిలీజ్‌డేట్‌ను ప్రకటిస్తామన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సాయిసునీల్ తదితరులు మాట్లాడారు.

# శక్తినిచ్చే పెరుగు వంటకాలు

## దహీ తడ్కా..



**కావలసినవి :** పెరుగు-మూడు కప్పులు, ఉల్లిపాయలు-రెండు, టొమాటో-ఒకటి, అల్లంవెల్లుల్లి పేస్టు-రెండు టీస్పూన్లు, ఆవాలు-ఒక టీస్పూన్, కారం ఒక టీస్పూన్, పసుపు - అర టీస్పూన్, కరివేపాకు-కొద్దిగా, కొత్తిమీర-కొద్దిగా, పచ్చిమిర్చి-రెండు, ధనియాలు- ఒక టీస్పూన్, మిరియాలు-ఒక టీస్పూన్, ఎండుమిర్చి-రెండు, ఉప్పు-తగినంత, పుదీనా పొడి-కొద్దిగా.

**తయారీ :** పెరుగులో సన్నని క్లాత్‌తో వడబోసి పక్కన పెట్టుకోవాలి.
- పసుపు, ఉప్పు, కారం, గరంమసాల, పుదీనాపౌడర్ వేసి నిమిషం పాటు వేగనివ్వాలి. - తరువాత ఉల్లిపాయలు, టొమాటో, పచ్చిమిర్చి వేయాలి. -మసాల చిక్కగా అయ్యే వరకు వేగించాలి. - చివరగా పెరుగు వేసి కలుపుకోవాలి.
- ఎండుమిర్చిని దంచి చల్లాలి. కరివేపాకు కొత్తిమీరతో గార్నిష్ చేసి, అన్నం లేదా చపాతీతో తింటే రుచిగా ఉంటుంది.

## పెరుగు కబాబ్ ..



**కావలసినవి :** పెరుగు - 400 గ్రాములు, పనీర్-100 గ్రాములు, ఉల్లిపాయ-ఒకటి, అల్లం-చిన్న ముక్క, కొత్తిమీర - ఒక కట్ట, బాదం పలు యాలకుల పొడి - అర టీస్పూన్, ఉప్పు-రుచికి తగినంత, నూనె-సరిపడా, మొక్కజొన్న పిండి-కొద్దిగా, ఓట్స్ - ఒక కప్పు.

**తయారీ :** పెరుగును సన్నటి గుడ్డలో వేసి నీళ్లు వార్చాలి. - పాన్‌లో నూనెవేసి కాస్త వేడి అయ్యాక ఉల్లిపాయలు వేసి వేగించి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో పెరుగు తీసుకుని, పనీర్ ముక్కలు వేయాలి. ఎండు ద్రాక్ష, బాదం పలుకులు, వేగించిన ఉల్లిపాయలు వేసి కలుపుకోవాలి. మిరియాల పొడి, యాలకుల పొడి, ఉప్పువేయాలి.
- ఇప్పుడు మిశ్రమాన్ని కొద్ది కొద్దిగా చేతుల్లోకి తీసుకుని వత్తుకుంటూ మొక్కజొన్న పిండి అద్దుకోవాలి. తరువాత ఓట్స్‌ను అద్దాలి. -పాన్‌లో నూనె వేసి వేడి అయ్యాక కబాబ్‌లను వేసి గోధుమ రంగులోకి మారే వరకు వేగించాలి.
- చట్నీలో సర్వ్ చేసుకుంటే కబాబ్‌లు కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.

## కాకరకాయ పెరుగు కర్రీ ..



**కావలసినవి :** కాకరకాయలు - ఎనిమిది, పెరుగు-అరకప్పు, పసుపు-అరటీస్పూన్, అల్లంపొడి - అర టీస్పూన్, ధనియాల పొడి- ఒక టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, జీలకర్ర-ఒకటీస్పూన్, ఇంగువ - చిటికెడు, మెంతులు - అర టీస్పూన్, ఆవాల నూనె-పావు కప్పు.

**తయారీ :** ముందుగా జీలకర్ర, మెంతులను వేగించాలి. - కాకరకాయలపై గరుకుగా ఉనన పొట్టు తీసేసి, ముక్కలను ఉప్పువేసి బాగా కలిపి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. కాకరకాయలను పిండి నీటిని తీసేస్తే చేదు పోతుంది.
-పాత్రలో పెరుగు తీసుకొని అందులో పసుపు, కారం, వేగించిన జీలకర్ర, మెంతులు, ఉప్పు, ఇంగువ వేసి కలుపుకోవాలి. - స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడయ్యాక కాకరకాయలు వేసి కాసేపు వేగించుకుని పక్కన పెట్టాలి. - అదే పాన్‌లో కాస్త నూనె వేసి పెరుగు మిశ్రమం వేయాలి. తరువాత కాకరకాయ ముక్కలు వేసి కలుపుకొని వేగించాలి. - ఉడుకుతున్న సమయంలో మధ్యమధ్యలో కలియబెడితే రుచికరమైన పెరుగు కర్రీ రెడీ అవుతుంది.
- అన్నంలోకి ఈ కర్రీ రుచిగా ఉంటుంది. ❑

# పేద పిల్లల ఆశల కోసం..



తన పుట్టినరోజున చాక్లెట్లు, పుస్తకాలు వగైరా పంచేవారు చారుషా. వాటి ప్రయోజనం కొంత కాలమే కదా అని అర్థమైందామెకు! రోజుకో, ఏడాదికో కాక ఆ సాయం అందుకున్నవారి జీవితాల్ని మలిచేలా, ఉన్నతస్థాయికి తీసుకెళ్లేలా ఉండాలనుకున్నారు. దీంతో ఉడాన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేద పిల్లలకు నైపుణ్యాలు బోధిస్తున్నారు. వందల గొంతులు, వేల చేతులు ఆమెకు తోడయ్యాయి. వారితో కలిసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆశలకు రెక్కలు తొడుగుతున్నారు. తనని ప్రయాణం గూర్చి తెలుసుకుందాం.

మాది హైదరాబాద్ రెండేళ్ల భాషానైపుణ్యాలపై కార్పొరేట్ ట్రైనర్‌గా పనిచేశా. చిన్న తనంలో ప్రతి పుట్టినరోజుకూ మా అమ్మ అనాధాశ్రమాలకి తీసుకెళ్లేది. పండ్లు, వస్తువులను నా చేత ఇప్పించేది. 'మన ఆనందం నలుగురికీ ఉపయోగపడాలి' అనేది. ఆ మాటలు నాపై ప్రభావం చూపాయి. దీంతో కొనసాగిస్తూ వచ్చా. 2011లో ఓసారిలాగే పిల్లలకు పుస్తకాలు, బొమ్మలు పంచడానికి సికింద్రాబాద్ సమీపంలోని ఓ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లా. అక్కడి ప్రధానోపాధ్యాయురాలు 'మా పిల్లలకు పుస్తకాలు, బొమ్మలు కాదు.. ఆంగ్ల నైపుణ్యాలు కావాలి. వాళ్లూ మీలా మంచి ఉచ్చారణతో మాట్లాడాలి. నేర్పించగలరా..' అని అడిగారు. రెండు నెలలు ఉపాధ్యాయులకూ తర్వాత రోజూ సాయంత్రం పిల్లలకూ నేర్పడం మొదలుపెట్టా. గట్టిగా అరిచి చెప్పాలి కదా.. గొంతు పాడైంది. అదీకాక అన్ని తరగతులకూ నేనొక్కదాన్నే బోధించడం కష్టమని అర్థమైంది. స్నేహితులు, తెలిసినవారి సాయమడిగా. ఆరుగురు మహిళలు ముందుకొచ్చారు. వారంతా వేర్వేరు ప్రాంతాలవాళ్లు. సికింద్రాబాద్ రావడానికి ఇబ్బంది పడేవారు. వారి వారి ప్రదేశాల్లోని ప్రభుత్వ పాఠశాలలైతే ఈ ఇబ్బంది ఉండదను కున్నా. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలు తిరిగి ఆంగ్ల బోధన అవసరమున్న పాఠశాలలు గుర్తించా. తీరా వెళితే పాఠశాల పూర్తయ్యాక బోధించమనేవారు. రోజంతా పాఠాలు వినున్న పిల్లలకి అప్పుడిక ఆసక్తం ఉంటుంది. ఇదే చెప్పి స్కూలు వేళల్లోనే కొంత సమయమివ్వమని కోరాం. ప్రతిఫలం ఆశించకుండా. చేస్తున్నామని నచ్చజెప్పాక ఒప్పుకొన్నారు. తర్వాత్తర్వాత 'ఏ తరపున చేస్తున్నార'నడిగేవారు. అప్పుడే మాకంటూ ఓ సంస్థ ఉండాలను కున్నా. పక్షుల్లో ఎక్కువ ఎత్తు ఎగిరే గద్ద గురించి చదివిన కథ స్ఫూర్తి కలిగించింది. ఈ పక్షిలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్నీ ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 2011 ఆగస్టు 2న 'ఉడాన్' ప్రారంభించా. అది అమ్మ పుట్టినరోజుకూడా !

**30 పాఠశాలల దత్తత .....** ఉడాన్ తరపున 30 పాఠశాలలు దత్తత తీసుకున్నాం. 8500 మంది విద్యార్థులకు సేవలందించాం. సంస్థ ఉద్దేశం పిల్లల్లో నైపుణ్యాలు పెంచడమే. ఇందుకోసం ఆంగ్లంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలనీ అందిస్తున్నాం. తొలుత అబిడ్స్. రాంకోఠి ప్రభుత్వ పాఠశాలలకు, తర్వాత బండిమెట్, నల్లగుట్ట, కొంపల్లి, కొండాపూర్ పాఠశాలలకు కంప్యూటర్లు పంపిణీ చేశాం. ఆంగ్లం, కంప్యూటర్ బోధనకు ప్రత్యేకంగా పుస్తకాలనూ రూపొందించాం. మా సంస్థలో మహిళా వలంటీర్లే ఎక్కువ. వారానికోరోజు ప్రతి పాఠశాలలకు 8-10 మంది వెళ్లి ఉచితంగా ఈ నైపుణ్యాలను బోధిస్తుంటారు. ఆరుగురు సభ్యులతో మొదలైన ఉడాన్‌లో.. 135 మంది వరకూ శాశ్వత వలంటీర్లున్నారు. మరో వేయి మంది విద్యార్థులు మద్దతిస్తున్నారు. 14 నుంచి 70ఏళ్ల వారి వరకు. ఎవరైనా వలంటీర్లుగా చేరొచ్చు. మా సేవలు, పారదర్శకత మెచ్చి దాతలు ముందుకొస్తున్నారు. ఉడాన్‌కు ఎక్కడా బ్యాంకు అకౌంట్లు లేవు. దాతలు, ప్రభుత్వ పాఠశాలల మధ్య మేం వారధులం మాత్రమే. గత ఆరేళ్లుగా ఏటా రూ.6 లక్షల విలువైన నోటు పుస్తకాల్ని 25 పాఠశాలల్లో అందిస్తున్నాం. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 35 మందికి ఉపకారవేతనాలు, కంప్యూటర్ శిక్షణ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, సంగీతం నేర్పించడం, క్రీడా దుస్తులు, సామగ్రి అందించడం. లాంటివి చేస్తున్నాం. లాక్‌డౌన్‌లో పేద విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులకు సాయపడేలా 200 సెల్‌ఫోన్స్ 14 ల్యాప్‌టాప్‌లు, ఐపాడ్స్ అందించాం. కంప్యూటర్ శిక్షణకు దాతల సాయంతో వేతనాలిస్తున్నాం.

**ఇతర రాష్ట్రాలకు...** మావారు రాజేష్ వ్యాపారవేత్త పిల్లలూ పెళ్లిళ్లు చేసుకొని స్థిర పడ్డారు. దీంతో నా పూర్తి సమయం సేవకే. ఇతర రాష్ట్రాలు, నగరాలకూ విస్తరించాలనుకుంటున్నా. సేవకు సమయం కేటాయించాలనుకునే వారికి వేదికగా నిలవాలనుకుంటున్నా. ఎక్కడికైనా వెళ్లినప్పుడు ఎవరో ఒకరు పలకరించి. 'మీరు నేర్పిన నైపుణ్యాలు మే జీవితంలో స్థిరపడటానికీ, ఎదగడానికీ తోడ్పడుతున్నాయి' అంటుంటారు. కొందరు ఇంకొందరికీ సాయపడుతున్నారు. ఇలాంటివి వింటున్నప్పుడు నా కృషికి సార్థకత చేకూరిందన్న తృప్తి కలుగుతుంది. మరింత సేవ చేయాలన్న స్ఫూర్తీ రగులుతుంది. స్వతంత్ర అమృత మహోత్సవాల వేళ మహిళా విద్యకు ప్రాధాన్యం పెరగాలి. దానికి తగిన తోడ్పాటు అందరూ అందించాలి. వివిధ హోదాల్లో ఉన్న మహిళలమంతా కలిసికట్టుగా ప్రయత్నిస్తే అట్టడుగు స్థాయిలో ఉన్న ఆడవాళ్లకు సాయమందించడమే కాదు సానుకూల సమాజానికీ, దేశాభివృద్ధికీ కారకులమవుతాం.' ❑

## చెలి చిట్కా

ఉల్లిపాయలు ఎక్కువ తరగాల్సివస్తే వాటిని గోరు వెచ్చని నీళ్లలో మునిగేవరకు ఉంచి కాసేపయ్యాక తీస్తే పొట్టు సులువుగా వచ్చేస్తుంది. కళ్లూ మండవు.

# నిద్ర తక్కువైతే కోపం




మన శరీర నిర్మాణ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే వేళకు నిద్రిపోవడం ఎంతో అవసరం. ఎన్ని కోట్లున్న నిద్ర కరువయితే జీవితం వ్యర్థం అనే విషయం అందరికి తెలిసిందే. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిద్ర కరువయి, చాలా మంది సతమవుతున్నారు. కాగా ప్రతి ఒక్కరికీ కనీసం ఏడు గంటల నుంచి 9 గంటల సంతృప్తికరమైన, నాణ్యమైన నిద్ర అవసరం అని డాక్టర్స్ తెలిపారు. ఆమె నిద్ర అవసరాన్ని వివరించారు. మనం నాణ్యమైన నిద్ర పోగలితే హార్మోన్లు, గుండె మెదడు తదితర అవయవాలలో రోగిరోధక శక్తి పెరిగి మరుసటి రోజు ఉత్సాహంగా ఉంటామని డాక్టర్ చెబుతున్నారు. కాగా ఏకారణంతోనైన సరియైన నిద్ర పోనప్పుడు విపరీతమైన కోపం, ఓపిక లేకపోవడం, భావోద్వేగ నియంత్రణ కోల్పోవడం తదితర చెడు సంఘటనలు జరిగే అవకాశం ఉంది. నిద్ర సరిగ్గా లేకపోతే మెదడులో కీలకంగా ఉన్న 'అమిగ్డాలా' అనే రసాయన పనితనం మందగిస్తుదని ఇటీవల జర్నల్ ఆఫ్ రీసెర్చ్ తెలిపింది. కోపానికి, నిద్రకు సంబంధం ఉన్నట్లు ఆధారాలతో నిరూపించింది. నిద్ర సమస్యలను అధిగమిచాలంటే పౌష్టికాహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత మూడు కచ్చితంగా పాటంచాలని డాక్టర్ ప్రజలకు సూచిస్తున్నారు. ❑

# సీజన్‌కు తగ్గట్టుగా..



సీజన్‌తోపాటు చర్మసంరక్షణలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వాతావరణంలో మార్పులు చర్మం మీద ప్రభావం చూపుతాయి. ఈ సీజన్‌లో అందాన్ని కాపాడుకునేందుకు ఏం చేయాలంటే..

ఒక టీస్పూన్ చొప్పున కాఫీ పొడి, కొబ్బరినూనె, సగం టీస్పూన్ బియ్యప్పిండి తీసుకొని ఫేస్‌ప్యాక్ తయారుచేసుకోవాలి. ఈ ఫ్యాక్‌ను ముఖం, మెడ చుట్టూ వేళ్లతో మర్దనా చేసినట్లు రాసుకోవాలి. పది నిమిషాల తరువాత వేడినీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ మృతకణాలను తొలగించి, చర్మానికి తాజాదనాన్ని, బిగుతుగుణాన్ని ఇస్తుంది. కొబ్బరినూనెలోని ఫ్యాటీ ఆమ్లాలు చర్మానికి తేమను అందిస్తాయి. కాఫీపొడిలోని యాంటీ ఆక్సిడెంట్లు యవ్వనంగా ఉంచుతాయి. బియ్యపిండి చర్మానికి గట్టిదనాన్ని ఇస్తుంది. వారం రోజులు ఇలా చేస్తే చర్మం కాంతిమంతంగా మారుతుంది. ❑



# మొక్కల సంరక్షణకు దాల్చినచెక్క

దాల్చిన చెక్క మొక్కల సం రక్షణకు ఎరువుగా ఉపయెగపడుతుంది. అదెలాగంటే...

- గార్డెన్‌లో చీమల బెడద ఎక్కువగా ఉంటుంది. ఇవి చెట్ల ఆకులను తినేస్తాయి. దీంతో మొక్కల ఎదుగుదల దెబ్బతింటుంది. చీమలు గుంపులుగా మొక్కలను చుట్టబెడతాయి. దీంతో మొక్కలు ఎదగకుండా నశించిపోతాయి. చీమలకు దాల్చినచెక్క వాసన పడదు. దీని ఘాటుకు చీమలు ఉక్కిరిబిక్కిరి అవుతాయి. దీంతో మొక్కలకు చీమలవల్ల హాని తగ్గుతుంది. అవి ఆరోగ్యంగా పెరుగుతాయి.
- ఫంగస్ కూడా మొక్కలను ఆరోగ్యంగా పెరగకుండా అడ్డుకుంటుంది. దాల్చినచెక్క ఈ ఫంగస్‌ను ఎంతో శక్తివంతంగా నివారిస్తుంది. దాల్చినచెక్కను మెత్తగా పొడి చేసి దానిని మొక్కలో ఫంగస్ ఉన్నచోట్ల చల్లాలి. ఇలా చేయడం వల్ల ఫంగస్ త్వరగా నాశనమై మొక్కలను తగినంత పోషణ అంది వాటి పువ్వులు తొందరగా వికసిస్తాయి.
- విత్తనాలు బాగా మొలకెత్తడానికి కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. ఫంగస్, పురుగుల బెడద లాంటివి విత్తనాలకు అంటకుండా ఆరోగ్యంగా అవి మొలకలత్తేలా జాగ్రత్త వహించాలి. ప్రారంభంలోనే విపరీతమైన తేమతో మొక్కలు దెబ్బతింటాయి. దాని నుంచి వాటిని సంరక్షించాలి. విత్తనాలు ఆరోగ్యంగా మొలకెలెత్తడానికి దాల్చినచెక్క ఎంతో ఉపయెగపడుతుంది. దాల్చినచెక్కలోని యాంటీ-ఫంగల్, యాంటీ బాక్టీరియల్ సుగునాలు ఎన్నో ఉన్నాయి. ఇవి విత్తనాల ఆరోగ్యకరమైన పెరగుదలకు ఎంతో తోడ్పడతాయి.
- దాల్చినచెక్క వల్ల గార్డెన్‌లో దోమలు ఉండవు. ఇందుకోసం తరూచు గార్డెన్‌లో దాల్చిన చెక్కపొడిని చల్లుతుండాలి.
- దెబ్బతిన్న మొక్కలను దాల్చిన చెక్క కోలుకునేలా చేస్తుంది కూడా.



మొక్కలపై ప్రతిరోజూ చిటికెడు దాల్చినచెక్క పొడిని చల్లితే మొక్కలే తేరుకుంటాయి. ❑

# అధికారులను గౌరవించాలి..

అంతర్వాణి

'ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు, ఉన్న అధికారములు దేవునివలననే నియమింపబడి యున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు' (రోమా 13:1,2). మనం పై అధికారులకు తప్పనిసరిగా లోబడి పని చేయాల్సిందే. అది దేవుడి మందిరంలోనైనా సరే, పనిచేసే చోట అయినా సరే, పై అధికారులు చెప్పింది చేయాల్సిందే. వారిని ఎదిరించే అధికారం మనకు లేదు. ఎందుకంటే వారికి ఆ అధికారం ఇచ్చింది దేవుడే. ప్రత్యేకంగా విశ్వాసులుగా పిలవబడుతున్న వారు దేన్ని వ్యతిరేకించకూడదు. అధికారులు మనకు ఏది చెబితే దాన్ని చేయాలి. అలాగని కొన్నిసార్లు మన విశ్వాసం పరీక్షించబడుతుంది. కొన్ని విషయాల్లో వారు మనం చేయకూడని పనులను చేయాలని ప్రేరేపించవచ్చు. తప్పుడు ఆరోపణలు చేయాలని, లంచాలు తీసుకోవాలని, అబద్దాలు చెప్పాలని మనల్ని కోరవచ్చు. ఇలాంటి వాటిలో మనం తప్పనిసరిగా సౌమ్యంగా తిరస్కరించాల్సిందే. అవసరమైతే మన ఉద్యోగాన్ని కోల్పోయే పరిస్థితులు కూడా రావచ్చు. అయినా మనం దేవుడి నీతిని, విశ్వాసాన్ని ఆధారం చేసుకుని, జీవించే విశ్వాసులం కాబట్టి, సత్యం వైపే నిలబడాలి. దేవుడి నీతికి వెలుపల మన నిర్ణయాలు ఉండకూడదు. మనం సత్యంవైపు నిలబడితే, దేవుడే మనల్ని రక్షిస్తాడు. ఎందుకంటే దేవుడి వాగ్దానం మనకు ఉంది కదా! 'తనయెడల యథార్థహృదయ ముగలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది' (2 దినవృత్తాంతములు 16:9). తప్పక దేవుడే మనల్ని ఆ శోధనల నుంచి కాపాడి, రక్షిస్తాడు. మనల్ని ఉన్నత స్థలంలో ఉంచుతాడు. మొదట దేవుడికి మనం లోబడాలి. అప్పుడే అపవాది కుంట్రల్ని భగ్నం చేయగలం. దేవుడు మనకు అట్టి బలమైన విశ్వాసాన్ని దయచేయునుగాక..



-పి.వాణిపుష్ప

# కొబ్బరి పాలతో జుట్టు అందం



శిరోజాల సంరక్షణకు, చర్మ సౌందర్యానికి కొబ్బరిపాలు చక్కగా పనిచేస్తాయి. ఎలా అంటే..

- కొబ్బరిపాలను ఉపయోగించడం వల్ల వెంట్రుకలు ఆరోగ్యంగా ఉంటాయి. కొబ్బరి పాలలోని కొవ్వు, ప్రొటీన్లు, ఐరన్, సోడియం, భాస్వరం, పొటాషియంలు కురులను పట్టిష్టంగా ఉంచుతాయి.
- కొబ్బరిపాలలో బి12, జింక్‌వంటి పోషకపదార్థాలు ఉన్నాయి. ఇవి తలలో రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. జుట్టు సమస్యలు తగ్గి శిరోజాల పెరుగుదలకు తోడ్పడతాయి.
- జుట్టు పెరగడానికి కొబ్బరిపాలను నేరుగా జుట్టుకు పట్టించవచ్చు. పావు కప్పు కొబ్బరిపాలను గోరువెచ్చగా వేడిచేసి పదిహేను నిమిషాలపాటు మసాజ్ చేయాలి. ఆ తర్వాత షాంపుతో స్నానం చేయాలి. వారానికి ఒకసారి ఇలా చేయడంవల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.
- నిమ్మరసంలో సి విటమిన్ ఉంటుంది. దీన్ని కొబ్బరిపాలలో కలిపి తలకు మసాజ్ చేసుకుంటే కూడా వెంట్రుకలు బాగా పెరుగుతాయి. అంతేకాదు జుట్టు రాలడం తగ్గుతుంది.
- పొడి బారిన జుట్టుకు కొబ్బరిపాలను పట్టిస్తేజుట్టు పట్టులాల తయారవుతుంది. వెంట్రుకలు చిట్లడం తగ్గుతుంది.
- జుట్టు కండిషనర్‌లా కొబ్బరి పాలు ఉపయోగపడతాయి. షాంపుతో తలస్నానం చేశాక కొద్దిగా కొబ్బరిపాలను తలకు పట్టించి రెండు నిమిషాలు అలాగే ఉంచుకుని ఆ తర్వాత నీటితో వెంట్రుకలను శుభ్రంగా కడిగేసుకోవాలి.
- ఒక టీ స్పూన్ కొబ్బరిపాలకు రెండు టీస్పూన్ల కొబ్బరి నూనెను కలిపి దానితో ముఖానికి మసాజ్ చేసుకుని దూదితో తుడిచేసుకోవాలి. చర్మం జిడ్డుగా, మొటిమలతో ఉంటే ఇలా నూనెలో కొబ్బరిపాలు కలిపి వాడడంతో చర్మంలోని బాక్టీరియా పోతుంది.
- చర్మం ముడతలు రాకుండా, వయసు కనిపించకుండా చర్మాన్ని మృదువుగా, పట్టులా ఉండేలా కొబ్బరిపాలు చేస్తాయి. బాదంపొడి, తేనె, కొబ్బరిపాలు చేస్తాయి. బాదంపొడి, తేనె, కొబ్బరిపాలు కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించుకుని రెండు నిమిషాల తర్వాత ముఖాన్ని కడిగేసుకోవాలి. ఇలా చేస్తే చర్మం మృదువుగా తయారవుతుంది. ❑

# డైట్‌లో ఉండాల్సినవి..



**ఆహారం రుచిగానే కాదు ఆరోగ్యకరంగానూ ఉండాలి. ఆహారంలో విటమిన్ల లోపం తలెత్తకుండా జాగ్రత్త పడాలి.**

- వాయు కాలుష్యంవల్ల తలెత్తే ఇన్‌ఫ్లమేషన్‌ను పాలకూర, ముల్లంగి, ఆకుకూరల్లోని విటమిన్-ఎ తగ్గిస్తుంది.
- విటమిన్-బి శ్వాసకోశ వ్యవస్థను పటిష్టంగా ఉంచుతుంది. గుడ్ కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. చిరుధాన్యాలు, కాయధాన్యాలు, చిక్కుళ్లు, రకరకాలు విత్తనాలు, నట్స్, ఆకుకూరలు, అవకెడో, అరటిపండు లో విటమిన్ బి లభిస్తుంది.
- విటమిన్- సి గాయాలను తొందరగా మానేట్టు చేస్తుంది. కివి, నిమ్మజాతి పండ్లు, స్ట్రాబెర్రీ, టోమాటోలలో సి విటమిన్ ఎక్కుగా దొరుకుతుంది.- విటమిన్-ఇ లోపం వల్ల సిస్టిక్‌ఫైబ్రయిడ్స్, అటాక్సియా, నట్స్, బాదం, మొక్కజొన్న, సోయాబీన్స్ తింటే ఈ విటమిన్ లోపం ఏర్పడదు. ❑

# తొలిమ్యాచ్‌లో అఫ్ఘాన్లదే విక్టరీ




## ఎనిమిది వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘనవిజయం

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఫజల్‌హాక్ ఫరూఖీ

**దుబాయి:** ఆసియాకప్ 2022 టోర్నీ సంచలన ప్రదర్శనతో షురూ అయింది. దుబాయ్ వేదికగా జరిగిన టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు శ్రీలంకపై ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఫలితంగా టోర్నీలో శుభారంభంచేసింది. గ్రూప్‌బిలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్‌ప్రదర్శనతో శ్రీలంకను ముప్పుతిప్పలు పెట్టిన ఆఫ్ఘనిస్తాన్ అద్భుత విజయం అందుకుంది. 106 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘన్ కేవలం 10.1 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయి 106 పరుగులుచేసి విజయం సాధించింది.

ఆఫ్ఘన్ ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ 18 బంతుల్లో 40 పరుగులుచేసారు. మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లు సాధించాడు. హజ్రతుల్లా జజాయ్ 28 బంతుల్లో 37 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఓపెనర్లు శుభారంభం అందచేసారు. వీరిద్దరూ దొరికిన బంతిని దొరికినట్లుగా బౌండరీకి తరలించారు. ఫలితంగా ఆఫ్ఘన్ స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఆఫ్ఘన్ ఓపెనర్ల బ్యాటింగ్‌చేసిన తర్వాత ఈపిచ్ పైనేనా శ్రీలంక ఆడింది అన్న అనుమానం కలుగుతుంది. హజ్రతుల్లా,దుర్బాజ్ తొలి వికెట్‌కు కేవలం 6.1 ఓవర్లలోనే 83 పరుగులుచేసారు. అయితే గుర్బాజ్ భారీ షాట్‌కు ప్రయత్నించి బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాతజద్రాన్ 15పరుగులతోకలిసి హజ్రతుల్లా ఆఫ్ఘాన్‌ను గెలిపించాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక జట్టు 19.4 ఓవర్లలో 105 పరుగులకు ఆలౌట్ అయింది. శ్రీలంక తరపున భానుక రాజపక్స 29 బంతుల్లో 38 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు ఒక సిక్స్‌తో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. చివరిలో చిమక కరుణరత్నే 38 బంతుల్లో 31 పరుగులుచేసాడు. మూడుఫోర్లు ఒక సిక్స్‌తో నిలబడటంతో శ్రీలంక వందపరుగుల మార్కును అందుకోగలిగింది. ఫరూఖీ మూడు వికెట్లు తీసాడు. నవీన్ ఉల్‌హక్, మహ్మద్ నబీ చెరో రెండు వికెట్లు తీసాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు తొలి ఓవర్‌లోనే భారీ షాక్ తగిలింది. మొదటి ఓవర్ వేయడానికి వచ్చిన ఫరూఖీ ఆ ఓవర్‌చివరి రెండు బంతులకు కుశాల్‌మెండీస్ రెండు, చరిత్ అసలంకలను వరుసగా ఔట్‌చేసాడు. మరో ఎండ్‌లో బౌలింగ్‌కు దిగిన నవీన్ ఉల్‌హక్‌కూడా పాతుమ్ నిస్సంకను మూడు పరుగులకే ఔట్‌చేసాడు. దాంతో శ్రీలంక ఐదు పరుగులకే టాపార్డర్ వికెట్లను కోల్పోయింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన భానుక రాజపక్స, దనుష్క గుణతిలకలు జట్టును ఆదుకునే ప్రయత్నం చేసారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 45 పరుగులు జోడించారు. అయితే బౌలింగ్‌కు వచ్చిన ముజీబ్ ఉర్ రహ్మాన్ గుణతిలకను పెవిలియన్‌కు చేర్చాడు. కాసేపటికే హసరంగ రెండు, అనవసర పరుగు కోసం ప్రయత్నించి భానుక రాజపక్స రనౌట్ అయ్యాడు. ఆ తర్వాతకూడా వికెట్లు పడటంతో శ్రీలంక 75 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయింది. 100కూడా చేస్తుందా లేదా అనే తరుణంలో చమికకరుణరత్నే పోరాడటంతో శ్రీలంక 100 మార్కును చేరుకోగలిగింది.



# పేదరికంనుంచి పవర్‌లిఫ్టింగ్‌లోకి

## ఇళ్లలోపనులుచేసే మహిళకు గోల్డ్‌మెడల్

**కోయంబత్తూరు:** ప్రతిభతో వెలుగులోకి రానివారిని మట్టిలో మాణిక్యాలంటారు పెద్దలు. అలాంటి వ్యక్తే కోయంబత్తూరు కునియముత్తూరుసమీపంలో ఉన్న రామానుజనగర్‌లోని మాసిలామణి. ఆమెకు దర్శిని, ధరణి అనే ఇద్దరుకూతులున్నారు. భర్త రమేష్ కూలిపనులుచేస్తేమాసిలామణి రెండిళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని లాక్కొస్తున్నారు. ఇళ్లలోపనిచేసే మాసిలామణి పనితీరునచ్చి ఆమెకు అద్దెభారం లేకుండా ఇంటిని కూడా ఏర్పాటుచేసారు. లావు తగ్గేందుకు జిమ్‌కువెళ్లిన మాసిలామణి పవర్‌లిఫ్టింగ్‌పై ఫోకస్‌పెట్టింది. జిమ్ ఓనర్ శివకుమార్ ఆసియా గోల్డ్‌మెడలిస్టు. ఇంటియజమాని సలహాతో శికుమార్‌జిమ్‌లో చేరిన మాసిలామణి కొద్దిరోజుల్లోనే తన కూతురును కూడా జిమ్‌లో చేర్పించింది. పవర్‌లిఫ్టింగ్ సామగ్రి సులువుగా ఎత్తుతూ ఉన్న వీరిద్దరికి పవర్‌లిఫ్టింగ్‌మెళుకువలు ఉచితంగానే నేర్పించాడు. కోచ్‌స్ఫూర్తితోనే ఈ తల్లికూతుళ్లు ఇద్దరూ తమిళనాడు పవర్‌లిఫ్టింగ్ సంఘం రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మాసిలామణి 63 కిలోల విభాగంలో 77.5 కిలోలు బరువుని అవలీలగా ఎత్తి గోల్డ్‌సాధించింది. 17 ఏళ్ల ధరణి 47 కిలోల విభాగంలో 72.5 కిలోలు బరువు ఎత్తి కాంస్యపతకం సాధించింది. కడుపేదరికంనుంచి ఉద్భవించిన ఈ మాణిక్యాలు ఇపుడు వచ్చేనెల 14నుంచి 19వరకూ చెన్నైలో జరిగే తమిళనాడు పవర్‌లిఫ్టింగ్ అసోసియేసన్‌పోటీల్లో పతకాలకోసం అహరహం శ్రమిస్తుండటం విశేషం. ఒకప్పుడు వారిని చూసిన నవ్వినవాళ్లే ఇపుడు ముక్కున వేలేసుకుంటున్నారు.

# బ్రేక్‌లో బ్యాట్‌ను కూడా టచ్‌చేయని కోహ్లీ!



**దుబాయి:** భారత్ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ఫామ్‌కోల్పోయి ఆసియాకప్‌తో మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని అందరూ ఎదురుచూస్తున్నాడు. 2019 నవంబరునుంచి సెంచరీకోసం కోహ్లీ ఫాన్స్ ఎంతో ఆశతో చూస్తున్నారు. గడచిన మూడేళ్లుగా కోల్పోయిన ఫామ్‌ను ఆసియాకప్‌తో మళ్లీ అందుకోవాలని కోహ్లీకూడా పటిష్టమైన ప్రాక్టీస్ చేసాడు. పాక్ మ్యాచ్‌తో మళ్లీ మైదానంలోకి వస్తున్నాడు. ఈ బ్రేక్ టైమ్‌లో కనీసం బ్యాట్‌నికూడా తాను టచ్‌చేయలేదని కోహ్లీ తాజాగా గుర్తుచేసుకున్నాడు. ఈ పదేళ్లలో తొలిసారి ఒకనెలపాటు తాను కనీసం బ్యాట్‌ను కూడా టచ్‌చేయలేదని చెప్పాడు. తాను ఫామ్‌లోకి వచ్చేందుకు ఫేక్‌గా ప్రయత్నిస్తున్నానేమోననిపించింది. కానీ అలాంటిదేమీ లేదని నన్నునేను సమర్థించుకున్నానని అన్నాడు. తనవరకూ తాను సక్రమంగానే ప్రయత్నిస్తున్నట్లు చెప్పాడు. కానీ నాశరీరం ఇక చాలు ఆపు అని చెప్పిందని, అయితే నా మనసు మాత్రం కాస్త విశ్రాంతి తీసుకుని రీఎంట్రీ ఇవ్వాలనిచెప్పిందని కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. జులైలో ముగిసిన ఇంగ్లండ్‌పర్యటనలో కూడా కనీసం ఒక్క అర్ధసెంచరీకూడా చేయలేదు. ఒకటెస్టు, రెండు టి20లు రెండు వన్డేల్లో కలిపి మొత్తం 76 పరుగులేచేసాడు. దీనితో కోహ్లీ కొన్నిరోజులు ఆటకు దూరంగా ఉండి మళ్లీ రీఎంట్రీ ఇవ్వాలనిసూచించారు. ఆప్రకారమే ఇపుడు ఆసియాకప్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నాడు.

# చాహాల్ కపుల్‌పై పుకార్లు ఎవరివి?

## మీడియాను వేలెత్తి ప్రశ్నించిన రోహిత్




**అబూదాబి:** యుజ్వేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ కొద్దిరోజులుగా వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ఈ వార్తలపై తాజాగా భారత్‌కెప్టెన్ రోహిత్‌శర్మకూడా స్పందించాడు. చాహల్ ధనశ్రీవర్మ విడిపోతున్నారంటూ వదంతులు పుట్టించినవారెవరంటూ ఆరాతీసాడు. ఈ విషయంపై నేరుగా జర్నలిస్టులనే నిలదీశాడు. బతావో కౌన్‌హై అంటూ ప్రశ్నించాడు. ఆ సమయంలో చాహల్ ఆతని పక్కనే ఉన్నాడు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోప్రాక్టీస్ సందర్భంగా ఈసంఘటన జరిగింది. గ్రౌండ్‌లో రోహిత్, చాహల్, ఫిజియో థెరపిస్టు ఉండటాన్ని చూసిన కొందరు భారత మీడియా ప్రతినిదులు వారిని చుట్టుముట్టారు. భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌కోసం ఎలా సన్నద్ధం అవుతున్నారంటూ ప్రశ్నించారు. రోహిత్ బదులివ్వలేదు కానీ ఎదురుప్రశ్నలువేసాడు. చాహల్ ధనశ్రీవర్మ వ్యక్తిగత జీవితంపై పుకార్లు పుట్టించింది ఎవరంటూ నిలదీసాడు. వేలు ఎత్తిమరీ ప్రశ్నించాడు. ఈ ఘటనతో విలేకరుల బిత్తరపోయారు. ఆవదంతులు పుట్టించిన జర్నలిస్టు ఇక్కడే ఉన్నాండంటూ తోటి వాళ్లు జవాబివ్వడం కూడా విడియోలో రికార్డు అయింద.ఇ ఇతనే పోస్టుచేశాడంటూ ఓ జర్నలిస్టు గురించి చెప్పవడం వినిపించింది. దీనితో ఆతడు తానేమీచేయలేదని, అలాంటిపోస్టులేవీ షేర్‌చేయలేదంటూ సమాధానం ఇచ్చాడు. కొద్దిసేపటి తర్వాత

# గాయంతో మరో పాక్‌పేసర్ టోర్నీకి దూరం



**దుబాయి:** ఆసియాకప్2022కోసం ప్రకటించిన పాకిస్థాన్ జట్టులో వారం వ్యవధిలోనే రెండో మార్పు జరిగింది. తొలుత అగ్రశ్రేణి ఫాస్ట్‌బౌలర్ షాహిన్ ఆఫ్రిది మోకాలి గాయం కారణంగా టోర్నీకి దూరంకాగా ఇపుడుమరో పేసర్ మహ్మద్ వసీమ్ కూడా గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. పాకిస్థాన్ తన మొదాటి మ్యాచ్‌లోనే భారత్‌తో ఆదివారం రాత్రి దుబాయ్‌లో 7.30 గంటలకు తలపడుతోంది. భారత్‌తో పోరు ముంగిట ఇలా వరుసగా బౌలర్లు జట్టుకు దూరం కావడం ఇపుడు పాకిస్థాన్ టీమ్‌కు ఖంగారు పెంచుతోంది. వసీమ్ దుబాయి ప్రాక్టీస్ మ్యాచ్‌లో బౌలింగ్‌చేస్తూ గాయపడ్డాడు. బంతి విసిరిన తర్వాత ఆతనికి వెన్నునొప్పి రావడంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఎంఆర్‌ఐ స్కాన్‌తీసిన వైద్యులు గాయం తీవ్రత కారలింగా ఆసియాకప్‌కి దూరంగా ఉండాలని సూచించినట్లు పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు తెలిపింది. దాంతో 21 ఏళ్ల మహ్మద్ వసీమ్‌ని పాక్‌టీమ్‌నుంచి తప్పించారు. ఇప్పటివరకూ 8 వన్డేలు, 11 టి20లు ఆడాడు. ఇపుడు వసీమ్ స్థానంలో మరో పేసర్ హసన్ ఆలీకి పిలుపు వచ్చింది. ఆసియాకప్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు ఇప్పటివరకూ 14 మ్యాచ్‌ల్లో పోటీపడి ఎనిమిది మ్యాచ్‌ల్లో భారత్ గెలిచింది. పాక్ ఐదు మ్యాచ్‌లు గెలిస్తే ఒక మ్యాచ్‌ఫలితం రాలేదు.

# రూ.2లక్షల కోట్లకుపైగా అదానీ అప్పులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ప్రపంచంలో నాలుగో, భారత దేశంలో అత్యంత సంపన్నుడైన గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్‌పై డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. అదానీ గ్రూప్‌కు రూ.2.2 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని ఒక కథనంలో వెల్లడించారు. చాలా అప్పుల్లో ఉన్నప్పటికీ, సంస్థ నిరంతరం విస్తరిస్తుండడం విశేషం. అనేక ఇతర కంపెనీలను కొనుగోలు చేస్తోంది. ఇటీవల అదానీ గ్రూప్ నేతృత్వంలోని కంపెనీ ఎఎంజి మీడియా నెట్‌వర్క్ లిమిటెడ్ ఎన్‌డిటివిలో 29.18 శాతం వాటాను కొనుగోలు చేసిన సంగతి విదితమే. ఇలాంటి పరిస్థితుల్లో కంపెనీ తన విస్తరణను ఆపకపోతే ఆ సంస్థకు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో చూడాలి. బిఎస్‌ఇ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, అదానీ గ్రూప్ మొత్తం మార్కెట్ విలువ రూ.19.47 లక్షల కోట్లతో భారతదేశంలో రెండవ అతిపెద్ద కంపెనీగా నిలిచింది. బిఎస్‌ఇలో జాబితా మేరకు 7 కంపెనీల మొత్తం మార్కెట్ టర్నోవర్‌ను జోడించడం ద్వారా ఈ డేటా విడుదల చేసింది. అదానీ గ్రూప్‌లో బిఎస్‌ఇలో నమోదు కానీ అనేక ఇతర కంపెనీలు కూడా ఉన్నాయి. భారతదేశం కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలలో ఈ కంపెనీ విస్తరించిన విషయం విదితమే. అదానీ గ్రూప్ గనులు, పవర్‌ప్లాంట్లు, విమానాశ్రయాలు, డేటా సెంటర్లు, ఓడరేవులు, రక్షణ రంగాలలో కూడా పనిచేస్తోంది. కంపెనీ ప్రస్తుతం పెట్రోకెమికల్స్, టెలికమ్యూనికేషన్స్, అల్యూమినియం ఉత్పత్తితో సహా తనకు అనుభవం లేని అనేక రంగాల్లోని అడుగుపెట్టింది. ఫిచ్ గ్రూప్‌కు చెందిన క్రెడిట్‌సైట్స్ నివేదిక ప్రకారం, అదానీ గ్రూప్ త్వరలో తన రుణాన్ని తగ్గించుకోకపోతే, దానిలోని చాలా కంపెనీలు డిఫాల్ట్ కావచ్చు. స్టాక్ మార్కెట్లో నమోదైన 7 కంపెనీల్లో 6 కంపెనీలకు రూ.2.2 లక్షల కోట్ల అప్పులు ఉన్నట్లు తెలిసింది. ఇందులో రూ.0.35 లక్షల కోట్లు ప్రమోటర్ల నుంచి వివిధ సంస్థల నుంచి తీసుకోగా, రూ.0.21 లక్షల కోట్లు స్వల్పకాలిక రుణం తీసుకుంది. వీటిని కంపెనీ త్వరలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కంపెనీ వ్ద దాదాపు రూ.0.27 లక్షల కోట్ల నగదు లేదా దానికి సమానమైన నగదు ఉంది. అంటే కంపెనీ నికర రుణం రూ.1.37 లక్షల కోట్లుగా తేల్చాయి.



# వాణిజ్యం

## తగ్గిన జ్యూయెల్లరీ ఎగుమతులు

**ముంబై, ఆగస్టు 27:** భారత్ రత్నాలు, ఆభరణాల ఎగుమతులు జులైలో స్వల్పంగా తగ్గాయి. రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి (జిజెఇపిసి) విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దేశం ఈ కాలంలో రూ.24,914 కోట్ల విలువైన రత్నాలు, ఆభరణాలను ఎగుమతి చేసింది. జిజెఇపిసి నివేదిక ప్రకారం 2021 ఇదే నెలలో ఈ విలువ రూ.25,158 కోట్లు అంటే 3,376 మిలియన్ డాలర్లు. ఇక ఏప్రిల్ నుంచి జులై మధ్య కాలంలో వీటి ఎగుమతుల పరిమాణం 11 శాతం పెరిగి 1,03,931 కోట్లకు అంటే 13,368 మిలియన్ డాలర్లకు చేరింది. కాగా ఒక్క కట్ అండ్ పాలిష్డ్ డైమండ్స్ స్థూల ఎగుమతులు 8శాతం పెరిగి 15,388 కోట్ల రూపాయలకు పెరిగాయి. ఇక ఏప్రిల్-జులై మధ్య వెండి ఆభరణాల ఎగుమతుల విలువ తొలి అంచనాల ప్రకారం 30శాతం పెరిగి రూ.8,232 కోట్లకు పెరిగింది.



# క్రూడాయిల్ ధరల పతనం

**ముంబై, ఆగస్టు 27:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 100.04 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 92.19 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. అయితే అనుకున్నట్లుగానే 100 డాలర్లను దాటేసింది. అక్కడే స్థిరంగా కొనసాగుతోంది. క్రితం ముగింపుతో పోలిస్తే శనివారం 2 నుంచి 3 శాతం మేర తగ్గుదల కనిపించింది. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వాహనదారులకు ఎలాంటి ఊరట కల్పించలేదు. ఈ పరిణామాలు వాహనదారుల్లో అసహనానికి గురిచేస్తోన్నాయి. ఢిల్లీలో పెట్రోల్ లీటరు ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62 గా నమోదైంది. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 తగ్గింది. డీజిల్ ధర రూ.97.28 నుంచి 94.28 రూపాయలకు దిగివచ్చింది. కోల్‌కతాలో రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో లీటరు పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38పైసలుగా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82 పైసలుగా నమోదైంది. పాట్నాలో లీటరు పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో లీటరు పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదైంది.




# రూ.870 కోట్ల కుంభకోణం, 27యేళ్ల జైలు, భారీ జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** దాదాపు 12యేళ్ల క్రితం జరిగిన ఓ పెద్ద కుంభకోణంలో కంపెనీలకు, వాటి డైరెక్టర్లకు కోర్టు కఠిన శిక్షలు విధించింది. అధిక రిటర్న్‌లు ఇస్తూ కుంభకోణంకు పాల్పడిన కేసులో రెండు కంపెనీల డైరెక్టర్లకు కోర్టు 27యేళ్ల జైలు శిక్ష విధించింది. కంపెనీలతో రూ.870 కోట్లు ప్రజలను మోసం చేసినట్లు సిబిఐ పేర్కొంది. ఈ కుంభకోణంలో ఫారెక్స్ ట్రేడింగ్ పేరుతో అధిక లాభాలు ఇప్పిస్తామంటూ ప్రజలను మభ్యపెట్టారు. సిబిఐ ఇచ్చిన సమాచారం ప్రకారం, తిరుప్పూర్‌లోని పాజీ మార్కెటింగ్ కంపెనీల డైరెక్టర్లు కె.మోహన్ రాజ్, కమలవల్లిలకు కోర్టు 27 యేళ్ల జైలు శిక్ష విధించింది తమిళనాడులోని కోయంబత్తూర్ కోర్టు. ఈ కేసులో ఇద్దరు డైరెక్టర్లలో ఒక్కొక్కరికి రూ.42.76 కోట్లు. 3 ప్రైవేట్ కంపెనీలకు ఒక్కొక్కరికి రూ.28.74 కోట్లు అంటే మొత్తం రూ.172 కోట్ల జరిమానా విధించారు. ఈ కేసులో నిందితులు నకిలీ స్కీమ్‌తో ప్రజలను రూ.870 కోట్ల మేర మోసగించినట్లు రుజువైందని ఏజెన్సీ పేర్కొంది. దోషులు జులై 2008, సెప్టెంబర్ 2009 మధ్య అనేక నకిలీ స్కీమ్‌ల ద్వారా పలువురి నుంచి డబ్బు వసూలు చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ రాబడితో వారిని ఆకర్షించారు. ఈ కేసులో ఫిర్యాదులు స్వీకరించిన సిబి 2011 జూన్‌లో కేసు నమోదు చేసింది. ఈ యేడాది అక్టోబర్‌లో ఏజెన్సీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ తర్వాత ట్రయల్ కోర్టు ఈ కేసులో నిందితులతో పాటు మూడు కంపెనీలను దోషులుగా నిర్ధారించింది.



సహ డైరెక్టర్లకు దాదాపు 172 కోట్ల రూపాయల జరిమానా విధించింది. ఈ కుంభకోణంలో మొత్తం

# రష్యా ఆయిల్‌పై నియంత్రణకు మా కూటమిలో చేరండి: అమెరికా

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** రష్యన్ ముడిచమురు రేటును నియంత్రించడం ద్వారా ఆ దేశ ఆదాయ మార్గాలను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్న కూటమిలో చేరాలంటూ భారత్‌పై అమెరికా ఒత్తిడి మరింత పెంచుతోంది. భారత్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన అమెరికా ఆర్థిక శాఖ సహాయమంత్రి వాలీ అడెయెమో, ప్రభుత్వ వర్గాలతో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలతో పాటు ఈ అంశంపైనా చర్చించారు. రష్యాచమురు రేట్లకు చెక్ పెట్టడమనేది, దేశీయంగా ఇంధన ధరలను తగ్గించుకోవాలన్న భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని వాలీ తెలిపారు. ఈ నేపథ్యంలో భారత్‌కు తత్సంబంధ వివరాలు అందిస్తున్నామని, దీనిపై చర్చలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగిన రష్యాను ఆర్థికంగా దిగ్బంధం చేసేందుకు అమెరికా తదితర దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగానే రష్యాకు కీలక ఆదాయవనరైన చమురు రేట్లను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకుపైగా పెరిగినప్పటికీ భారత్‌కు రష్యా డిస్కౌంట్ రేటుకే చమురును అందిస్తోంది. దీంతో రష్యా నుంచి భారతన చౌకగా చమురును కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌ను తమవైపు తిప్పుకునేందుకు అమెరికా యత్నిస్తోంది.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |

# మూడేళ్లకే దేశమంతా 5జి నెట్‌వర్క్

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** అత్యంత వేగవంతమైన 5జి టెలికం సర్వీసులు వచ్చే రెండు, మూడేళ్లలో దాదాపు దేశమంతటా అందుబాటులోకి రాగలవని కేంద్ర టెలికం శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లో మొబైల్ సేవలు అత్యంత చౌకగా లభిస్తున్నాయని, 5జి వచ్చాక కూడా అదే ధోరణి కొనసాగగలదని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలోకి రూ.2.5–3 లక్షల కోట్ల పెట్టుబడులు రాగలవని అంచనా వేస్తున్నాం. ఉద్యోగాల కల్పనకు కూడా ఇది తోడ్పడుతుంది. వచ్చే రెండు,మూడేళ్లలో దేశ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో 5జి సేవలు అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నాం అని వైష్ణవ్ వివరించారు. టెలికం కంపెనీలు 5జికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడంలో నిమగ్న మయ్యాయని చెప్పారు. అక్టోబర్ కల్లా వీటిని ప్రవేశ పెట్టొచ్చని, ఆ తర్వాత అత్యంత వేగంగా విస్తరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేబుళ్లు, మొబైల్ టవర్ల ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియకు గతంలో 343 రోజుల పట్టేసేదని, సంస్కరణల ఊతంతో గతేడాది జులై నాటికి ఇది సగటున 16 రోజులకు తగ్గిందని ఆయన చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.